టిసిపార్డ్
TSIPARD

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 7 సంచిక: 5

జూన్, 2015



ఎడిటర్

**అనిత రామచంద్రన్**, ఐ.ఏ.ఎస్.
కమీషనర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు

కె. యాదయ్య

డా॥ కె. ఆసయ్య

ఎ. నాగేశ్వరరావు



కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్

సెంటర్ ఫర్ మీడియా పబ్లికేషన్స్, టిసిపార్డ్

కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాద్

ప్రచురణ

టిసిపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
తెలంగాణ, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005

E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.apard.gov.in



ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని, టిసిపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.


# విషయ సూచిక


సంపాదకీయం ....... 4
తెలంగాణలో స్వచ్ఛ ఉద్యమానికి పునాది....... 5
స్వచ్ఛ భారత్ ....... 7
పంచాయితీరాజ్ శాఖను పటిష్టపరచడంలో గ్రామపంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం ....... 8
ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలితాలు చేరేలా చూడాలి....... 8
లింగుపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి ....... 9
కొత్త రాష్ట్ర ప్రభుత్వం చొరవతో తీసుకున్న నిర్ణయాలు....... 11
పంచాయతీరాజ్ చట్టం 1994 ముఖ్యాంశాలు....... 13
సమాచార హక్కు ఉద్యోగుల బాధ్యత....... 16
'చిన్నా' వేదం తెలంగాణ వాదం....... 17
గ్రామ చైతన్యం ....... 18
జయజయహే . . వడ్డేపల్లి....... 19
తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ తెగల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ (ట్రైకార్) ఏర్పాటు....... 20
మా ఊరి బస్సు, చెరువు (కవితలు)....... 21
హెచ్.ఐ.వి. సోకితే ఎలా ?....... 22
మెర్స్....... 22
విరివిగా చెట్లు పెంచుదాం – తెలంగాణను హరితహారంగా చేద్దాం....... 23
గ్రామసభల సాధికారత ....... 25
టిసిపార్డులో ప్రథమ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలు....... 27
తెలంగాణ ప్రభుత్వ ఏడాది పాలన ....... 29
మహిళలపై జరుగుతున్న వివిధ అత్యాచారాలు – ఒక పరిశీలన....... 30
విద్యా ఆవశ్యకత....... 32
తెలుగు రాష్ట్రాల్లో శిశుమరణాలు ....... 33
టిసిపార్డులో ఐఎన్‌విలకు శిక్షణా కార్యక్రమ దృశ్యాలు....... 34
పట్టాల పంపిణీని స్వాగతిస్తున్నాం....... 36
వర్షాకాలంలో వచ్చే వ్యాధులు – తీసుకోవలసిన జాగ్రత్తలు ....... 37
ప్రజాప్రతినిధులు-అధికారుల గ్రామ పంచాయతీలలో సమన్వయంతో ప్రభుత్వ పథకాలను అమలు చేయాలి .... 40
చరిత్ర, సంస్కృతి చాటిచెప్పేలా రచనలు చేయండి....... 40
రమజాన్ ప్రాముఖ్యత – విశిష్టత....... 41
నేపాల్ భూకంపం – పర్యావరణ పరిరక్షణ అవసరం....... 42
మన కుంరం పులి ....... 43
ఎసిడిటీ, గ్యాస్ట్రైటిస్, అల్సర్ సమస్యల దూరం....... 44
మిషన్ కాకతీయవలే భూపంపిణీ....... 45
స్త్రీలల్లో రొమ్ము క్యాన్సర్ అపోహలు – వాస్తవాలు....... 46
పేదరికం – విశ్లేషణ ....... 48
సంఘం శరణం గచ్ఛామి-సమాజానికి మార్గదర్శకం ....... 49
పంటలలో జీవన ఎరువుల వాడకం – మొక్కలకు కావాల్సిన సహజ పోషకాలు లభ్యం ....... 50
హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు
గ్రామీణాభివృద్ధి సంస్థ సాధించిన విజయాలు....... 52
అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో. . ....... 53
కరీంనగర్ జిల్లా ....... 54
పేదల ఇంటికి భరోసా ....... 55
ఉపాధిహామీ అమలు ....... 56
యోగా అనగా . . . ....... 57
జల విద్యుత్ కేంద్రాలు తెలంగాణకు వరం....... 58
నేపాల్ భూకంపం-పర్యావరణ పరిరక్షణ అవసరం ....... 59
మన గ్రామం – మన పాఠశాల....... 60
టి.సిపార్డులో అంతర్జాతీయ యోగా దినోత్సం ....... 61
గ్రామ పంచాయతీ అభివృద్ధిలో మెళుకువుగా పనిచేసి పథకాల అమలుకు కృషి చేయండి!....... 62
రెండో బ్యాచ్ గ్రామ పంచాయీ కార్యదర్శులు ఫౌండేషన్ కోర్సు టిసిపార్డులో ప్రారంభం....... 63
సెల్ఫీ ....... 63
పేదరిక నిర్మూలన జరిగే వరకు ప్రజలు వేచి చూడాలి....... 64
నిరుద్యోగ యువతకి ఉద్యోగ 'వారధి'....... 65
తెలంగాణ రాష్ట్ర ఐ.ఎన్.విల శిక్షణ కార్యక్రమం ....... 66

# ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి జూన్ 2 నాటికి ఒక సంవత్సరకాలం పూర్తయింది. తెలుగువారు 1920 నుండే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. అయినా స్వాతంత్ర్యానంతరం హైదరాబాద్ రాష్ట్రం బూర్గుల రామకృష్ణారావు నేతృత్వంలో ఏర్పడింది. కాని 1956 లో ఆంధ్రరాష్ట్రాలను మిళితమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. అప్పటినుండే తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటూ వచ్చారు. కాని వివిధ కారణాల వల్ల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోరిక నెరవేరలేదు.

1969 లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం భారీఎత్తున ఉద్యమం జరిగింది. 1969 లో విద్యార్థుల చదువులకు అంతరాయం కలిగింది. వివిధ రకాల పరిణామాల తరువాత 1971 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పి.వి. నరసింహరావు అయ్యారు. అదే సమయంలో ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం మొదలయ్యింది. ఉద్యమ తీవ్రత పెరిగి పోగా అదుపు చేయలేనిస్థితిలో ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. తన హయాంలో ముఖ్యమంత్రి పి.వి. నరసింహారావు ఎన్నో సంస్కరణలు తెచ్చారు. తెలుగును అధికార భాషగా ప్రకటించటంతో పాటు, మొట్ట మొదటిసారిగా భూ సంస్కరణలు ప్రవేశపెట్టారు. భూదాన కార్యక్రమం ద్వారా భూములను పేదలకు పంచారు. నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులు అభివృద్ధి చేశారు. సిఆర్‌పిఎఫ్ హైదరాబాద్‌కు తెచ్చారు. ఎన్నో మంచి పనులు వలన హైదరాబాద్ సుసంపన్నమైంది శ్రీ పి.వి. నరసింహారావు కాలంలో. కాని కొన్ని అంశాలలో అసంతృప్తి కొనసాగింది.

2002లో తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని శ్రీ కె. చంద్రశేఖరరావు ప్రారంభించారు. ఈ ఉద్యమం సుదీర్ఘకాలం దాదాపు 14 సంవత్సరాలు నడిచింది. సుదీర్ఘ పోరాటంలో ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఎన్ని ఇబ్బందులు వచ్చినా సంయమంతో అన్ని రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి, అధికారంలో చేరి చివరకు కేంద్ర ప్రభుత్వంచే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును ఆమోదింపచేయగలిగారు కె.సి.ఆర్.

ఈ సంవత్సర కాలంలో కెసిఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో ప్రజారంజకమైన వినూత్న నిర్ణయాలు తీసుకున్నారు. వాటర్‌గ్రిడ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి నల్లా నీరు సరఫరా, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీసి నీరు అధికంగా నిల్వ చేయడం, ఆసరా పథకం క్రింద అర్హులందరికీ పెన్షన్లను 200 నుండి 1000 రూపాయలకు పెంచడం, వికలాంగులకు 500 నుండి 1500 రూపాయలకు పెంచడం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర ఎన్నో పథకాలను ప్రకటించి అమలు చేశారు. చేస్తున్నారు. అంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అభివృద్ధి పథాన దూసుకెళ్ళే విధంగా చర్యలు ప్రారంభించారు.

మనందరం సహకరించి మన వంతు బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి బంగారు తెలంగాణాను అనతికాలంలో సాధించే యజ్ఞంలో పాలు పంచుకుందాం.

( అనిత రామచంద్రన్ )



# తెలంగాణలో స్వచ్ఛ ఉద్యమానికి పునాది

**నిరాశ, నిస్పృహలతో నిండిపోయిన బస్తీల ప్రజలను 'స్వచ్ఛ హైదరాబాద్' కార్యక్రమం ఒక్కసారిగా చైతన్యవంతం చేసింది. మే 16 న ప్రారంభమైన ఐదు రోజుల 'స్వచ్ఛ హైదరాబాద్' విజయవంతంగా ముగిసింది.**

ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బస్తీలలో తిరుగుతూ ప్రజలను స్వచ్ఛ ఉద్యమోన్ముఖులను చేయడం విశేషం. నిజానికి స్వచ్ఛ హైదరాబాద్ ఉద్యమం ఇంత కార్యశీలతతో సాగుతుందనేది ఒకప్పుడైతే అనూహ్యం. ముఖ్యమంత్రి స్వచ్ఛ హైదరాబాద్ ఉద్యమాన్ని ఐదురోజుల కార్యక్రమంగా తలపెట్టలేదు. ఐదురోజుల బస్తీ కార్యక్రమం ఈ మహోద్యమానికి ఆరంభం మాత్రమే. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముందే పకడ్బందీ వ్యూహరచన జరిగింది.

నగరాన్ని నాలుగువందలకు పైగా విభాగాలు చేసి ఒక్కో ప్రాంతానికి ఒక్కో అధికారిని నియమించి వారిని కార్యోన్ముఖులను చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులు ఒక్కో ప్రాంతానికి బాధ్యత తీసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పార్శీగుట్ట, చిలకలగూడ ప్రాంతానికి బాధ్యత చేపట్టి ఆ ప్రాంతాలను కలియతిరిగారు. స్థానిక జనాలతో అదే వాడల్లో కూర్చుని చర్చించారు. తమ బస్తీని ప్రజలు బాగు చేసుకోవలసిన తీరును వివరించారు.

ఈ విధంగా ప్రభుత్వం, ప్రజలు సంఘటితంగా బస్తీలను బాగు చేసుకోవడానికి కావలసిన భూమికను సిద్ధం చేశారు. ప్లేగు బాధిత పట్టణంలో చేపట్టిన కార్యక్రమాన్ని మినహాయిస్తే, సాధారణ పరిస్థితుల్లో ఇంతటి బృహత్ కార్యక్రమం చేపట్టడం అపూర్వం.

బస్తీలలోని ప్రజలలో ఇంతకాలం ఏకాకితనం, పరాయీకరణ జీర్ణించుకొని పోయి ఉండేది. వారిని పరిస్థితులు ఆ విధంగా మార్చినయి. ఒక ఇంటిలో నివసించే మనిషి తన బస్తీతో, తన నగరంతో మమేకం కాలేకపోయాడు. ఇవేవీ నాకు సంబంధించినవి కావు, నా ప్రమేయం, భాగస్వామ్యం వీటికి అవసరం లేదు అనే అభిప్రాయం ప్రజల్లో నాటుకుపోయింది. రాజకీయ నాయకులు, వారి స్థానిక ఏజెంట్లు ఎటువంటి పరిస్థితి సృష్టించారు. నాలాలను ఆక్రమణ సాగి మురికినీరు ఇండ్లలోకి ప్రవేశిస్తున్నా అడగలేని దీనస్థితి పేద ప్రజలది.

ఇంటి పక్కనే చెత్తకుప్పలు వాటి నుంచి వెలువడే దుర్వాసన. ఈ రోగాల పుట్టను తొలగించమని అడిగేవారు లేరు. బస్తీల అభివృద్ధికి, రహదారుల మరమ్మత్తుకు, పక్కా ఇండ్లకు ఏటా కోట్లాది రూపాయలు కేటాయించడమే కానీ అవి ప్రజలకు చేరకపోయేవి.

కానీ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత రాజకీయాలు మారి పోయాయి. తెలంగాణ నిధులు ఇక్కడి ప్రజల కోసం ఉపయోగపడుతున్నాయి. దీంతో పాటు ముఖ్యమంత్రి రాజకీయాలను పునర్నిర్వచించారు. ప్రజా సంక్షేమమే అభివృద్ధిగా భాష్యం చెప్పారు. మానవులను క్రియా శూన్యులుగా మార్చే 'అంతా ప్రభుత్వమే చేయాల'నే ఆలోచన విధానాన్ని మార్చి ప్రజలు, ప్రభుత్వం భిన్నం కావని బోధించారు. ఈ తాత్త్విక భావనలను కార్యాచరణగా మార్చిన ఫలితమే ఈ ఐదు రోజుల స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమం.

నిజానికి ప్రజలు పరిశుభ్రంగా ఉండాలనే కోరుకుంటారు. ఒకప్పుడు పల్లెల్లో మురికి నీరు ఉండేది కాదు. అపరిశుభ్ర పరిస్థితులూ ఉండేవి కావు. కానీ అభివృద్ధితో పాటు బాధ్యతాయుత పాలన లేకపోవడం వల్ల ప్రజల జీవన స్థితి గతులు దుర్భరమయ్యాయి. పట్టణాలలో, నగరాలలో పేద



Sthanika_June15color.indd 3 27/06/15 5:00 PM

ప్రజల వాడలు మురికి కూపాలయ్యాయి. వ్యక్తులుగా ఎవరూ ఏమీ చేయలేక నిస్సహాయత ఆవరించింది. ఇప్పుడు చేసిందల్లా ప్రజల్లోని ఆ చైతన్యాన్ని తట్టిలేపడం. బస్తీల్లోని ప్రజల సంఘటిత శక్తిని వారికి అర్థం చేయించడం.

మనం మన పరిస్థితులను మార్చుకోగలమనే ఆత్మవిశ్వాసం వారిలో కలిగించడం వల్ల బస్తీల రూపురేఖలే మారిపోతాయి. పార్శీగుట్టలను బంజారాహిల్స్‌గా మారుస్తానని కేసీఆర్ ధీమాగా చెప్పడానికి గల కారణం-ప్రజల సంఘటిత శక్తిపై ముఖ్యమంత్రికి గల విశ్వాసమే. ఇంతకాలం కోట్లాది రూపాయల నిధులు నాయకులు-కాంట్రాక్టర్లు, స్థానిక నేతల జేబుల్లోకి వెళ్ళేవి. ఇప్పుడు ప్రజల భాగస్వామ్యంతో సాగే బస్తీల పురోభివృద్ధికి వినియోగపడతాయి.

స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమం ఎంత మేర విజయవంతమైందనేది స్థానిక ప్రజల చైతన్యంపైనే ఆధారపడి ఉంటుంది. నాలాల దగ్గర ఉన్న ప్రజలు స్వచ్ఛందంగా ఖాళీ చేయడానికి ముందుకు రావాలె. ఒకే ఒక రేకుల గదిలో పిల్లలతో జీవిస్తున్న పేద కుటుంబాలు అనేకం ఉన్నాయి. వీరంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రెండు పడకల అపార్ట్‌మెంట్‌లలోకి వెళ్ళడానికి సిద్ధపడాలె. హైదరాబాద్ విస్తరిస్తూ గ్రామాలను అక్కున



చేర్చుకుంటున్న దశలో అధికారులు తగిన అభివృద్ధి పథకాలు రూపొందించి, అమలు చేస్తే ఇవాళ ఈ సమస్య ఉండేది కాదు. ప్రజలు ఇప్పటికైనా కొందరు గిట్టని మనుషులు చెప్పే పెడదోవ పట్టించే మాటలు వినకుండా, తమ ప్రాంతాన్ని విశాలమైన బాటలు గల అపార్ట్‌మెంటులుగా నిర్మించుకోవడానికి సిద్ధపడాలె. పరిశుభ్రమైన, సుందరమైన నగరాన్ని నిర్మించుకోవడంలో భాగస్వాములు కావాలె.

## 'స్వచ్ఛ హైదరాబాద్' కావాలె

ఒక ఆలోచన .. ఒక పట్టుదల.. సంకల్పం హైదరాబాద్ తలరాతను మార్చబోతున్నది. పరిశుభ్రమైన, సకల సౌకర్యాలు గల విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతున్నది. 'స్వచ్ఛ హైదరాబాద్' కార్యక్రమంతో తనకు తానుగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ స్ఫూర్తితో పునర్నిర్మించుకోవడానికి నగరం సిద్ధమవుతున్నది.

ప్రపంచ భిన్న నాగరికతల సమ్మేళనానికి హైదరాబాద్ ప్రతీకగా నిలిచింది. గత వెయ్యి సంవత్సరాల నుంచి మహో జ్వలంగా హైదరాబాద్ మహానగర చరిత్ర గొప్పగా వెలుగొందుతున్నది. భిన్నజాతుల వారికి హైదరాబాద్ కేంద్ర బిందువై, అందరికి ఆశ్రయమిచ్చి, అక్కున చేర్చుకున్నది. దేశం ఏదైతేనేం? ప్రాంతమేదైతేనేం? సంస్కృతి ఏదైతే నేం? బిడ్డలా ఆదరించి తన ఒడిలోకి తీసుకొని అమ్మలా లాలించింది. హిందు, ముస్లిం, క్రైస్తవ, జైన, బౌద్ధ, సిక్కు మతాల మధ్య సఖ్యతగా మత సామరస్య భావాన్ని, భావజాలాన్ని అందరికి అందించింది. వేల సంవత్సరాల చరిత్రను కేవలం నాలుగు వందల సంవత్సరాలనే సీమాంధ్రకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలు గోల్‌మాల్ చేసినయ్.

పర్యావరణ కాలుష్యకోరల్లో కొట్టుమిట్టాడుతున్న పారిశ్రామిక వాడల్ని బాగు చేసుకుందాం. ఆంధ్ర పరిశ్రమల నుంచి వెదజల్లుతున్న విషపూరిత వ్యర్థ పదార్థాల కూపంతో మురిగిపోతున్న 'మూసినది' కంపు వాసనల నుంచి నగర ప్రజలను కాపాడుకుందాం. నరకానికి మార్గాలుగా మార్చేసిన మన హైదరాబాద్ నగర మున్సిపాలిటీ రోడ్లను బాగు చేసుకుందాం. టన్నుల కొద్దీ చెత్తచెదారాలతో ఈగలు, దోమలతో మురికి కూపంగా మార్చేయబడ్డ మన నగరాన్ని కాపాడుకుదాం. మార్పుకోసం ఆలోచిద్దాం. అనాగరిక జీవితానికి స్వస్తిపలికి నా గరిక జీవితానికి నడుం బిగించుకుందాం. స్వచ్ఛ హైదరాబాద్‌ను నిర్మించుకుందాం. ఇందుకు ప్రభుత్వానికి ప్రజలు చేయూతనివ్వాలి.

600 చ.కి.మీ విస్తీర్ణంలో ఉన్న హైదరాబాద్ బస్తీల బాగు కోసం ప్రభుత్వం బృహత్తర కార్యక్రమ రూపకల్పనతో పాటు 200 కోట్ల రూపాయల ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది.

400 భాగాలుగా నగరాన్ని విభజిస్తున్నది. 1.5 కి.మీ. పరిధిలోకి ఒక్కో ఇన్‌ఛార్జి బాధ్యతగా స్వీకరిస్తున్నారు. ఒక్కో భాగానికి సినీ తారలు, సెలబ్రిటీలు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, మంత్రులు, సీఎం, గవర్నర్ ఇన్‌ఛార్జిలుగా వస్తున్నారు. బస్తీవాసుల భాగస్వామ్యం కోసం 15 మంది స్వచ్ఛ హైదరాబాద్ కార్యకర్తలతో 400 కమిటీలు, ఒక్కో కమిటీలో 15 మంది సభ్యులు మొత్తం ఆరువేల మంది సభ్యులతో హైదరాబాద్ బస్తీల బాగు కోసం సిద్ధం కావాలి. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దశదిశల్ని దిగంతాలకు చేర్చాల్సిన బాధ్యత ఈ భూమిపుత్రులదే. ఈ దేశ మూలవాసులైన సింధు నాగరికతలోని హరప్పా, మొహంజోదారో నగరాల మాదిరిగా, సూరత్, రియోడిజనిరో నగరాల ముందు వరుసలో హైదరాబాద్ నగరం ఉండాలి.

స్వచ్ఛమైన ఆలోచన 'స్వచ్ఛ హైదరాబాద్'కు నాంది పలుకుతున్నది. స్వచ్ఛ హైదరాబాద్‌లో ప్రభుత్వంతోపాటు ప్రజలకు భాగస్వాములను చేద్దాం. విశ్వనగరంగా దూసుకుపోతున్న మన భాగ్యనగరానికి బాసటగా నిలుద్దాం. మార్పుకోసం ఆలోచిద్దాం. నాగరిక జీవితానికి నడుం బిగిద్దాం. 'స్వచ్ఛ హైదరాబాద్'లో భాగస్వాములమై 'స్వచ్ఛ తెలంగాణ'ను నిర్మించుకుందాం.

**- టి.ఐ&పిఆర్**



Sthanika_June15color.indd 4 27/06/15 5:00 PM

स्वच्छ भारत
एक कदम स्वच्छता की ओर

# స్వచ్ఛ భారత్

**ప్రతి గ్రామపంచాయితీ సంపూర్ణ పారిశుధ్యం సాధించాలని కలలు కనడం సహజం. ఓ ప్రణాళిక ప్రకారం అమలుపరిస్తే ఆ కలను నెరవేర్చుకోవడం సులభం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 24జి ముఖ్య ఉద్దేశ్యం ఇదే. ఆ మేరకు 29 ప్రధానమైన అంశాలపై అధికారాలు, బాధ్యతలను స్థానిక సంస్థలకు బదలాయించే ఏర్పాటు జరిగింది.**

గ్రామీణ పారిశుధ్యం అనేది ఈ 29 అంశాలలో ఒక ప్రధానమైన అంశంగా చేర్చబడింది. గ్రామీణ పారిశుధ్య నిర్వహణ ప్రాథమికంగా గ్రామపంచాయితీ ద్వారానే జరగాలి.

ప్రజల సంక్షేమ రీత్యా పారిశుధ్య మెరుగుదల తప్పనిసరి బాధ్యతగా సర్పంచ్ మరియు వార్డు సభ్యులందరూ స్వీకరించాలి. ఒక నిర్ణీత కాలవ్యవధిలో గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచడానికి అన్ని ప్రయత్నాలు చేయాలి.

మార్గదర్శక సూత్రాలననుసరించి గ్రామ నీరు మరియు పారిశుధ్య కమిటీని ఏర్పాటు చేయాలి. ఆ కమిటీ పారిశుధ్యం మెరుగుపరచడానికి వెంటనే అవసరమయ్యే సహకారాన్ని గ్రామ పంచాయితీ అందించాలి.

అందుకు సర్పంచ్ మరియు నీరు, పారిశుధ్య కమిటీ సభ్యులందరూ పంచాయితీ పరిధిలోని పారిశుధ్య సమస్యలను గమనించాలి. సాధారణంగా పారిశుధ్య సమస్యలు ఎలాంటివి అంటే:

* ఆరుబయట మల విసర్జన
* ఎక్కడ పడితే అక్కడ చెత్తను పడవేయడం
* డ్రైనేజి పూడుకుపోయి కొన్ని వీధులు, మరి కొన్ని వీధులలో అసలు డ్రైనేజీ లేక వృధా నీరంతా రోడ్డు మీద ప్రవహించడం



*పారిశుధ్యం లోపించడం ద్వారా ఈ క్రింది రోగాలు వస్తాయి*

* డయేరియా, టైఫాయిడ్
* ప్రేగు సంబంధిత పురుగులు
* కళ్ళ జబ్బులు
* కొక్కెపు పురుగులు
* మలేరియా, ఫైలేరియా కామెర్లు



రోగాల బారిన పడటం వలన అనేక నష్టాలు జరుగుతాయి. అవేమంటే వైద్య ఖర్చులు పెరగడం, వేతన నష్టం, ఉత్పాదకతలో తగ్గుదల మొదలైన వాటి వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారుతుంది.

నీరు మరియు పారిశుధ్య కమిటీని 6 నుండి 12 మంది వరకు సభ్యులతో ఏర్పాటు చేయాలి ఈ కమిటీ సభ్యులుగా–

* గ్రామ పంచాయితీ సభ్యులు
* 50 శాతం మహిళలు
* ఎస్.సి, ఎస్.టి. మరియు పేద వర్గాల వారి ప్రాతినిధ్యం కల్పించాలి.



Sthanika_June15color.indd 5 27/06/15 5:00 PM



# పంచాయితీరాజ్‌శాఖను పటిష్ట పరచడంలో గ్రామపంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం

**పంచాయితీరాజ్ శాఖను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకొన్నదని, అందుకు కావలసిన ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేస్తూ కాలానుగుణంగా వ్యవస్థీకృత చర్యలను తీసుకుంటున్నదని పంచాయితీరాజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ పి. రామారావు అన్నారు. టి సిపార్డులో పంచాయతీ కార్యదర్శులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.**

గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓలు 112/212 మరియు పలు ఆర్డర్లను తూచ తప్పక అనుసరిస్తూ తమ విధులను నిర్వహిస్తూ, విజిలెన్సును దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీలలో పనిచేయాలని సూచించారు.

ఒక్కసారి వివాదాలలో ఇరుక్కొంటే, కోర్టుగాని వాటిని ఎదుర్కొవడంలో మెళుకువతో, సమర్ధత కలిగి ఉండాలని సూచించారు. 1993లో వచ్చిన పంచాయతీ చట్ట బద్ధతను కల్పించి పంచాయతీశాఖ దిశ నిర్ధేశం జరిగింది. అందుకు అనుగుణంగా అభివృద్ధిని సాధించవలెనని డిప్యూటీ కమీషనర్ రామారావు అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పలువురు నిష్ణాతులు పాల్గొన్నారు. ◆

# ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలితాలు చేరేలా చూడాలి

**పంచాయితీ కార్యదర్శులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేస్తూ ప్రజలకు వాటి ఫలితాలను అందేలా చూడవలసిదిగా టిసిపార్డు జాయింట్ డైరెక్టర్ శ్రీ కె. యాదయ్య అన్నారు. ఆయన జూన్10న రాజేంద్రనగర్‌లోని తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి సంస్థలో శిక్షణ పొందిన రెండో బ్యాచ్ గ్రామపంచాయతీ కార్యదర్శుల శిక్షణ ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.**



ఈ రెండు వారాల పంచాయతీ కార్యదర్శుల శిక్షణలో నేర్చుకొన్న అంశాలు, వారి పనిసామర్థ్యాన్ని నమ్మకంతో ప్రజల వద్దకు తీసుకెళ్ళేందుకు ఎంతో ఉపయోగపడ్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పంచాయితీ కార్యదర్శులు తమ వంతు కర్తవ్యాన్ని నెరవేర్చుతూ బంగారు తెలంగాణను సాధించడానికి పాటుబడాలని జాయింట్ డైరెక్టర్ శ్రీ కె.యాదయ్య సూచించారు.

అదేవిధంగా పరిపాలన, పథకాలు అమలులో పంచాయితీ కార్యదర్శులు ప్రధాన పాత్ర వహించి బాధ్యతగా తమ సోషల్ రెస్పాన్సిబిలిటీని, సవాళ్ళను ఎదుర్కొనేందుకు శిక్షణ ఎంతో దోహదం చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమానికి సి.డి.పిఎ హెడ్ శ్రీ లింబగిరిస్వామి అధ్యక్షత వహించారు. డిప్యూటీ డైరెక్టర్ (అకౌంట్స్) శ్రీ సలీముద్దీన్, శ్రీ శంకరయ్య తదితర టిసిపార్డు అధికారులు పాల్గొన్నారు. చివరగా శ్రీ కె. యాదయ్య శిక్షకులకు సర్టిఫికేట్లను అందజేశారు.

*– సి.ఎం.పి.*



Sthanika_June15color.indd 6 27/06/15 5:00 PM



# లింగుపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

నిజామాబాద్ జిల్లా దోమకొండ మండలంలోని లింగుపల్లి ఒక మారుమూల గ్రామం. ఈ గ్రామాన్ని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ప్రభుత్వ అధికారులు సందర్శించారు లింగుపల్లిని సందర్శించిన వారిలో ముఖ్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్, రాష్ట్ర పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శి శ్రీ జె. రేమాండ్ పీటర్ ఐ.ఎ.ఎస్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు సిపార్డ్ కమీషనర్ శ్రీమతి అనితరామచంద్రన్ ఐ.ఎ.ఎస్. మొదలైన అధికారులు ఉన్నారు.



- 48 గంటల్లో 90 మరుగుదొడ్ల నిర్మాణం
- గ్రామంలో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి
- ఓ.డి. రహిత గ్రామంగా లింగుపల్లి
- గ్రామస్తుల, అధికారుల సమిష్టి కృషి ఫలితం



Sthanika_June15color.indd 7 27/06/15 5:00 PM



జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్ మాట్లాడుతూ, మరుగుదొడ్ల నిర్మాణంలో లింగుపల్లి గ్రామం జిల్లాకు ఆదర్శంగా నిలవాలని, కాలనీలో తిరుగుతూ నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించి, గ్రామంలో మురికి కాల్వలు శుభ్రం చేయకపోవడంతో దోమలు బెడద ఎక్కువగా వుందని గమనించి మురికి కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని పంచాయితీ అధికారులను ఆదేశించారు.

వందశాతం మరుగుదొడ్లు నిర్మించే లక్ష్యంతో దోమకొండ మండలంలోని లింగుపల్లితోపాటు మాచిరెడ్డి మండలంలోని మంథని, దేవునపల్లి నిజామాబాద్ మండలంలోని మల్లారం గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేసినట్లు తెలిపారు. మరుగుదొడ్లు నిర్మించుకోదలచిన వారు 900 రూపాయలు డి.డి. తీస్తే ప్రభుత్వం 12 వేలు చెల్లిస్తుందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం పాతపద్ధతిలో కాకుండా, కొత్త విధానాలు అవలంభిస్తున్నట్లు చెప్పారు. మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసేందుకు అన్ని గ్రామాల ప్రజలు ముందుకు రావాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, జిల్లాలో బహిరంగ మలవిసర్జన నిషేధిత గ్రామంగా లింగుపల్లి గ్రామం పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపికైందని, పోచారం, లింగుపల్లి గ్రామాలు అన్ని రంగాల్లో ముందు నుండి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం 13వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసిందని, ఈ నిధులు పారిశుద్ధ్యానికి ఖర్చు చేస్తుందని, ఒక్క మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 12 వేలు ప్రభుత్వం అందజేస్తుందని అధికారులు తెలిపారు.

ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాట్లాడుతూ, మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. మరుగుదొడ్లు వాడకంతో గ్రామం పరిశుభ్రంగా వుంటుందని గ్రామస్థులు మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఉద్యమంగా చేపట్టాలని పిలుపునిచ్చారు.





ఈ సందర్భంగా పంచాయతీరాజ్ మరియు గ్రామాభివృద్ధి ముఖ్య కార్యదర్శి శ్రీ జె. రేమండ్ పీటర్ సందర్శించి, మాట్లాడుతూ, లింగుపల్లి గ్రామం బహిరంగ మలవిసర్జన లేని గ్రామంగా రికార్డు సాధించినదని అన్నారు . పైలెట్ గ్రామంగా ఎంపిక చేసిన కేవలం 14 రోజుల్లోనే ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకుని, ఇతరులను ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.

గ్రామంలోని 90 కుటుంబాలు వారు ప్రభుత్వం అందించిన 12 వేల ఆర్థిక సహాయంతో కేవలం 48 గంటలలో మరుగుదొడ్లు నిర్మించుకున్నారు.

స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణా ప్రభుత్వ ధ్యేయంగా లింగుపల్లిని ఆదర్శంగా చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గ్రామంలో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషిచేసిన గ్రామస్తులను కలెక్టర్‌తో పాటు అధికారులు అభినందించారు. మిగతా గ్రామాలు ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.



Sthanika_June15color.indd 8 27/06/15 5:00 PM

**కొత్త రాష్ట్రం, కొత్త ప్రభుత్వం, తొలిసారి ముఖ్యమంత్రి, తొలిచూరు మంత్రి వర్గం...అంతా కొత్తకొత్త.. సగంసగం అధికార యంత్రాంగం... పూర్తిగా విభజనకాని వ్యవస్థలు.. కేవలం పన్నెండు మాసాల వ్యవధి.... అయినా తెలంగాణ చాలా చాలా సాధించిందనే చెప్పాలి. తొలి తెలంగాణ ప్రభుత్వం తక్కువ వ్యవధిలోనే అయినా అత్యధిక తెలంగాణ ప్రజల ఆత్మలను స్పృశించిందనే చెప్పాలి.**

యాభయ్యారేళ్ల పరాయితనాన్ని అనుభవించిన తెలంగాణ ప్రజలకు, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు కేవలం పన్నెండు మాసాల్లోనే తెలంగాణతనాన్ని రుచి చూపించారు. మన నేతలు మన ఏలికలుగా ఉంటే ఆలోచించే ధోరణి, స్పందించే తత్వం ఎలా ఉంటుందో రుజువు చేశారు.

తెలంగాణ ప్రభుత్వం గొప్ప గుణాత్మకమైన, దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగిన మార్పులకు పునాదులు వేసింది. విమర్శించేవారు ఎప్పుడూ ఉంటారు. వాళ్లెప్పుడూ ప్రతిపక్షమే. వాళ్లు మచ్చను మాత్రమే చూడగలరు. చంద్రుడిని చూడలేరు. కేవలం వంకరగా ఆలోచించేవాళ్లు బుద్ధిజీవులు కాదు. వంద సమస్యలను పరిష్కరిస్తే వాళ్లు నూటా ఒకటో సమస్యను ముందుకు తెస్తారు. అది వాళ్ల తత్వం. కొందరు అక్కసు నుంచి, మరి కొందరు కసి నుంచి, ఇంకొందరు గిడసబారిన సిద్ధాంతాల కళ్లద్దాల నుంచి తీర్పులు ఇస్తుంటారు.

తెలంగాణ ప్రభుత్వం విమర్శలకు అతీతం కాదు. కాని ఐదున్నర దశాబ్దాల పాపాలన్నీ పన్నెండు మాసాల్లోనే పరిష్కారమైపోవాలని శాసించడం ఉందే అది అన్యాయం. తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ ప్రభుత్వం గుణాత్మకమైన మార్పులు తీసుకు వచ్చిందా లేదా? తెలంగాణ ప్రజల హృదయాలను చేరుకున్నదా లేదా? తెలంగాణ సమగ్రాభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు ఆవిష్కరిస్తున్నదా లేదా? తెలంగాణ వ్యవసాయిక సంక్షోభానికి కారణమైన సాగునీరు, తాగునీరు, విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి పునాదులు వేస్తున్నాదా లేదా? ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పుకుంటే తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ ప్రభుత్వం సాధిస్తున్నదేమిటో తెలుస్తుంది. ఈ పన్నెండు మాసాల్లో ఏం జరిగింది?

# కొత్త రాష్ట్ర ప్రభుత్వం చొరవతో తీసుకున్న నిర్ణయాలు

## ప్రభుత్వ రంగానికి పెద్ద పీట

స్వరాష్ట్రంలో కేసీఆర్ ఒక కొత్త అధ్యయనాకి తెరతీశారు. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విద్యుత్తు, వైద్య ఆరోగ్య రంగాలను పూర్తిగా ప్రైవేటు రంగాలకు వదిలేయడం గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వాలు అమలు చేస్తూ వచ్చిన విధానం. కేసీఆర్ దానిని రివర్సు చేశారు. విద్యుదుత్పత్తిని ప్రభుత్వ రంగంలోనే ఉత్పత్తి చేయాలన్న దృఢసంకల్పంతో ఆయన అడుగులు ముందుకు వేశారు. తెలంగాణ జెన్కో ట్రాన్స్కోలను టెక్నోక్రాట్స్ చేతుల్లో పెట్టి పూర్తి స్వేచ్ఛనిచ్చి విద్యుత్ ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు.

జైపూరు, భూపాలపల్లి, దామరచర్ల వంటి ప్రాజెక్టులు మునుపెన్నడూ లేని వేగంతో ముందుకు సాగుతున్నాయి. 'ప్రభుత్వరంగంలో ప్రాజెక్టులు (టీఎస్‌జెన్కో, ఎన్టీపీసీ), ప్రభుత్వరంగ సంస్థలకు కాంట్రాక్టులు (బీహెచ్ఈఎల్), ప్రభుత్వ రంగ సంస్థల (పీఎఫ్‌సీ, ఎల్ఐసీ) నుంచి రుణ సహాయం.. అంతా జీ టూ జీ ప్రాతిపదికన విద్యుత్ ప్రాజెక్టులపై ప్రభుత్వం పని చేస్తున్నది. అంతేకాదు విద్యుత్ సరఫరాలో గత యాభైయ్యేళ్లలో చేయలేని పనిని కేవలం ఈ పన్నెండు మాసాల వ్యవధిలో తెలంగాణ ప్రభుత్వం చేయగలిగింది.

విద్యుత్ కోతలు లేని వేసవిని తెలంగాణకు పరిచయం చేసింది. పారిశ్రామిక వేత్తలు సైతం అబ్బురపోయేలా విద్యుత్‌ను అందించారు. ఈ వేసవిలో జనరేటర్లు, ఇన్వర్టర్లల బిజినెస్ గతంతో పోల్చితే 25 శాతం కూడా జరగలేదంటే విద్యుత్ సరఫరా ఎంతటి ప్రభావాన్ని చూపిస్తుందో అర్థం చేసుకోవచ్చు. అంతెందుకు 'ఈసారి ట్రాన్సుఫార్మర్లు కాలిపోవడం లేదు. కరెంటు మోటార్లు చెడిపోవడం లేదు. రైతులపై చాలా భారం తగ్గిపోయింది' అని నల్లగొండ జిల్లా తిప్పర్తి ప్రాంతానికి చెందిన ఒక అభ్యుదయ రైతు వ్యాఖ్యానించారు.

ఇదంతాఎలా సాధ్యమైంది? తెలంగాణ వచ్చిన తర్వాత కొత్తగా కరెంటు ఉత్పత్తి చేసింది లేదు. అటువైపు నుంచి చంద్రబాబు సీలేరు, కృష్ణపట్నం విద్యుత్‌ను ఎగ్గొట్టారు. ఆంధ్రలోనేమో 24 గంటలు కరెంటు ఇస్తున్నట్లు ప్రకటించుకున్నాడు. సమైక్య రాష్ట్రంలో ఈ తెలివి తేటలన్నీ ఏమయ్యాయి? ప్రభుత్వాలు కరెంటు సరఫరాలో రైతులను ఎందుకు రాచి రంపాన పెట్టాయి? ఎందుకుంటే ఆంధ్ర ఆధిపత్య నాయకత్వాలు తెలంగాణ రైతుల సమస్యను తమ సమస్యగా భావించలేదు. కేసీఆర్ తెలంగాణ ఆత్మతో తెలంగాణ సమస్యను చూశారు కాబట్టి దానిని పరిష్కరించేందుకు అంకితభావంతో పనిచేశారు. అధికారులు కూడా అంతే నిబద్ధతతో కృషి చేశారు.

ప్రభుత్వ వైద్యశాలలు, వైద్య కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించక దశాబ్దం గడిచిపోయింది. వైద్యశాలలో పరిస్థితులు క్షీణించడం వల్ల మెడికల్‌సీట్లు ప్రతిఏటా రద్దు కావడం, మళ్లీ ఢిల్లీ దాకా మొత్తుకుని తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. ప్రభుత్వ వైద్య ఆరోగ్య రంగాన్ని నాశనం పట్టించి, ప్రైవేటు వైద్యానికి పెద్ద పీట వేసే ఒక విధానపరమైన కుట్రలో భాగంగానే ఇదంతా జరుగుతూ వచ్చింది.

అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఉస్మానియా వైద్య కళాశాలలకు మునుపెన్నడూ లేని విధంగా పెద్ద మొత్తాల్లో నిధులు కేటాయించడమే



Sthanika_June15BW.indd 1 27/06/15 4:42 PM

కాకుండా వాటిని ఆధునీకరించడానికి అవసరమైన అన్నిరకాల సహకారం అందించడానికి చర్యలు తీసుకున్నారు.

ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక పెద్ద వైద్యశాలను అభివృద్ధి చేయనున్నట్టు ప్రకటించారు. కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రపంచంలో దేనినైనా వ్యతిరేకించడమే పనిగా పెట్టుకున్నవాళ్లకు ఇవేవీ కనిపించకపోవచ్చు. కేసీఆర్ అందరు ముఖ్యమంత్రుల్లాగానే కనిపించవచ్చు. కానీ వీటి ఫలితాలు అనుభవించే ప్రజానీకానికి తెలుస్తుంది. అప్పటికీ ఇప్పటికీ మార్పు ఏమిటో.

## హైదరాబాద్‌పై విశ్వాస పునరుద్ధరణ

విడిపోతే హైదరాబాద్ సర్వం నాశనం అయిపోతుందని, తెలంగాణ అంధకారం అయిపోతుందని పరిశ్రమలు తరలిపోతాయని, తెలంగాణ వాళ్లు చందాలు, దందాలు చేసి పారిశ్రామిక వర్గాలను చెదరగొడతారని ప్రచారం చేసినవాళ్లు ఇప్పుడు నోళ్లు వెళ్లబెడుతున్నారు. ఉద్యమం సందర్భంగా హైదరాబాద్‌లో కొంత అశాంతి నెలకొన్న మాటవాస్తవమే. అది కూడా సీమాంధ్ర మీడియా చేసిన ప్రచారం వల్లనే పారిశ్రామిక వర్గాలు ఎక్కువగా భయపడ్డాయి. కేసీఆర్ ప్రభుత్వం ఈ అపనమ్మకాలను అత్యంత వేగంగా తొలగించగలిగింది.

ఐటీ, పారిశ్రామిక వర్గాల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించడం కేసీఆర్, ప్రత్యేకంగా కేటీఆర్ చేసిన ప్రయత్నం అసాధారణం. నిరంతర విద్యుత్‌ను ఇవ్వడమే కాకుండా, శాంతిభద్రతల నిర్వహణ, బాధ్యతయుత పాలన, దేశంలోనే ఎక్కడా లేని ఒక కొత్త డైనమిక్ పారిశ్రామిక విధానం రూపొందించడం ఇవన్నీ పారిశ్రామిక వర్గాల విశ్వాసాన్ని చూరగొన్నాయి. హైదరాబాద్ తిరిగి గ్లోబల్ మార్కెట్ చిత్రపటంలో ప్రధాన స్థానాన్ని సంపాదించుకుంది. ఉత్తమ నగరాల్లో ఒకటిగా మన్నన పొందింది. హైదరాబాద్‌ను బ్రాండింగ్ చేయడంలో ముఖ్యమంత్రి కూడా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రం విజయం సాధించాలంటే హైదరాబాద్ విజయం సాధించాలి. ట్రాఫిక్, శాంతి భద్రతలు, రోడ్లు, పారిశుద్ధ్యం, నాణ్యమైన తాగునీరు వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టిని సారించింది. అంతర్జాతీయ నగరాల ప్రమాణాలతో హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి పట్టుదలగా పనిచేసుకుపోతున్నారు. ప్రభుత్వం కల్పించిన ధీమా పర్యవసానంగా ఇప్పుడు పలు అంతర్జాతీయ కంపెనీలు తిరిగి హైదరాబాద్ బాటపట్టాయి.

తెలంగాణ వచ్చిన తర్వాత సుమారు 40కి పైగా చిన్నాపెద్ద సంస్థలు కొత్తగా తమ కంపెనీలను ప్రారంభించాయి. గూగుల్ వంటి అత్యంత ప్రతిష్ఠాకరమైన సంస్థ కాలిఫోర్నియా తర్వాత తన రెండో అతిపెద్ద బిజినెస్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తెలంగాణలో పారిశ్రామికవేత్తలు కంఫర్టు ఫీలవుతున్నారు. చంద్రబాబు చుట్టూ ఉన్న షేడీ పారిశ్రామిక వేత్తలు కేసీఆర్ వద్ద లేరు. చాలామంది ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఆంధ్రాప్రాంతం వారు సైతం ఆ షేడీ పారిశ్రామిక వేత్తలను దాటుకుని చంద్రబాబుతో వ్యవహారం చేయడం కష్టంగా ఫీలవుతున్నారు.

## సంక్షేమంలో దేశానికే ఆదర్శం

సంక్షేమ రంగంలో అందరికీ అన్ని అన్న విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఎక్కడా రాజీపడడం లేదు. పింఛన్లు అడిగిన వారందరికీ ఇస్తున్నారు. పింఛను సొమ్ము ఐదు రెట్లు పెరిగింది. పింఛను లబ్ధిదారుల సంఖ్య మునుపటి కంటే ఇరవైశాతం మంది పెరిగారు. బడిపిల్లలకు సన్నబియ్యం అన్నం పెడుతున్నారు. అంగన్‌వాడీలకు నాణ్యమైన సరుకులు అందిస్తున్నారు.

సమైక్య ప్రభుత్వాలు ఎగవేస్తూ వచ్చిన 2000 కోట్ల రూపాయలకు పైగా ఫీజు బకాయిలను ఈ ప్రభుత్వం చెల్లించింది. రైతులకు 18000 కోట్ల రుణాలను మాఫీ చేసింది. ఇందుకు గాను ఇప్పటివరకు 9000 కోట్లు బ్యాంకులకు చెల్లించింది. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆదుకునేందుకు వందకోట్లు కేటాయించింది.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు చేయూతనిస్తున్నది. దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేస్తున్నది. తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చే ప్రక్రియ మొదలయింది. ఎస్‌టీ, ముస్లిం సంక్షేమంపై సిఫారసులు చేసేందుకు రెండు వేర్వేరు కమిటీలు ఏర్పాటు చేసింది. జర్నలిస్టులందరికీ ప్రమాద భీమాను ప్రకటించింది. ఆరోగ్యభీమాను కూడా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నది.

రాష్ట్రంలోని డ్రైవర్లు, హోంగార్డులందరికీ ఉచిత ప్రమాద భీమా ఇవ్వడానికి దరఖాస్తులు స్వీకరించడం మొదలు పెట్టింది. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీలను ఇప్పించింది. ఎప్పటి నుంచో పెండింగులో ఉన్న మొక్కజొన్న, పసుపు, చెరకు రైతుల బకాయిలను విడుదల చేసింది. దళితుల ఇళ్ల కరెంటు బిల్లులను మాఫీ చేసి, ఆ సొమ్మును విద్యుత్ పంపిణీ కంపెనీలకు చెల్లించింది. ఒక్క సంక్షేమంపైనే 30 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది.

థింక్ బిగ్, థింక్ డిఫరెంట్, యాక్ట్ బిగ్ అన్నది కేసీఆర్ అభిమతం. ఆయన ఈ ఏడాదిలో సాధించిన, యోచించిన, రూపొందించిన పథకాలు ప్రాజెక్టులు ఇంకా చాలానే ఉన్నాయి. ఆయనకు ఆరోగ్యం బాగోలేదని, ఏదో జరిగిపోతోందని ఒక వర్గం మీడియా, రాజకీయ నాయకులు కసికొద్దీ, ఉక్రోషం కొద్దీ ప్రచారం చేస్తూ వచ్చారు. అదంతా విష్‌ఫుల్ థికింగ్.

తెలంగాణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న కాలంలో కూడా ఇటువంటి నీచనికృష్ట ప్రచారాలు జరిగాయి. కానీ ఆయన ఆ దుర్మార్గపు యుద్ధాలన్నింటినీ జయిస్తూ వచ్చారు. ఇప్పుడు కూడా అంతే. ఆయన ఈ ఏడాది కాలంలో విశ్రాంతి తీసుకున్నది లేదు.

వీలైనంత ఎక్కువగా జనం మధ్యనో, అధికారుల మధ్యనో ఉండడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు. గంటలు గంటలు చర్చలు చేస్తున్నారు. అవిశ్రాంతంగా సమీక్షలు చేస్తున్నారు. అప్పుడప్పుడూ అధికారులు అలసిపోతున్నారు తప్ప, ఆయనలో అలసట లేదు. ఆరోగ్యం పాడయిన నాయకుడెవరూ అన్ని గంటలపాటు, ఇన్ని మాసాలపాటు ఇంత శ్రమకు నిలబడలేరని కామన్‌సెన్స్ ఉన్నవారెవరికయినా తెలుస్తుంది. కానీ ఉన్మాదం తలకెక్కిన వారికి కామన్‌సెన్స్ ఉండే అవకాశమే లేదు. కేసీఆర్ జయించారు. జయించారు. జయిస్తూనే ఉన్నారు.

*– ఎన్.పి.ఆర్.*



Sthanika_June15BW.indd 2 27/06/15 4:42 PM

**73వ రాజ్యాంగ సవరణ చట్టానికి అనుగుణంగా దేశం అంతా ఒకే రకమైన పంచాయితీ పాలన ఏర్పాటు కావాలి. కనుక మన రాష్ట్రంలో కూడా పాత చట్టాన్ని మార్పు చేశారు. ఇంతకు ముందు మన రాష్ట్రంలో గ్రామ పంచాయితీలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ మండల ప్రజా పరిషత్తులు, జిల్లా ప్రజా పరిషత్తులు మరియు జిల్లా ప్రణాళిక, అభివృద్ధి సమీక్ష మండలాల చట్టం 1986, ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల సంస్కరణల చట్టం 1989 అమలులో ఉండేవి. రాజ్యాంగం 73వ సవరణ తర్వాత ఈ మూడు చట్టాల స్థానంలో క్రొత్తగా ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం తేది 30.05.1994 నుండి అమలు లోనికి వచ్చింది.**

అవిభక్త ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994ను తొమ్మిది భాగాలుగా, 278 సెక్షన్లుగా విభజించడం జరిగింది.

- 1 మరియు 2 సెక్షన్లు చట్టం గురించి వివరణ, పరిధిని చెబుతాయి.
- 3 నుండి 146 మరియు 263 సెక్షన్లు గ్రామపంచాయతీలకు వర్తిస్తాయి

186 సి.ఇ.ఓ విధులు అధికారాలు

187 జిల్లా ప్రజాపరిషత్ స్టాండింగా కమిటీలు

188,189 శాశ్వత మరియు ప్రత్యేక ఆహ్వానితులు

190 బిజినెస్ రూల్సు

191 స్కీములు, ప్రాజెక్టుల అమలు

192 జిల్లా ప్రజాపరిషత్ విధులు, అధికారాలు

193 ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ విధులు, అధికారాలు

194 సభ్యులు జిల్లా పరిషత్ జారీచేయు ఉత్తర్వులు పొందు అధికారం

195,196 సిబ్బంది జీతభత్యాలు

197 జిల్లా ప్రజాపరిషత్ నిధులు

**198.199 ఆదాయ వ్యయాలు, బడ్జెట్టు**

200 నుండి 234 సెక్షన్లు రాష్ట్ర ఎన్నికల సంఘం

235 నుండి 242 సెక్షన్లు రాష్ట్ర ఆర్థిక సంఘం

242–ఎ నుండి ఐ సెక్షన్లు షెడ్యూల్డు ఏరియాలకు పంచాయతీల విస్తరణ

# పంచాయితీరాజ్ చట్టం 1994 ముఖ్యాంశాలు

- 147 నుండి 176 సెక్షన్లు మరియు 243, 244 సెక్షన్లు మండల ప్రజాపరిషత్‌లకు వర్తిస్తాయి

### జిల్లా ప్రజాపరిషత్ సంబంధిత సెక్షన్లు

| సెక్షను నెం. | విషయం |
|---|---|
| 177 | జిల్లా ప్రజాపరిషత్ ఏర్పాటు |
| 178 | జిల్లా ప్రాదేశిక నియోజక వర్గాల ఏర్పాటు |
| 179 | జెడ్.పి.టి.సి సభ్యుల ఎన్నిక |
| 180 | సభ్యుల రిజర్వేషన్ |
| 181 | ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్‌ల ఎన్నికలు |
| 182 | సభ్యుల పదవీకాలం |
| 183,184 | సభ్యుల అర్హతలు, అనర్హతలు |
| 185 | ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్‌ల రాజీనామా |

245 నుండి 262, 264 నుండి 278 సెక్షన్ల వరకు పంచాయతీరాజ్ సంస్థలన్నింటికి వర్తిస్తాయి

- 268 సెక్షను రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయంలో నియమాలు చేయడానికి అవకాశం కల్పిస్తోంది.

***రాజ్యాంగం 73వ సవరణ ప్రకారం మన చట్టంలో పొందుపరచిన కొన్ని ముఖ్యమైన అంశాలు.***

- మూడంచెల పద్ధతి– గ్రామ పంచాయతీ, మండల ప్రజాపరిషత్తు, జిల్లా ప్రజాపరిషత్తు (సె.4,సె. 148,సె.177)
- గ్రామ సభ ఏర్పాటు (సె.6)
- రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు (సె.200)
- రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు (సె. 235)
- స్త్రీలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు
- మండల ప్రజాపరిషత్తు, జిల్లా ప్రజాపరిషత్తులలో ప్రాదేశిక నియోజక వర్గాల ఏర్పాటు (యం.పి.టి.సి.,జడ్.పి.టి.సి)



Sthanika_June15BW.indd 3 27/06/15 4:42 PM

*రాష్ట్రాల స్వయం నిర్ణయాలకు వదిలిన అంశాలలో రాష్ట్ర పంచాయితీరాజ్ చట్టంలో చేర్చిన అంశాలు :*

- సర్పంచ్ పదవికి నేరుగా ఎన్నికలు
- 30.05.1995 తరువాత యిద్దరు పిల్లలకు మించి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయటానికి లేదా పదవిలో కొనసాగటానికి అనర్హత
- వెనుకబడిన వర్గాలకు కనీసం 34% రిజర్వేషన్లు.
- ఉపసర్పంచ్, మండల, జిల్లా అధ్యక్షుల మరియు ఉపాధ్యక్షులపై రెండు సంవత్సరాల వరకు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టకుండా చట్టంలో పొందు పర్చారు. అయితే 2009లో పంచాయతీరాజ్ చట్టానికి చేయబడిన సవరణ ద్వారా సదరు కాలాన్ని 4సంవత్సరాలకు పెంచడం జరిగింది.
- గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా, మండల, జిల్లా ప్రజా పరిషత్‌లలో పార్టీ పరంగా ఎన్నికలు జరుగుతాయి.

*పరిశుభ్రమైన పంచాయితీకై మరుగుదొడ్ల నిర్మాణం మరియు వాడకం*

వ్యక్తిగత మరుగుదొడ్ల ప్రధాన ఉద్దేశ్యం మనం విసర్జించే మలం మనుష్యులకు, జంతువులకు హానికలగకుండా, పరిసర ప్రాంతాలు కలుషితం కాకుండా నిరోధించాలి. ఇది సాధించాలంటే, విసర్జిత మలంతో

- మట్టిని కలుషితం చేయరాదు
- భూ ఉపరితల నీటిని గాని లేదా భూగర్భ జలాన్ని గాని కలుషితం చేయరాదు
- ఏ ఇతర వాహకాలకు అందుబాటులో ఉండరాదు (ఉదా. ఈగలు, కోళ్ళు, కుక్కలు, మొదలైనవి)
- రోగగ్రస్తులు, వికలాంగులు, వృద్ధులు, మహిళలు మరియు బాలికలకు సులభంగా, సురక్షితంగా విసర్జించే వీలు ఉండాలి. అట్టి విధానమే 'మరుగుదొడ్డి' వాడకం.

*ప్రతి మరుగుదొడ్డిలో రెండు భాగాలుంటాయి.*

- **ప్రధాన నిర్మాణం:** ఇది ప్రధానంగా మరుగుకు సంబంధించినది.
- **ఉప నిర్మాణం:** ఇది సురక్షిత మల నిర్వహణకు వీలుగా సాంకేతిక నిర్మాణం.

వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవలసి ఉందంటే, రెండు గుంతల మరుగుదొడ్లు అనేది మనం గుర్తుంచుకోవాలి.

*మరుగుదొడ్డి సాంకేతిక నిర్మాణంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి*

- ఒక్కొక్క గుంత నాలుగు అడుగుల లోతు, మూడు అడుగల వెడల్పులో రెండు గుంతలను త్రవ్వాలి. గుంతకు గుంతకు మధ్య మూడు అడుగుల దూరం ఉండాలి.
- జంక్షన్ బాక్సు నుండి గుంత వరకు పెట్టే వైపు మరుగుదొడ్డి పాన్ నుండి జంక్షన్ బాక్సు వరకు వుండే వైపు వాలుగా ఉండేలా జాగ్రత్త వహించాలి.
- గుంత అడుగుభాగం మరియు గుంత చుట్టూ భాగంలో 30 శాతం వరకు ఖాళీ వుండాలి. ఆ ఖాళీ ద్వారా వాయువులు, ద్రవాలు భూమిలోకి ఇంకుతాయి. ఇటుకల మధ్య సరిపడా స్థలం వదలడం ద్వారా లీచ్ గుంతలు ఏర్పాటు చేయవచ్చు. దీనిని తేనెతుట్టి పద్ధతి నిర్మాణం అంటారు. ఒకవేళ ఇటుకలకు బదులు సిమెంట్ రింగులు వాడినట్లయితే అప్పుడు కూడా 30% శాతం వరకు రంధ్రాలు ఉండేలా తయారీదారుతో సంప్రదించితే మంచిది.
- మెటీరియల్ నాణ్యత కలిగి ఉండాలి. సిమెంటు రింగుల తయారికి 6 మి.మీ. మందం గల ఇనుప రాడ్లు వాడాలి.
- వ్యక్తిగత మరుగుదొడ్లకు స్వచ్ఛభారత్ మిషన్ క్రింద ఆర్థిక ప్రోత్సాహకం పొందడానికి అర్హులు
- దారిద్ర్య రేఖకు దిగువన (బి.పి.ఎల్.) ఉ న్న అన్ని గ్రామీణ కుటుంబాలు

*ఈ క్రింది తెలియపరచబడిన దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న కుటుంబాలు కూడా అర్హులే*

- ఎస్.సి/ ఎస్.టి. కుటుంబాలు
- చిన్న మరియు సన్నకారు రైతుల కుటుంబాలు
- ఇల్లు ఉండి భూమి లేని కుటుంబాలు
- వికలాంగులు మరియు
- మహిళలు యజమానులుగా ఉన్న కుటుంబాలు
- ఇందిరా ఆవాస్ యోజన క్రింద కట్టిన మరియు ఏ ఇతర రాష్ట్రస్థాయి గ్రామీణ గృహ నిర్మాణ పథకాల పథకం క్రింద కట్టిన ప్రతి ఇంటిలో యస్.బి.ఎమ్. క్రింద వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణంకై ఆర్థిక ప్రోత్సాహకం లభిస్తుంది.

*స్వచ్ఛ గ్రామపురస్కారం*

- కుటుంబ స్థాయి, వ్యవస్థాగత స్థాయిలో బహిరంగ మల విసర్జన రహిత స్థితి సాధించి
- ద్రవ, ఘన వ్యర్థాలను సక్రమంగా నిర్వహిస్తూ,
- పరిశుభ్రకరమైన అలవాట్లు పాటిస్తున్న గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా అవతరిస్తాయి. అట్టి గ్రామాలకు 'స్వచ్ఛ గ్రామ పురస్కారం' క్రింద ప్రోత్సాహక బహుమతి లభిస్తుంది.

*స్వచ్ఛ గ్రామ పురస్కారం అంటే ఏమిటి?*

పూర్తి పారిశుద్ధ్యం సాధించిన గ్రామపంచాయితీలకు/ మండలాలకు/ జిల్లాలకు మరియు రాష్ట్రాలకు ఇచ్చే ప్రోత్సాహక బహుమతి.

*ఎలా దరఖాస్తు చెయ్యాలి?*

గ్రామపంచాయతీ/ మండల ప్రజాపరిషత్/ జిల్లా ప్రజా పరిషత్‌లు



Sthanika_June15BW.indd 4 27/06/15 4:42 PM

నిర్దేశిత ప్రొఫార్మాలో దరఖాస్తును జిల్లా నీరు మరియు పారిశుద్ధ్య మిషన్‌కు నివేదించాలి. దరఖాస్తులో పొందుపరిచిన సమాచారాన్ని తనిఖీ చేసి సంతృప్తి చెందితే, గ్రామ పంచాయితీకి అవార్డును సిఫారసు చేస్తూ ఆ దరఖాస్తును రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తుంది. రాష్ట్రప్రభుత్వం తన సొంత పద్ధతుల ద్వారా సమాచారాన్ని తనిఖీ చేసి బహుమతి మీద నిర్ణయం తీసుకుంటుంది. క్రింది షరతులు నెరవేర్చిన స్థానిక సంస్థలు స్వచ్ఛ గ్రామ పురస్కారం కోసం ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

- గ్రామపంచాయితీ/ మండలం/ జిల్లా పరిషత్‌లు తన పరిధిలోని అన్ని ఆవాసాలు/ గ్రామాలలో బహిరంగ మల విసర్జన నిర్మూలించినట్లు ఒక తీర్మానాన్ని ఆమోదించాలి.
- పబ్లిక్ టాప్‌లు, ప్రైవేట్‌టాప్‌లు, బోరుబావులు మరియు చేతి పంపుల చుట్టూ మురుగు నీరు, చెత్తచెదారం చేరి ఉండడం
- అంగన్‌వాడి కేంద్రం మరియు పాఠశాలలోని మరుగుదొడ్లు తగు సంఖ్యలో లేకపోవడం, ఉన్నా ఉపయోగంలోని లేని పరిస్థితి
- చేతులు శుభ్రంగా కడుగుకొనుట మరియు ఇతర పరిశుభ్రమైన అలవాట్లపై అవగాహన లేకపోవడం మొదలైనవి.

పై అంశాలన్నింటినీ దృష్టిలోకి తీసుకొని గ్రామస్థాయి అధికారుల సహకారంతో క్రింది కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి.

- గ్రామసందర్శన/ నడక నిర్వహించి పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగు పరచవలసిన అత్యవసరంపై గ్రామస్థులను చైతన్యపరచి, వాస్తవ పరిస్థితిని అవగతం చేసుకోవడం.
- ఇంటింటి సర్వే చేపట్టడం, పారిశుద్ధ్య పరిస్థితి మరియు వ్యక్తిగత పరిశుభ్రత స్థాయిలను అంచనా వేయడం.
- గ్రామంలో ఎన్ని వ్యక్తిగత మరియు సామూహిక మరుగుదొడ్లు అవసరమో గుర్తించి గ్రామసభ అనుమతితో ప్రతిపాదనలను పంపించాలి.
- గ్రామంలో ప్రజలందరూ వారి ఇండ్లు మరియు పరిసర ప్రాంతాలలో వ్యర్థపదార్థాలను స్వభావాన్ని బట్టి రెండు రకాలుగా అనగా కుళ్ళే వ్యర్థ పదార్థాలు మరియు కుళ్ళని వ్యర్థ పదార్థాలుగా విభజించి రెండు విడివిడి డబ్బాలు/ సంచులలో వాటిని నింపునట్లు ప్రేరణ కలిగించడం, వీలయినంత వరకు చెత్తను గృహస్థాయిలో నిర్వహించుకొనేలా కృషి చేసి మిగిలిన చెత్తను ఇంటింటికి తిరిగి చెత్త సేకరించే ఏర్పాట్లు, డంపింగ్ యార్డుకు తరలింపుకై చర్యలు చేపట్టడం.
- బోరు బావులు, చేతిపంపులు మరియు నీటి కుళాయిల చుట్టూ పరి శుభ్రంగా వుంచడం, అవసరమైన చోట్ల ప్లాట్‌ఫామ్‌లు ఏర్పాటు మొదలగునవి
- మురుగు కాల్వలను (డ్రైనేజి) శుభ్రపరచడం మురికిని ఊరికి దూరంగా తరలించడం
- స్వచ్ఛ గ్రామ పురస్కారం పొందుటకు గ్రామంలో అవసరమయిన అన్ని పరిస్థితులను మెరుగుపరుచటకు ప్రణాళిక తయారు చేసుకొని అమలుకు ముందుకు సాగాలి. తగిన వనరులను సమకూర్చుకోవాలి.

## బహిరంగ మల విసర్జన

ప్రస్తుతం పారిశుద్ధ్య సాధనలో గ్రామపంచాయితీల ముందున్న అతి పెద్ద సమస్య బహిరంగ మల విసర్జన. ఎందుకంటే 65 శాతం మంది గ్రామీణ ప్రజలు నేటికీ బహిరంగ మలవిసర్జన అలవాటు కలిగి ఉన్నారు. సురక్షితం కాని పద్ధతిలో గ్రామీణ పరిసర ప్రాంతాలలో మానవ మలాన్ని వదిలి వేయడం జరుగుతుంది. ఆ మానవ మలంలో వ్యాధిని కలిగించే క్రిముల పెద్ద సంఖ్యలో ఉంటాయి. అట్టి సూక్ష్మ క్రిములున్న మలం–

- ❑ గాలి ద్వారా,
- ❑ ఈగల ద్వారా,
- ❑ నీటి ద్వారా,
- ❑ పాదాల ద్వారా,
- ❑ చేతివేళ్ళు ద్వారా,
- ❑ పొలాలు, మోటారు వాహనాలు ద్వారా మనగ్రామంలోకి, మన ఇంటిలోకి, మనం తినే ఆహారంలోకి, మనం త్రాగే నీటిలోనికి ప్రవేశిస్తుంది.

పై వాహకాల ద్వారా ఆహారంలోనికి చేరి, ప్రజల ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. అలాగే మలవిసర్జన తర్వాత సబ్బుతో శుభ్రం చేయని చేతుల ద్వారా కూడా ఈ క్రిములు శరీరంలోకి చేరుతాయి.

### *బహిరంగ మలవిసర్జన ఎందుకు చేస్తున్నారు?*

ఇంటిలో మరుగుదొడ్డి సౌకర్యం లేని కారణం చేతగాని లేదా కట్టిన మరుగుదొడ్డి వాడకపోవడం చేతకాని, ప్రజలు బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. అందుకు ముఖ్య కారణాలు.

- ❑ మానసిక అవరోధాలు
- ❑ సాంప్రదాయ విశ్వాసాలు మరియు మూఢ నమ్మకాలు
- ❑ స్థలము, ధనము, నీరు, అవగాహన సరిపడినంత లేకపోవడం
- ❑ మరుగుదొడ్లు కట్టుకోవడంలో వాస్తులాంటి ఇతర కారణాలను ముఖ్యంగా మనం చూస్తూ ఉంటాం.

### *ఒక గ్రామ మలంలో ఏముంటాయో మీకు తెలుసా?*

1 కోటి వైరస్‌లు

10 లక్షల బ్యాక్టీరియాలు

1000 పరాన్న జీవులు

100 పరాన్న జీవుల గుడ్లు ఉంటాయి

### *ఆహారంలో మలం ఒక విశ్లేషణ*

1200 మంది ప్రజలు కలిగి ఉన్న ఒక గ్రామపంచాయతీలో సగటున ఒకరోజుకు 300 కేజీల మలం విసర్జించబడుతున్నట్లుగా అంచనా వేయబడింది.

**– సిడిపిఏ**



Sthanika_June15BW.indd 5 27/06/15 4:42 PM

# సమాచార హక్కు ఉద్యోగుల బాధ్యత

**ప్రజాస్వామ్యంలో వాక్‌స్వాతంత్ర్యానికి ఎంతో ప్రాధాన్యముంటుంది. దాపరికంలేని పాలన ప్రజాస్వామ్య ప్రధాన లక్షణంగా మారుతున్నది. పారదర్శక పాలన దిశగా పయనిస్తూ సమాచార హక్కు చట్టం-2005ని అమల్లోకి తెచ్చారు. సమాచారం అడిగే వ్యక్తి, సమాచారం ఇచ్చే వ్యక్తి, సమాచార కమిషన్ ఈ చట్టంలో ప్రధాన పాత్రధారులు.**

సమాచారాన్ని ఏ పౌరుడైనా అడగవచ్చు. సెక్షన్ 6(2) ప్రకారం సమాచారాన్ని ఎందుకు అడుగుతున్నారో చెప్పవలసిన అవసరం లేదు. అడిగిన సమాచారాన్ని ఇవ్వటమే పౌర సమాచార అధికారి బాధ్యత. ప్రతి ప్రభుత్వశాఖలో ఒక పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి ఉంటాడు. అతనికి సహాయంగా మరొక అధికారిని సహాయ పౌర సమాచార అధికారి వద్ద ఉండవచ్చు లేక ఉండకపోవచ్చు. అడిగిన సమాచారం మరొక అధికారి లేక విభాగం వద్ద ఉండి ఉండవచ్చు.

సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 7(1) ప్రకారం ఒక నెల రోజుల లోపల అడిగిన సమాచారాన్ని ఇవ్వటం సాధ్యపడుతుంది. ఒకవేళ అతని వద్ద సమాచారం లేకపోతే సమాచారం కలిగి ఉన్న అధికారిని లేక విభాగాన్ని అడగవలసి ఉంటుంది. అడిగిన సమాచారాన్ని 30 రోజుల లోపల ఇవ్వకపోవటానికి దారితీసే కారణాల్లో ఇది ఒక కారణంగా మిగులుతుంది. అడిగిన సమాచారం మరొక అధికారి లేక విభాగం వద్ద ఉన్నప్పుడు వాళ్ళు సమాచారాన్ని ఇచ్చే దాకా వేచి ఉండాలి. అడిగిన సమాచారాన్ని వెతకటంలో కొంత సమయం పట్టవచ్చు. అధికారులు, సిబ్బంది ఎంతో ఓర్పుతో వెతికితేకానీ సమాచారం దొరకదు. ఈ విషయాలను గ్రహించకుండా కొంతమంది వ్యక్తులు అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లో ఇవ్వలేదని సమాచార కమిషన్‌కు ఫిర్యాదు చేయడం సాధారణ చర్యగా మారిపోయింది.

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని న్యాయశాఖలో నేను పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారిగా 2014 జూన్ వరకు పనిచేశాను. దరఖాస్తులను ఏ రోజుకారోజు కింది అధికారులకు పంపిచే వాడిని. నా వద్ద గంట కూడా ఫైలు ఉండదు. ఒక వ్యక్తి 2014 జనవరి నెలలో సమాచారం కొరకు దరఖాస్తు చేశాడు. ఆ వ్యక్తి న్యాయశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేశాడు. వాస్తవానికి అతడు సెక్షన్ 6(1) ప్రకారం పౌర సమాచార అధికారికి మాత్రమే దరఖాస్తు చేయాలి.

చిరునామా తప్పుగా రాసినందువలన నా దగ్గరకు వచ్చేసరికి పదిరోజులు పట్టింది. నా దగ్గరకు దరఖాస్తు రాగానే వెంటనే ఫైలు పెట్టమని ఆదేశిస్తూ కింది అధికారులకు పంపిచాను. వారు రెండు రోజుల సమయం తీసుకొని నాకు ఫైలుని పంపించారు. అడిగిన సమాచారం వేరే విభాగం వద్ద ఉందని వారిని అడగటానికి ఆదేశాలు ఇవ్వమని ఫైల్లో రాశారు. అదే రోజు నేను సంతకంచేసి పంపించాను. సమాచారం కలిగిన విభాగం, అధికారులు రాష్ట్ర విభజన పనిలో నిమగ్నమయ్యారు. అంతేకాకుండా అడిగిన సమాచారం ఆరు సంవత్సరాల కాలం నాటిది. దాన్ని వెతకటానికి కొంత సమయం పడుతుంది.

దీన్ని తెలుసుకోకుండా సదరు వ్యక్తి ఏకంగా సమాచార కమిషనర్‌కు నెల రోజుల లోపల సమాచారం ఇవ్వలేదని గత ఏడాది మార్చి 11న ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు కాపీని న్యాయశాఖకు కూడా పంపితే బాగుండేది. సమాచార కమిషన్ కూడా ఫిర్యాదుని వెంటనే పరిశీలించి న్యాయశాఖ వివరణ కోరి ఉంటే బాగుండేది. మూడు నెలలపాటు పెండింగ్‌లో పెట్టి 2014, జూన్ 26న తీరిగ్గా వివరణ అడగటం విచిత్రంగా ఉన్నది. వాళ్ళు వివరణ అడిగే నాటికి సమాచారాన్ని అడిగిన వ్యక్తికి పంపించాం. దానికి సంబంధించిన కాపీలను కూడా సమాచార కమిషన్‌కు పంపించాము. అయినప్పటికీ సమాచార కమిషన్ మూడు నెలల తర్వాత ఆలస్యం ఎందుకు జరిగిందని నోటీసు ఇచ్చింది.

ప్రస్తుత పౌర సమాచార అధికారి వివరణ ఇచ్చి అఫిడవిట్ దాఖలు చేశారు. అప్పుడు విచారణ జరిపి అఫిడవిట్‌లో మాజీ పౌర సమాచార అధికారి తప్పుచేశాడని పేర్కొన్నారు. ఆ తప్పు చేసింది డీమ్డ్ పబ్లిక్ ఇనఫర్మేషన్ ఆఫీసర్ అని గమనించకుండా నాకు ఈ ఏడాది ఏప్రిల్ 4న షోకాజ్ నోటీసు జారీ చేశారు. సమాచార కమిషన్ ముందు ఏప్రిల్ 25న నేను హాజరయ్యాను. అడిగిన సమాచారానికి సంబంధించిన నోట్ ఫైల్, కరంట్ ఫైలు చూపించి నా వలన ఎక్కడ ఆలస్యం జరిగిందో చూపమని అడిగాను. ఫైళ్లను చూసిన తర్వాత మీ తప్పులేదని డీమ్డ్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లదే తప్పని సర్ది చెప్పారు. డీమ్డ్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ల వద్ద ఫైలు 50 రోజులు ఆగిపోయింది. ఈ విషయాన్ని సమాచార కమిషన్ మొదట్లోనే గమనించి ఉంటే నాకు షోకాజ్ నోటీసు జారీ అయ్యేది కాదు.

నా అనుభవాన్ని చదివిన తర్వాత ఉద్యోగస్తులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో గమనించవచ్చు. సెక్షన్ 20(1) ప్రకారం ఆలస్యమైన ప్రతిరోజుకు రూ.250 పెనాల్టీని విధించే అధికారం సమాచార కమిషన్‌కు ఉందన్న విషయాన్ని పౌర సమాచార అధికారులు, డీమ్డ్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు గుర్తు పెట్టుకోవాలి. ఆ విధంగా జరిగిన ఆలస్యానికి అత్యధికంగా రూ.25 వేల వరకు పెనాల్టీ విధించవచ్చు. అందువలన సమాచార హక్కు చట్టం కింద అడిగే సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా ఇవ్వడానికి ఉద్యోగులు ప్రయత్నించాలి. ఈ చట్టం కింద వచ్చిన దరఖాస్తులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. అడిగిన సమాచారాన్ని నిర్ణీత వ్యవధిలో ఇస్తే ఎటువంటి సమస్యలు రావు. సమాచార కమిషన్ కార్యాలయం చుట్టూ తిరిగే బాధ తప్పుతుంది.

పౌర సమాచార అధికారుల పట్ల సమాచార కమిషనర్లు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. చట్టంలో పేర్కొన్నప్పటికీ కొన్ని సందర్భాలలో అడిగిన సమాచారాన్ని ముప్ఫై రోజుల్లో ఇవ్వలేకపోవచ్చు. ఆలస్యమయినందుకు సహేతుకమైన కారణాలు ఉన్నాయా అన్న అంశాన్ని పరిశీలించాలి. పౌర సమాచార అధికారులు, సమాచార కమిషనర్లు ఓర్పుతో, నేర్పుతో వ్యవహరించాలి. ఇద్దరి మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడితే సమాచార హక్కు చట్టం స్ఫూర్తి దెబ్బ తింటుంది.

సమాచార హక్కు చట్టం కింద అడిగే సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా ఇవ్వడానికి ఉద్యోగులు ప్రయత్నించాలి. ఈ చట్టం కింద వచ్చిన దరఖాస్తులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. పౌర సమాచార అధికారుల పట్ల సమాచార కమిషనర్లు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. చట్టంలో పేర్కొన్నప్పటికీ కొన్ని సందర్భాలలో అడిగిన సమాచారాన్ని ముప్ఫైరోజుల్లో ఇవ్వలేకపోవచ్చు. ఆలస్యమయినందుకు సహేతుక కారణాలు ఉన్నాయా అన్న అంశాన్ని పరిశీలించాలి.

సమాచార హక్కు చట్టాన్ని ప్రవేశపెట్టిన తర్వాత అధికారుల్లో జవాబుదారీతనం పెరిగింది. పారదర్శక ప్రజల అభివృద్ధికి దోహద పడుతుంది. ◆



Sthanika_June15BW.indd 6 27/06/15 4:42 PM

# 'చిన్నా' వేదం తెలంగాణవాదం

**పదమూడు సలాకల లాకప్ గది కిక్కిరిసి ఉన్నది. మూత్రపు వాసన కమ్మేసిన ఆ గది మూల గవులు కొడుతున్నది. జానా బెత్తెడు గదిలో అప్పటికే ఆరుగురం. పైగా మేం బాగా ప్రేమించే విజ్జన్నను ఎదురుగా లాకప్ ఊసలకు నిలువునా నిలబెట్టి కట్టి ఉంచారు. రెండు రోజులుగా విజ్జన్న కంటిమీద కునుకు లేకుండా అట్లాగే నిట్టాడు లాగా నిలబడి ఉన్నాడు. రెప్పమూస్తే, నీళ్లు చల్లే పోలీసు. అది ఆయనకు శిక్ష.**

లోపల ఉన్నవాళ్లలో ఆరుగురికీ అప్పటికే పోలీసు మర్యాదలు జరిగాయి. పెయ్యంతా పచ్చిపుండైన వాళ్ళే. ఎమర్జెన్సీ దినాలు. పోలీసు లాకప్‌లు చిత్రహింసల కొలములైన కాలం. ధాతూ ఫిర్యాదు లేదు. దేశమే జైలు అయిన కాలం. అదిగో అలాంటి లాకప్ గదిలోకి హఠాత్తుగా 'చిన్న'ను తోసి పోలీసులు లాకప్ తాళం పెట్టారు. కొంచెం కుదిమట్రంగా ఉండే, నునుపుగా పసిపిల్లాడిలా కనపడే అప్పటి 'చిన్నా' బాధతో అల్లాడిపోతున్నాడు. పైకి ఏమీ తెలియని దెబ్బ. ఏమయిందన్నాం.

షర్టు విప్పి వీపు చూపిస్తే వెన్నుపైన పెట్రోల్ పోసి కాల్చిన గాయం. ఎర్రగా... కమిలినట్టుగా.. మాంసం కాలి ముద్దయినట్టుగా. అప్పటికే చిత్రహింసల బాధలను పంటి బిగువున భరిస్తున్న ఆ ఆరుగురి కళ్లల్లోంచి చిప్పిల్లిన నీళ్లు. తోటి కామ్రేడ్స్, లాకప్ గది వేదనతో బరువెక్కింది. అందరం తలా ఓ మూలకు జరిగి లాకప్ గది మధ్యలో అతనికి జాగా చూసి, గాలి ఊదుతూ ఊరడించిన ఆ క్షణాలు ఇప్పటికీ సజీవంగా..కళ్ళముందు కదలాడుతున్నట్లు, ఆయన వెన్నుమీద ఇప్పటికీ ఆ రాజ్యహింస ముద్ర అట్లాగే ఉన్నది.

దాదాపు నాలుగు దశాబ్దాల కిందటి మాట. ఆ చిన్న.. ఇవ్వాల్టి చిన్న లక్ష్మణ్‌రావు.. అదే నారదాసు లక్ష్మణ్‌రావు. తెలంగాణ ఉద్యమకారుడు. విశ్లేషకుడు, న్యాయవాది. ఎమ్మెల్సీగా పనిచేసినవాడు. సభలు, సమావేశాలు, పత్రికలు, టీవీ చర్చల్లో కన్పించి, వినిపించి తెలంగాణ ఒక్కటే నినాదంగా బతికినవాడు. బతుకుతున్నవాడు. నారదాసు లక్ష్మణ్‌రావును సీనియర్ కామ్రేడ్స్, అందరూ అంటే పెద్ద (ముప్పాల) లక్ష్మణ్‌రావు, మల్లోజుల కోటేశ్వరరావు, నల్లా ఆదిరెడ్డి, మల్లారాజిరెడ్డి, కొల్లూరి చిరంజీవి, చంద్ర ప్రభాకర్, తాటికొండ సుధాకర్‌రెడ్డి, చందుపట్ల కృష్ణారెడ్డి, భాగ్యనగర్ విజయ్‌కుమార్, పెండ్యాల సంతోష్ కుమార్, శనిగరం వెంకటేశ్వర్లు (సాహు), పోరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మెంతల మన్మథరెడ్డి, ముద్దసాని కనకయ్య, వడ్కాపూర్ జగన్‌మోహన్‌రావు, టి. సంతోష్ కుమార్ (ఎంఎల్‌సీ) ఆనాడు లాకప్ గదిలో ఉన్న వాళ్ళం ఎవరమైనా 'చిన్న' అనే వాళ్ళం.

పెద్ద లక్ష్మణ్‌రావు కూడా ఉన్నందుకు మాత్రమే కాదు, ఆయన పట్టణవాసపు నాజూకుతనంతో చిన్నగా ఉండడమూ ఒక కారణమే. అంతేకాకుండా అజ్ఞాత వాసంలో ఉన్నప్పుడు ఆయన పేరు మారుపేరు 'చిన్నయ్య' నారదాసు ...వర్తమాన వైభవం. ఈ రెండింటి నుంచీ, వారసత్వంగా వచ్చిన సైద్ధాంతిక భావన ప్రపంచాన్ని అర్థం చేసుకుని, సదా ప్రజల పక్షం వహించే నిబద్ధత, పట్టుదల వర్ధమానాన్ని అర్థం చేసుకుని సాగించిన ప్రయాణం నారదాసు లక్ష్మణ్‌రావు నలభై ఏళ్ళ పాటు సాగింది.

నారదాసువి రెండు జీవితాలు. రెండే రెండు. ఒకటి విప్లవం, రెండు తెలంగాణ. దాదాపు పదేళ్ళ తొలి యవ్వనపు ఉద్వేగాలన్నీ విప్లవంతో ముడిపడి ఉన్నవి. ఎమర్జెన్సీకి ముందే కరీంనగర్ జిల్లాలో తూర్పు పవనాలు వీచాయి. పౌరహక్కుల సంఘం శ్రీశ్రీ పర్యటనలు, జమ్మికుంట నుంచి సింగరేణి మందమర్రి, బెల్లంపల్లి దాకా జరిగిన శ్రీశ్రీ సభల్లోనే నారదాసుకు అక్షరం శక్తి తెలుసు. ఆ అక్షరం శక్తి ప్రతిఫలమే 'నిన్నటి స్వప్నం రేపటి లక్ష్యం' అన్న పుస్తకం.

ఆయన రెండో జీవితం తెలంగాణ. అప్పటి విప్లవ రాజకీయాల నుంచి తెలంగాణ ఉద్యమంలోకి వచ్చిన వాళ్ళు, మొదట్లో పెద్దగా తెలంగాణను పట్టించుకోలేదు. కానీ, ఆ తర్వాతి కాలంలో తెలంగాణ ఉద్యమం మాత్రమే అంతర్గత వలస నుంచి విముక్తికి దారి అని, మరో మార్గం లేదన్నంత దాకా మమేకమయ్యింది ఉద్యమంలోకి వచ్చిన మిత్రులందరు కానీ ఆ తర్వాత తెలంగాణ కోసం పూర్తిగా పనిచేశారు. పూర్తి అంకితభావంతో పూర్తి నిబద్ధతతో తెలంగాణ కోసం పోరాడారు. ఇది లక్ష్మణ్‌రావు రెండో జీవితం.

విప్లవ కార్యాచరణల నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆనాటి విద్యార్థి, యువత వర్తమానంలో బతకడానికి చాలా తంటాలు పడాల్సి వచ్చింది. పాతకేసులు. కోర్టుల చుట్టూ తిరగడం, పూర్తి వృత్తి విప్లవ కారులుగా దశాబ్దం పాటు పనిచేసి ఉన్నందున మూలకు పడిన చదువులు, ఆ రాజకీయాలు నేర్పిన విలువలు, కట్టుబాట్లు, ప్రాపంచిక జ్ఞానం ఒకవైపు నిలువనీయక, వర్తమానంలో ఎలా సామాన్యులుగా బతకాలో తెలియని దుస్థితి. మరోవైపు వర్తమానంలో సర్దుబాటు కాలేని స్థితి.

ఈ ద్వైదీభావ సమయాల్లో అప్పటి విద్యార్థి నాయకులు స్వంత వ్యక్తిత్వం కోల్పోకుండా బతకడానికి చాలా తంటాలు పడాల్సి వచ్చింది. ద్రోహులుగా మారకుండా కాపాడిన సైద్ధాంతిక చైతన్యంతో సామాన్యులు గానూ, సామాజిక జీవులుగా బతకాడానికి పోరాడవలసి వచ్చింది. అలాంటి పోరాటంలో ఇలాంటి వాళ్ళందరికీ తెలంగాణ మలి చైతన్యానికి ఆలంబన అయ్యింది. లక్ష్మణ్‌రావు తనను తాను కాపాడుకొని, కొన్ని విలువలతోనైనా బతకాడానికి పోరాడాడు.



Sthanika_June15BW.indd 7 27/06/15 4:43 PM

తెలంగాణ దరిదాపు రెండు దశాబ్దాలపాటు నక్సల్బరీ రాజకీయాల ప్రభావంలో ఉన్నది. చిత్రహింసలు, కనీస భావ ప్రకటనా స్వేచ్ఛ కరువవడం, అత్యయికస్థితి నుంచి అప్రకటిత అత్యయిక స్థితి దాకా దుర్భర పరిస్థితులు, అల్లకల్లోలమైన తెలంగాణలో మనుషులు మాయమవుతున్న స్థితి, నిత్యం ఎన్‌కౌంటర్లు, మందుపాతరలు, రాజ్యహింస, ప్రతిహింసల మధ్య తెలంగాణ తల్లడిల్లింది. మరోవైపు తెలంగాణ కోసం అడపా దడపా జరిగిన ఏ రాజకీయ ప్రయత్నాలూ సఫలం కాలేదు. తెలంగాణ కోసం ఏ పోరాటం తలెత్తినా.. అది రాజకీయ ప్రయోజనాల కోసం జరిగినవిగా ఆంధ్ర నాయకత్వం, మీడియా దుష్ప్రచారం చేసి బదనామ్ చేసింది. ఇలాంటి స్థితిలోనే, పల్లెలు ధ్వంసమై ఆటమాట బందై మరొకవైపు, ఆంధ్రుల వివక్ష, పెత్తనం పరాకాష్టకు చేరిన దుస్థితి. ఎన్టీరామారావు అధికారంలోకి వచ్చిన తర్వాత అంతర్గత వలస స్థిరీకృతమై చివరికి అసెంబ్లీలో తెలంగాణ పదం కూడా నిషేధించిన స్థితి.

ఇది లక్ష్మణ్‌రావు రెండో ఉద్యమ సందర్భ నేపథ్యం. అయితే ఈసారి తెలంగాణ ఉద్యమం తెలంగాణ భావజాలాన్ని పకడ్బందీగా నిర్మించుకున్నది. ఆ భావజాల నిర్మాణంలో ప్రధానమైనది. తెలంగాణ పోరాటం రాజ్యాంగబద్ధమైనదన్నది. ఆర్టికల్-3 ప్రకారం ఈ రాజ్యాంగబద్ధ పోరాటంలో రాజకీయ ప్రక్రియలో భాగంగానే ప్రజాస్వామిక శాంతియుత పోరాటాల ద్వారా మాత్రమే తెలంగాణ వస్తుందన్న స్పృహ. అందుకే ఈ ఉద్యమంలో నారదాసు 2001లో జరిగిన రాజకీయ పరిణామాల్లో అప్పుడు తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ 'తెలంగాణ రాష్ట్ర సమితి'లో పూర్తి భాగస్వామి అయ్యాడు.

తెలంగాణ ఉద్యమం 1996 నుంచీ ప్రకార, భావజాలరంగంగా పనిచేసింది. తెలంగాణ విముక్తి కోసం ప్రత్యేక తెలంగాణ ఏర్పడడం మినహా మరో మార్గం లేదని ఉద్యమ కర్తలు గుర్తించారు. తెలంగాణ సమస్య అంతర్గత వలస సమస్య అని, ఇది వర్గపోరాటం కాదని, ఆంధ్ర నాయకత్వం వల్ల ఈ సమస్య ఏర్పడినందున దానిపై వలస వ్యతిరేక పోరాటంలోకి ఒక క్రమానుగత మార్పిడి జరిగింది. అందువల్లనే 2001లో తెలంగాణ ఉద్యమం కొన్నేళ్ళ అతిపెద్ద ఖాళీ తర్వాత రాజకీయ పోరాటంగా రూపుదిద్దుకున్నది. ఈ రాజకీయ పోరాటానికి కర్త, కర్మ, క్రియ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాత్రమే.

తెలంగాణ ఉద్యమం 'నిన్నటి స్వప్నం' అది ఇవ్వాళ సాకారం అయ్యి, భౌగోళిక తెలంగాణ సిద్ధించింది. కానీ, ఇక బంగారు తెలంగాణ నిర్మితం కావాల్సి ఉన్నది. అది ఉద్యమానికి నాయకత్వం వహించి, తెలంగాణను గెలిపించిన కేసీఆర్ పునర్నిర్మాణానికి కూడా నాయకత్వం వహిస్తాడని నారదాసుకు పూర్తి విశ్వాసం. సంపూర్ణ అవగాహనతో, పరిపూర్ణ జ్ఞానంతో తెలంగాణను అభివృద్ధి చేసి 'రేపటి లక్ష్యం' సాధిస్తాడని లక్ష్మణ్‌రావు ఈ వ్యాసాలు రాశాడు. అట్లాగే ఉద్యమం ఉన్న స్థితిని విశ్లేషించి, కర్తవ్య బోధన చేశాడు.

భవిష్యత్ పైన ఆశలు రగిలించాడు. తెలంగాణ ఉద్యమం ప్రధాన భూమికగా ఇలాంటి రచనలన్నీ ఒక వైపు చరిత్ర గమనాన్ని చిత్రించాయి. మరొకవైపు ఉద్యమ ఆటుపోట్లను, వాస్తవ స్థితిని అంచనా వేశాయి. ఆ స్థితిగతుల నుంచి కర్తవ్య నిర్వహణ కోసం, భవిష్యత్ లక్ష్యాల కోసం దిశానిర్దేశం చేశాయి. నారదాసు లక్ష్మణ్‌రావు వ్యాసాలన్నింటా ఈ లక్షణాలన్నీ ఉన్నాయి. చిరకాల మిత్రుడి ఈ వ్యాసాలకు ముందుమాట రాసే అవకాశం వచ్చినందుకు సంతక్షం. అభిమానంతో మా 'చిన్న' లక్ష్మణ్‌రావు ఈ పుస్తకాన్ని స్వీకరించండి. నారదాసు సామాన్యంగా దేన్నీ నిర్హేతుకంగా స్వీకరించడు. చర్చించి, నిర్ధారించి, వాదించి గెలుస్తాడు. వ్యాసాలనిండా ఇలాంటి వాదనా పటిమ కనబడుతుంది. మా చిన్న లచ్చన్న రచనల్లో అది ప్రత్యేకత.

*– తెలంగాణ ప్రెస్ అకాడమీ*

# గ్రామ చైతన్యం

**నాగాలాండ్‌లోని గరిఫెమ గ్రామం మన దేశంలోని మొట్టమొదటి పొగాకు రహిత గ్రామంగా తీసుకున్న ఒక నిర్ణయం ప్రకారం, గ్రామంలో ఎవరైనా పొగాకును గానీ, పొగాకు ఉత్పత్తులను గానీ అమ్మినా, సరఫరా చేసిన లేదా మద్యం తాగి గ్రామశాంతికి భంగం కలిగించినా వెయ్యిరూపాయల జరిమానా విధిస్తారు. అదేవిధంగా బీడి, పాన్, వక్కపొడి లేదా పొగలేని పోగాకును బహిరంగంగా వినియోగిస్తే రూ. 500లు జరిమానా విధిస్తారు.**

ఇదిలా ఉంటే మధ్యప్రదేశ్‌లోని హర్దాజిల్లా భున్సాస్ గ్రామ ప్రజలు మరొక సంచలన తీర్మానాన్ని చేశారు. అదేమిటంటే గ్రామంలో ఎవ్వరైనా బహిరంగ మలవిసర్జన చేస్తే ప్రభుత్వం అందచేస్తోన్న వివిధ సేవలు రాయితీలను ఆపేస్తారు. అదనంగా వందరూపాయల జరిమానా కూడా ఉంటుంది.

గ్రామ పంచాయితీ కార్యదర్శి మనీష్ వ్యాస్ మే 31న ఈ మేరకు గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలియచేశారు. తీర్మానం అమలును పర్యవేక్షించడానికి ఒక నిఘా సంఘాన్ని కూడా ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు.

గ్రామంలో ఉన్న జనాభాకు 323 ఇళ్ళు ఉన్నాయని, దీనిలో 273 ఇళ్ళలో ఇంతకు ముందే మరుగుదొడ్లను ఉన్నాయనీ, మిగతా వారికి 'మలయుద్ధ' పథకం క్రింద మరుగుదొడ్లను నిర్మించారని వ్యాస్ తెలియజేశారు. జిల్లాను సంపూర్ణంగా ఈ అమర్యాదకరమైన అలవాటు నుండి విముక్తి చేయడానికి మలయుద్ధ పథకాన్ని ప్రారంభించినట్లు జిల్లా పంచాయితీ అధికారి గణేశ్ శంకర్‌మిశ్రా తెలియజేశారు.

*– జిఓఇ*



Sthanika_June15BW.indd 8 27/06/15 4:43 PM

# జయజయహే... వడ్డేపల్లి

**సినిమా పాట రాయాలంటే కొంత సాహిత్యాభిరుచి ఉంటే చాలు అనుకునే రోజులివి. కానీ, గతంలో సినిమా పాటకి కూడా పాండిత్యమూ, వ్యాకరణమూ, అన్నింటికి మించి భావ ప్రకటణకు అవసరమైన భాషపైన సాధికారమూ ఉండేది.**

తెలుగు సినిమా పాటలను తొలితరంలో పింగళి, సీనియర్ సముద్రాల, సదాశివబ్రహ్మం వంటి ప్రముఖులు రాణిస్తే.. సముద్రాల, సదాశివబ్రహ్మం వంటి ప్రముఖులు రాణిస్తే.. రెండో తరంలో ఆరుద్ర, దాశరథి, శ్రీశ్రీ, సినారె వంటి మహాకవులు సినిమా పాటకు పట్టం కట్టారు. ఆ తర్వాత వచ్చిన వారిలో వేటూరి ప్రసిద్ధులు. ఆ సమయంలోనే.. అంటే మూడోతరంలో వచ్చిన గేయ రచయితల్లో డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ ఒకరు.

## సాహిత్యాభిరుచి...

భావాన్ని పాట చట్రంలో బిగించడం బాగా తెలిసినవాడు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ.. సి. నారాయణరెడ్డి స్ఫూర్తితో నాలుగు దశాబ్దాలకు పూర్వమే గేయ రచన చేశారు. బాలసుబ్రహ్మణ్యం మొదలుకుని.. సుశీల వంటివారు ఆయన రాసిన పాటలు పాడినవారే. పాటలు ప్రేక్షకుల మదిని దోచేలా ఉండాలనేది వడ్డేపల్లి కృష్ణ తపన. ఎన్నో సినిమా పాటలు రాసిన వడ్డేపల్లి ప్రస్థానం వెనుక నిరంతరం కృషి దాగి ఉంది.



స్వస్థలం కరీంనగర్ జిల్లా సిరిసిల్ల. మధ్య తరగతి కుటుంబం. తల్లిదండ్రులు లక్ష్మమ్మ, లింగయ్య. చేనేతపై జీవనాధారం. చిన్నప్పటి నుంచే వడ్డేపల్లి కృష్ణకు సాహిత్యాభిరుచి ఎక్కువ. తెలుగు మాస్టార్ చెప్పిన పద్యాలను ఎంతో ఆసక్తిగా వినేవాడు.. పాడేవాడు. ఇలా పద్యాలు, సాహిత్యం, చందస్సుపై పట్టు సాధించాడు.

1970 నుంచే రేడియోలో సినారె పాటలు ఎక్కువగా వినేవారు. ఆ పాటలు విని సినారెకు ఉత్తరాలు రాసేవాడు. దానికి బదులుగా సినారె నుంచి ఉత్తరాలు తిరిగి రావడంతో వడ్డేపల్లికి సాహిత్యం ఆసక్తి పెంచుకున్నాడు. 1969లో స్రవంతి, కృష్ణ వంటి పత్రికల్లో పద్యాలు, గేయాలతో పాటు కవికల్యాణం, గడ్డిపువ్వు, గాంధీ, మూడుపూలు, ఆరుకాయలు, సంక్రాంతి లక్ష్మి' అనే కథలు రాశారు.

1971లో భారత్‌పాక్ యుద్ధం జరిగినపుడు దేశప్రేమను చాటుతూ.. కన్నారా 'నీదేశం.. వినరా నీ సందేశం' అనే పాట రాసి ఎంతోమంది దృష్టిని ఆకర్షించాడు.

## పాటల ప్రస్థానం..

సాహిత్యం, పద్యాలపై మంచి పట్టు ఉండడంతో కృష్ణ సినిమాలపై దృష్టి సారించారు. మొదటి ప్రయత్నంలోనే అక్కినేని నాగేశ్వర్‌రావు నటించిన 'పిల్ల జమీందార్' సినిమాలో 'నీచూపులోన.. విరజాజివాన' డ్యూయెట్ పాట రాసి సినిమా పరిశ్రమ దృష్టిని ఆకర్షించారు. ఆ తర్వాత అలనాటి అగ్రతార భానుమతి నటించిన 'అమృత కలశం'లో సిగ్గాయే.. సిగ్గాయేలా.. స్వామి.. బుగ్గంత. ఎరుపాయేలా.. అనే పాటతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచాడు.

ఆ సమయంలోనే మహాకవులైన దాశరథి, సినారెల అభిమానం చూరగొన్నాడు వడ్డేపల్లి. సీనియర్ నిర్మాత రాఘవ సినిమా (యుగకర్తలు)కు 'తాగినోడి మాట.. తందనాల వేదమట. న్యాయమున్నా.. ధర్మమున్నా.. నరకమున్నా.. బతుకు బాట' అనే పాట రాశాడు. ఆ తర్వాత వడ్డేపల్లి కృష్ణ ప్రతిభను గుర్తించిన భారీ చిత్రాల నిర్మాత ఏ.ఎం.రత్నం 'పెద్దరికం' సినిమాలో హీరోయిన్ పేరు జానకి కావడంతో పేరు మీద 'ముద్దుల జానకీ.. పెళ్లికీ.. మబ్బుల పల్లకీ తేవలనే, ఆశల రెక్కల హంసలు పల్లకీ మోసుకుపోవాలనే' సందర్భానుసారంగా పెళ్లి పాట రాశాడు.

1992లో బాలకృష్ణ నటించిన హిట్‌మూవీ భైరవద్వీపంలో 'అంభా.. శాంభవి' అనే పాటతో తెలుగు సినిమా ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. ఆకాశ్ నటించిన 'పిలిస్తే పలుకుతా' సినిమాకు 'సమత మమతల సాకారం.. పిలిచిన పలికే ఓంకారం' అనే పాట రాసి సాయి భక్తులను ఆకట్టుకున్నారు. తెలుగు సినిమాపై ఆసక్తితో ఓ సినిమాను డైరెక్ట్ కూడా చేశారు. సాయికుమార్ హీరోగా 'ఎక్కడికెళ్తుందో మనస్సు (క్యాప్షన్–ప్రేమకే తెలుసు) అనే సినిమాకు దర్శకత్వం వహించారు కృష్ణ. ఆ సమయంలో థియేటర్స్ దొరక్కపోవడంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గర కాలేకపోయింది. అంతరించిపోతున్న గోవులపై 'గోభాగ్యం' అనే డాక్యుమెంటరీ తీసి ఇంటర్నేషనల్ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్‌లో అవార్డులు అందుకున్నారు.

## బుల్లితెరపై సైతం...

వెండితెర మీదే కాకుండా బుల్లితెరపై ఆయన ముద్రవేశారు. 'భక్త కవి పోతన, భారతీయ సంస్కృతీ శిఖరం డైరెక్ట్ చేసి బుల్లితెర ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'కరీంనగర్ క్షేత్రాలు' ఆడియో సీడీ తీసుకో... సేవలను గుర్తించిన ఆలయ కమిటీ ప్రవ.... చేతుల మీదుగా 'గేయకిరిటీ' బిరుదు అంద...లకు సంగీత నృత్యరూపకాలు అందించడ.....నప్రజ్ఞ' బిరుదులతో సత్కరించాయి.

## లలిత గీతాలపై పరిశోధన

వడ్డేపల్లి కృష్ణ లలితగీతం, లక్షణం, నిర్వచనం గీతాలపై మొట్టమొదటి సారిగా ప్రామాణిక. 1995 సెప్టెంబర్‌లో ఆయన లలిత గీతాలు ఆలిండియా రేడియోలో ప్రజాదరణ పొందాయి. తెలంగాణపై అభిలాషతో భాష, యాసతో ఆయన 'వెలుగొచ్చింది' నాటకాన్ని రచించి మొదటి అవార్డు అందుకుంది. వ్యాఖ్యాతగా, నంది అవార్డ్స్ కమిటీ నేషనల్ చిల్డ్రన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ మెంబరుగా, పాటల కార్యక్రమానికి జడ్జిగా.. ఇలా పేరొందారు.

తెలంగాణ గడ్డ, భాష, యాస అన్నా వడ్డేపల్లికి చాలా ఇష్టం. అరవై ఏళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని గంటలో 'జయహే తెలంగాణ' సంగీత నృత్యరూపకం రచించారు. కొమరంభీం, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, దయాకర్ వంటి ఉద్యమకారుల జీవితాలను కళ్లకు కట్టినట్లు కల్పన చేశారు. రవీంద్రభారతీలో ప్రదర్శించిన నాటకాన్ని తిలకించిన స్పీకర్ మధుసూదనాచారి, చైర్మన్ స్వామిగౌడ్, ప్రభుత్వ సలహాదారు శ్రీ రమణాచారి వడ్డేపల్లి కృష్ణను మెచ్చుకున్నారు. ఈ నృత్యం రాష్ట్రం అంతటా ప్రదర్శించేందుకు ప్రోత్సాహం ఇచ్చారు. ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని జూన్ 3న కరీంనగర్, 4న వరంగల్‌లో ప్రదర్శించారు. ◆



Sthanika_June15BW.indd 9 27/06/15 4:43 PM

**రాష్ట్ర విభజన చట్టం 2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ తెగల ఆర్థిక సహకార సంస్థ లిమిటెడ్ (ట్రైకార్) సంస్థ రెండు సంస్థలుగా విభజించడం జరిగింది. దానిలో తెలంగాణా రాష్ట్రం కోసం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ తెగల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ (ట్రైకార్)గా విభజించబడింది.**

### జిల్లాస్థాయి పాలనా విభాగం

ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన తెగల సంస్థ విధుల నిర్వహణ బాధ్యతలను ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏలు చేపడుతున్నారు, మిగతా జిల్లాలో అనగా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లా మినహా ఇతర జిల్లాల్లో గిరిజన సంక్షేమ అధికారులు ట్రైకార్ పథకాల అమలు పర్యవేక్షిస్తున్నారు.

మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో జిల్లా కలెక్టర్ ఛైర్మన్ అధ్యక్షతన ఏర్పడిన జిల్లాస్థాయి కమిటీల్లో సభ్యత్వం కలిగి ఉన్న (ఎంఎడిఏ) ప్రాజెక్టు అధికారులు ట్రైకార్ పథకాల అమలు సీనియర్ సహాయకులు/ సీనియర్ ఇన్స్పెక్టర్‌ల సహాయంతో పర్యవేక్షిస్తున్నారు.

నిర్వహించుకుంటున్నారు తప్ప నూతన ఉపాధి అవకాశాలను కల్పించే అభివృద్ధి కార్యక్రమాలను ఉపయోగించుకోవడానికి సుముఖంగా ఉండరు. గిరిజన తెగలు ఎక్కువగా వ్యవసాయ, దట్టమైన అడవుల నుండి లభ్యమయ్యే అటవీ ఉత్పత్తులపైన ఆధారపడి జీవిస్తున్నారు. గిరిజన తెగలు ఎక్కువగా రాష్ట్రంలోని కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో ఒకేచోట వేరు వేరు గుంపులుగా వారి జీవనం సాగిస్తున్నారు.

గిరిజన తెగల సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మరియు వారు నివసించే ప్రాంతాల దృష్ట్యా వీరిని క్రింది గ్రూపులుగా ట్రైకార్ వారు విభజించారు..

- ఎక్కువ గిరిజన కుటుంబాలు నివసించే ప్రాంతాలు (ట్రైబల్ సబ్ ప్లాన్ ఏరియా 3 ఐ.టి.డి.ఎ.లు)
- ట్రైబల్ సబ్ ప్లాన్ ఏరియా బయట నివసించేవారు అనగా కొన్ని గిరిజన కుటుంబాలు అవి 41 (ఎంఎడిఏ) ప్రాంతాలు మరియు 17 క్లస్టర్లు.
- (4) ఆదిమ గిరిజన తెగలు

గిరిజన తెగల గ్రూపులు ప్రాంతీయ ప్రత్యేకతను బట్టి మరియు గ్రూపు ప్రత్యేక ఆర్థిక విధానాలను బట్టి ప్రాంతేయ అవసరాలు/ కోరికలు ప్రకారం

# తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ తెగల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ (ట్రైకార్) ఏర్పాటు

### మూలధనం వాటా

అధికృత మూలధన వాటా రూ. 50.00 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం మూల ధన వాటా రూ. 52,10 లక్షలు మరియు రూ. 24.21 లక్షలు సభ్యుల వాటా.

### లక్ష్యాలు/ ఉద్దేశ్యాలు

నిరుపేద గిరిజనతెగల లబ్ధిదారులకు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టటానికి కావలసిన నిధులు వివిధ సంస్థల ద్వారా సమకూర్చి వాటి ఏర్పాటుకు, ప్రోత్సాహానికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహకారం అందించడం అనే ఉద్దేశంతో పనిచేస్తుంది.

గిరిజన తెగల లబ్ధిదారులకోసం నిర్వహించే ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాల కోసం ట్రైకార్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడి అందించడంతో పాటు వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ నుండి, సహకార సంస్థ ద్వారా పేదరికాన్ని నిర్మూలించే రూపంలో ఆర్థిక వనరులను సమకూర్చుకోవటం సంస్థ ఉద్దేశం.

### ముఖ్య ఉద్దేశ్యాలు

- నిరుపేద (బిపిఎల్) గిరిజన తెగల ఆర్థికాభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించడం.
- స్వయం ఉపాధి కోసం నైపుణ్యం పెంచడానికి శిక్షణ అందించడం.
- గిరిజన మహిళా సంఘాల సాధికారత కోసం పనిచేయడం.

### అమలు విధానం

గిరిజన తెగల కుటుంబాలు ఎక్కువగా వారి సాంప్రదాయ వృత్తుల వారి సమస్యల పరిష్కారానికి వేర్వేరు కార్యక్రమాల అమలుకు ప్రణాళికలను ట్రైకారు రూపొందించడం జరిగింది.

• రవాణా రంగం • భూమి కొనుగోలు పథకం • వ్యవసాయ రంగం • పండ్ల తోటల పెంపకం • పాడి పరిశ్రమ • పరిశ్రమల మరియు సేవల రంపాల

### లక్ష్యం

నిరుపేద గిరిజనుల కోసం వ్యవసాయం, పండ్లతోటల పెంపకం, చేపల పెంపకం, చిన్ని నీటిపారుదల, చిన్న తరహా వ్యాపారాల నిర్వహణ మొదలైన వివిధరకాల ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు ఆర్థిక చేయూత అందించడం జరుగుతుంది. కుటుంబ సంవత్సర ఆదాయం గ్రామీణప్రాంతాల్లో సంవత్సరానికి రూ. 60,000 పట్టణ ప్రాంతాల్లో ఆదాయం రూ. 75,000 పరిమితిలో 33% మహిళ లబ్దిదారులు, 3% వికలాంగులైన గిరిజనుల కోసం రూపొందించబడినది.

### 2014-15 ఆక్షన్ ప్లాన్

2014-15 ఆర్థిక సంవత్సరం ట్రైకార్ ఆక్షన్ ప్లాన్ ద్వారా 25, 765 మంది గిరిజన లబ్ధిదారులకు రూ. 240.66 కోట్లతో ఆర్థిక సహాయం అందించటానికి జి.వో. ఆర్‌టి. నెం. 47, 22.01.2015 ద్వారా ప్రణాళికలు రూపొందించడం జరిగింది, అందులో రూ.103.15 కోట్ల సబ్సిడి మరియు రూ.137.51 కోట్లు బ్యాంకు రుణంతో ఆర్థిక సహాయం అందించాలని ఉద్దేశించనైనది. ప్రాజెక్టు అధికారులకు మరియు జిల్లా గిరిజన సంక్షేమ అధికారులకు లబ్ధిదారుల ఎంపిక కొరకు నిబంధనలతో కూడిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ట్రైకార్ తెలంగాణలోని గిరిజనుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఆశిద్దాం. ◆



Sthanika_June15BW.indd 10 27/06/15 4:43 PM

# మా ఊరి బస్సు

ఆ బస్సు మా ఊళ్లె కెల్లి
పచ్చని పల్లె అనురాగాలను మోసుకస్తంది
తన్మయత్వపు ఊరు గాలి సోకి బయిలెల్లింది
ఊరి దూలినీ తీసికొస్తంది
కిటికీల్లోంచి కనపడుతున్న తలకాయలన్నీ
కిలకిలా నవ్వుల ఎరుకున్న మొకాలు
సంచులు సందుగలతో దిగేవాల్లంతా
మా వాడల కలెతిరిగిన సోపతి గాల్లే
వాల్లంతా ఎల్లప్పుడూ
మా ఇంటికి రావాల్సిన సుట్టాలు
బస్సుమీద పేరు చూసినప్పుడల్లా
మా ఊరే కండ్లండ్ల చక్కని మెరుస్తంది
పచ్చని కొబ్బరాకులు కట్టుకొని
కొత్తగ బస్సొచ్చినన్నాటి ఆనందం
ఊరికి దూరమైన నాకు
ఆ బస్సు కనపడ్డప్పుడల్లా సంబురం
ఎనుకటి ఎక్కువ తక్కువ అంతరాలు
బస్సొచ్చిం తర్వాత అంతరాల సమాంతరం
బస్సుల కూకుంటే రచ్చబండ మీద ఉన్నట్టే
ఇంటింటి ముచ్చట్లన్నీ ఇమరస
పట్నంల పల్లె యాదికస్తే
బస్టాండ్‌కు పోయి తిరిగి తిరిగి రావాలె
మా బస్సు వస్తూవస్తూ
ఎన్ని మంచి వార్తలు తెస్తదో!
చెరువు నిండి మత్తడి దునుకుతంది
వరినాట్లు అయిపోయినయి,
పొలం పారుతుంది
భూమక్క బిడ్డ లగ్గం దొరింపు అయ్యింది.
ఏనెకింది బాయిల నీళ్ళు పడ్డయి
మనూరికి నీళ్ల కాలువ వస్తందట
కొత్తకొత్త మతలావులన్నీ
బస్సు దిగినోల్లే ఎల్లడిస్తరు
డ్రైవర్ రఘుపతి రాంగా రాంగా
మా అమ్మ పంపిన
మక్క కంకుల పల్లికాయ ముల్లె తొక్కుసీసా
బియ్యం సంచీ ఎన్నెన్ని తెస్తడో
ఎంతెంత మురిపెం కడుపు నింపుతడో..
బస్సు పల్లెకు పట్నంను కలిపే దారపు కండె
బస్సు సకల జనుల ఇల్లు వాకిలి
పల్లె బస్సు ప్రయాణం అంటేనే
చెట్టుగుట్టలు పిట్టలు చూసి పరవశించుడు
బస్సు ప్రయాణం
ఒకానొక సామూహిక ఏకాంత చైతన్యం
◆

# చెరువు

నగరం నడిబొడ్డున
గొలుసుకట్టు వ్యధల
కన్నీటి కాసారం
ఒంటరి చెరువు
అభయమిస్తున్న
బుద్ధుని రంగుల దరహాసాన్ని
ఒంపుకోలేనీ ఒంచిత,
నిరంతర పహారాలో
స్వేచ్ఛను కలగంటున్న ఖైదీ
నీ సమస్త నిమజ్జన వేడుకల్లో,
చావు, పుట్టుకల శ్రాద్ధాతో
పూటగడుపుకుంటూ
ప్లాస్టర్ నవ్వుతో
వీధివీధి నాయకుల ముందు
ఒయ్యారాలు పోయే బిచ్చగత్తె
నీవు విసిరేసిన ఖాళీ సీసాలను
పడేసిన ప్లాస్టిక్ ఫుడ్‌ను
కడుపున దాచిన
అకాల గర్భం
ముసలమ్మ మరణంలో
ప్రాణం పోసుకున్న అనాథ శిశువు,
బతుకమ్మను బలిపెట్టే
అధికార రాజకీయాల్లో
ఉన్మత్త పురుష క్రీడల్లో
మాయమైపోతున్న
తంగేడు వనం
ఆచారాల సంకెళ్లలో
ఆవలి తీరాలను వెతుక్కునే
పుత్తడి బొమ్మల కలువ కన్నులను
గుర్రపు డెక్కలకు అప్పగిస్తున్న
అమాయక తల్లి
స్నేహితుడా
ఒండ్రంటే ఒట్టి మట్టికాదు
ఒడిసిపట్టుకున్న నా పురాగాథల
గాయాల సారం
చెరువంటే పారే యేరు కాదు
పేరుకుపోతున్న నీ మకిలిని
ఊడ్చిపారేసేటందుకు
ఆమె నిశ్చల జల స్థితప్రజ్ఞ
అన్నిటిని గుండెల్లో
ఒడిసి పట్టుకునే
బడబానలం
◆



Sthanika_June15BW.indd 11 27/06/15 4:43 PM



# హెచ్.ఐ.వి. సోకితే ఎలా

**చాలామందికి హెచ్.ఐ.వి, ఎయిడ్స్ గురించి సరైన అవగాహన లేదు. రెండూ వేరువేరు. హెచ్-హ్యూమన్, ఐ-ఇమ్యూనోడిఫిషియెన్సీ, వి-వైరస్. వైరస్‌లలో ఎయిడ్స్ వైరస్ ప్రత్యేకతేవేరు. దీన్నే ఎయిడ్స్ వైరస్, రెట్రోవైరస్ అని అంటారు.**

ఈ వైరస్ వ్యక్తిలో ప్రవేశించిన తర్వాత సంవత్సరాలపాటు శరీరంలో గుప్తంగా ఉంటుంది. దీనివల్ల ఎటువంటి వ్యాధి లక్షణాలు కన్పించవు. కాని వీరి నుంచి ఇతరులకు వైరస్ వ్యాపించే ప్రమాదముంది. వీరినే 'కారియర్స్' అంటారు.

హెచ్.ఐ.వి వైరస్‌కు పునరుత్పత్తి చెందే అవకాశం వుంది. కొత్తగా ఉత్పత్తి అయ్యే క్రిములు కొత్త తరహా వైరస్‌లుగా రూపొందుతుండడంతో వైరస్ రక్షణ వ్యవస్థ అదుపు తప్పిపోతుంది. ఎయిడ్స్ వైరస్ మెదడుకణాలపై దెబ్బకొడుతుంది. ఎయిడ్స్ వైరస్ కణాలు రోగి శరీర కణాలతో కలిసిపోయి వృద్ధి చెందుతాయి. ఇది దేహరక్షణ వ్యవస్థ ప్రభావానికి లొంగకుండా విజృంభించే చర్య. హెచ్.ఐ.విని వ్యాధి నిరోధకశక్తి దెబ్బతీసే వైరస్ అని అంటారు.

**వ్యాప్తి :** అసహజ, సురక్షితంగాకాని లైంగిక సంపర్కం. ఎక్కువమందితో లైంగిక సంపర్కం కల్గి వుండడం. హెచ్.ఐ.వి సంక్రమించిన రోగి రక్తం, రక్తపదార్థాలు, సిరంజ్‌లు, కలుషితమైన సూదులు, హెచ్.ఐ.వి. ఉన్న తల్లి నుండి బిడ్డకు వ్యాప్తిస్తుంది.

**ఎయిడ్స్:** దీన్నే అక్వైర్డ్ ఇమ్యూన్ డిఫిషియెన్సీ సిండ్రోమ్ అంటారు. ఎయిడ్స్ ఒక ప్రత్యేకమైన వ్యాధి కాదు. ఇది వ్యాధి నిరోధక శక్తి దెబ్బతిన్న రోగుల్లో వ్యక్తమయ్యే కొన్ని లక్షణాలు మాత్రమే. దీన్ని 'ఎయిడ్స్ సిండ్రోమ్' అంటారు. మొదట ఈ ఎయిడ్స్‌ని 1981లో అమెరికాలోని న్యూయార్క్, కాలిఫోర్నియాలో గుర్తించారు. ఎయిడ్స్ రోగి లక్షణాలు శరీర అవయవాలు ఏ మేరకు దెబ్బతిన్నవనే దానిపై ఆధారపడి ఉంటాయి.


**విండో పీరియడ్ :** హెచ్.ఐ.వి సంక్రమించిన తర్వాత హెచ్.ఐ.వి పరీక్షలో ఆంటిబాడీస్ వుండే పాజిటివ్ అని తెలియడానికి (సగటున 3 నెలలు) 6 వారాల నుండి 6 నెలల సమయం పడుతుంది. ఈ సమయంలో ఆంటిబాడీస్ పరీక్షలో నెగెటివ్ అయినప్పటికి ఇతరులకు వ్యాధి సంక్రమణ చేయగలదు. ఈ సమయంలో ఈ వ్యక్తి పాజిటివ్ అని తెలియదు. కావున 3 నెలల తర్వాత మళ్లీ పరీక్ష చేయాల్సి ఉంటుంది. దీన్నే విండో పీరియడ్ అంటారు. ఈ వ్యక్తుల్ని ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్‌కు (ఐసిటిసి)కు వెళ్లమని చెప్పాలి.

**లక్షణాలు లేని దశ :** దీనినే కారియర్స్ అంటారు. హెచ్.ఐ.వి వేగంగా నిగూఢంగా వ్యాపిస్తుంది. పైకి వ్యక్తి ఆరోగ్యంగా కన్పించినప్పటికి హెచ్.ఐ.వి సంక్రమణ కల్గి వుంటాడు.

**ప్రీ ఎయిడ్స్ దశ :** లింఫ్ గ్రంధుల వాపుతో వ్యాధి లక్షణాలు ఆరంభమవుతాయి. లింఫ్ నోడ్స్ 3-4 నెలలుండి శరీరమంతా గ్రంధుల వాపు ఉంటుంది. మామూలుగా తింటున్నా బరువు కోల్పోతారు. జ్వరం, అలసట, అస్వస్థత, తెల్లకణాల్లో సిడి 4 లింపోసైట్స్ కౌంట్ తగ్గిపోతుంది. శరీరం వైరస్‌తో పోరాడేశక్తిని కోల్పోతుంది.

***ఎయిడ్స్ లక్షణాలు :*** హెచ్.ఐ.వి. వ్యాపించిన వ్యక్తిలో 2 నుండి 20 సంవత్సరాల వరకు ఎయిడ్స్ వ్యాధి వచ్చే అవకాశాలున్నాయి. బరువు తగ్గిపోవడం, నెలరోజులపాటు తగ్గకుండా విరేచనాలు, జ్వరం, విడవకుండా దగ్గు, దురదపెట్టే చర్మవ్యాధి, హెర్పిస్ జోస్టర్, హెర్పిస్ సింప్లెక్స్, నోటిపూత, లింఫ్ గ్రంధుల వాపు ఉంటుంది.

◆




మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్ (మెర్స్) ఇది ఒక వైరస్, ఈ వైరస్ మొదటిసారిగా 2012 సంవత్సరంలో అరేబియన్ ద్వీపకల్పంలో ఉద్భవించింది. ఇది ఎక్కువుగా సౌది అరేబియా దేశంలో వ్యాపించి వుంది. దీనితోపాటు అనేక అరబ్ దేశాలలో కూడా వున్నట్లు సమాచారం. ఈ వ్యాధి సోకిన వ్యక్తికి జలుబు, దగ్గు, జ్వరం, శ్వాస ఆడకపోవడం, శ్వాసకోశ వ్యాధికి సంబంధించి అనేక సమస్యలతో సతమతమౌతాడు. మెర్స్ వ్యాధి సోకితే దానికి మందుల్లేవు కేవలం ముందు జాగ్రత్తలే.

ఈ వ్యాధి సోకడం వల్ల శ్వాసకోసం పూర్తిగా దెబ్బతింటోంది. అవయువ వైఫల్యాలు జరుగుతాయి, మూత్రపిండాలు పాడౌతాయి, రోగనిరోధక శక్తి బలహీనమౌతుంది. ముసలివారు, మధుమేహం, క్యాన్సర్ మరియు దీర్ఘకాలిక ఊపిరితిత్తులు వంటి వ్యాధులు ఉన్నవారికి ఈ వ్యాధి సోకితే అతి ప్రమాదకరము.

ఈ వ్యాధి నుండి రక్షించుకోవడానికి, మంచి ఆరోగ్యం పొందడానికి పరిశుభ్రమైన అలవాట్లను పాటించాలి. ఈ విధంగా తన చుట్టూ ఉండే పరిసరాలు శుభ్రంగా ఉంచుకోగలిగితే ఈ వ్యాధి బారి నుండి తప్పించుకునే అవకాశం ఎక్కువ. దీనికి తోడు ఈ వ్యాధి సోకకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ వ్యాధి సోకితే ప్రస్తుతం దీనికి ఏ విధమైన మందు లేదు కాబట్టి నివారణ ఒక్కటే మార్గం కనుక తగు జాగ్రత్తలు తీసుకోవల్సి వుంటుంది. దానితో మొదటిగా అరబ్బు దేశాల నుండి వచ్చి వ్యక్తులతో తగు జాగ్రత్తలు వహించాలి. ఆహార అలవాటులను మార్చుకోవాలి ఈ వ్యాధి లక్షణాలు కనబడగానే వైద్యులను సంప్రదించడం మంచిది.

ఎప్పటికప్పుడు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి, బయటకు వెళ్ళినప్పుడు ముక్కుకి గుడ్డకట్టుకోవడం, చేతులు శుభ్రం చేసుకోకుండా, ముక్కు, నోరు ముఖం వంటివి ముట్టుకోకుండా ఉండటం, జబ్బుపడిన వ్యక్తులు ఉపయోగించిన వస్తువులు ఉపయోగించకుండా ఉండడం. ఇలా అనేక జాగ్రత్తలు ద్వారా ఈ వ్యాధి సోకకుండా చూసుకోవచ్చు.

◆



Sthanika_June15BW.indd 12 27/06/15 4:43 PM

# విరివిరిగా చెట్లు పెంచుదాం – తెలంగాణను హరితహారంగా చేద్దాం

**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం తెలంగాణకు హరితహారం. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రతి సంవత్సరం 40 లక్షల మొక్కలకు 3 సంవత్సరాలపాటు 2015 వర్షాకాలం నుండి నాటించి 33% అడవులను పెంపొందించి రాష్ట్రాన్ని హరితమయం చేయాలనే లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు 2014-15 సంవత్సరంలో సుమారు 40 కోట్ల మొక్కలు ఉపాధిహామీ నిధులతో పెంచటానికి ఏర్పాటు చేశాయి.**

తెలంగాణకు హరితహారం సాధించటానికి గ్రామీణాభివృద్ధి శాఖ ఈ సంవత్సరం సుమారు 10.91 కోట్ల మొక్కలను జిల్లా నీటి యాజమాన్య సంస్థలు (డ్వామా) రైతుల ద్వారా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో పెంచుచున్నది. ఈ మొక్కలను 1. ఎస్.సి., ఎస్.టి., సన్న, చిన్నకారు రైతులు. 2. ఇతర రైతులు. 3. పండ్లతోటల రైతులు. 4. ప్రభుత్వ సంస్థలు మొదలైన వారి భూములలో నాటించి మరియు లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా లభించే లాభాలను ఈ క్రింది విధంగా తెలియజేయటమైనది.

- **గట్లమీద చెట్ల పెంపకం :** ఎస్.సి., ఎస్.టి., చిన్న, సన్నకారు రైతులు పొలం గట్ల వెంట నాటుట: బండ్‌ప్లాంటింగ్‌కు ఎస్.సి., ఎస్.టి., చిన్న, సన్నకారు, రైతులు మాత్రమే లబ్ధిదారులుగా అర్హులు. ప్రతి లబ్ధిదారునికి 600 టేకు/ఎర్రచందనం మొక్కల వరకు ఇవ్వబడును. ఇట్టి మొక్కలకు రవాణా, నాటటానికి అయ్యే ఖర్చులతోపాటు ప్రతినెలా బ్రతికిన మొక్క ఒకటికి రూ. 5 లు చొప్పున రెండు సంవత్సరాలకు లబ్ధిదారునికి నిర్వహణ, రక్షణ ఖర్చులకు చెల్లించబడును.

*ప్రతి జిల్లాలో హరితహారానికి సంబంధించిన విషయాలను చూసుకోడానికి ఎంజివిఏలు ఉంటారు. వారి పేర్లు, ఫోన్ నెంబర్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి.*

| ఎంజివిఏ పేరు | ఫోన్ | హెచ్‌క్యూఆర్ఎస్ లేదా ఎంజివిఏ |
|---|---|---|
| శ్రీ వెంకటరాముడు | 9985359456 | మహబూబ్‌నగర్ |
| శ్రీ బి. నాగ్‌నాథ్ | 9491114797 | ఆదిలాబాద్ |
| శ్రీ లాయర్ అలి | 7095512265 | హైదరాబాద్ |
| శ్రీ టి. సుధాకర్‌రెడ్డి | 9440424338 | భువనగిరి |
| శ్రీ అమ్‌రేష్ | 9908123487 | సంగారెడ్డి |
| శ్రీ వై. నారాయణరావు | | ఖమ్మం |
| శ్రీ జి. దశరథ్‌రెడ్డి | 9010418485 | నిజామాబాద్ |

- **గట్లమీద చెట్ల పెంపకం/బ్లాక్ ప్లాంటింగ్:** దీనికి చిన్న సన్నకారు రైతులు కాని ఇతర రైతులందరు లబ్ధిదారులుగా అర్హులు, ప్రతిలబ్ధిదారునికి 1000 టేకు మొక్కల వరకు ఉచితంగా ఉపాధి హామీ కూలీలతో నాటించి ఇవ్వబడును. కానీ మొక్కల రవాణా ఖర్చులను రైతు మాత్రమే భరించాలి.

**హార్టీకల్చర్ గుంతల పరిమాణం–మొక్కల మధ్యదూరం–మొక్కల సంఖ్య**

| పంటపేరు | గుంతల పరిమాణం సెం.మీ | మొత్తం సంఖ్య దూరం మీ | ఎకరానికి మొక్కల సంఖ్య |
|---|---|---|---|
| మామిడి | 90 x 90 x 90 | 7.5 x 7.5 | 70 |
| జామ | 90 x 90 x 90 | 8 x 8 | 60 |
| పులుసు నిమ్మ | 60 x 60 x 60 | 6 x 6 | 110 |
| మోసంబి | 60 x 60 x 60 | 6.3 x 6.3 | 100 |
| జీడిమామిడి | 90 x 90 x 90 | 7.5 x 7.5 | 70 |
| సీతాఫలం | 60 x 60 x 60 | 5 x 5 | 160 |
| ఆయిల్‌ఫామ్ | 90 x 90 x 90 | 9 x 9 | 57 |
| బండ్ ప్లాంటేషన్ | | | |
| అల్లనేరేడు | 90 x 90 x 90 | 10 x 10 | 20 |
| చింత | 90 x 90 x 90 | 10 x 10 | 20 |
| కొబ్బరి | 90 x 90 x 90 | 6 x 6 | 40 |
| వాక్కాయ | 60 x 60 x 60 | 1.5 x 1.5 | 160 |

- **పండ్ల తోటల రైతులు:** క్రితంలో ఉపాధి హామీ పథకం ద్వారా పెంచుకున్న తోటలలో మరియు ప్రస్తుత పండ్ల తోటలకు కూడా 600 వందల మొక్కల వరకూ తోట చుట్టూ మరియు బాటల వెంట ఉచితంగా నాటించి, 2 సంవత్సరాలకు మొక్క ఒక్కింటికి రూ.100 పోషణ ఖర్చులను ఎస్.సి, ఎస్.టి, చిన్న, సన్నకారు లబ్ధిదారులకు చెల్లించబడును. ఇతర రైతుల పండ్లతోటలలో కూడా 1000 మొక్కల వరకూ పోషణ ఖర్చులు లేకుండా ఉపాధి హామీ కూలీల ద్వారా నాటించబడును.



Sthanika_June15BW.indd 13 27/06/15 4:43 PM

| మొక్కల నిర్వహణ ఖర్చులు (ఎకరానికి) | | | | | |
|---|---|---|---|---|---|
| క్ర.సం. | పంట పేరు | 1వ సంవత్సరం నిర్వహణఖర్చులు రూ॥లో | 2వ సంవత్సరం నిర్వహణఖర్చులు రూ॥లో | 3వ సంవత్సరం నిర్వహణ ఖర్చులు రూ॥లో | మొత్తం రూ॥లో |
| 1. | మామిడి | 64081 | 27720 | 27720 | 119521 |
| 2. | సపోటా | 48120 | 23771 | 23771 | 105662 |
| 3. | జామ | 76100 | 43560 | 43560 | 163220 |
| 4. | పులుసునిమ్మ | 46051 | 43560 | 43560 | 133171 |
| 5. | మోసంబి | 62254 | 39618 | 39618 | 141490 |
| 6. | జీడిమామిడి | 58852 | 27720 | 27720 | 114292 |
| 7. | సీతాఫలం | 108192 | 63360 | 63360 | 234912 |
| 8. | ఆయిల్‌ఫామ్ | 31397 | 22572 | 22572 | 76541 |
| | బ్లండ్ ప్లాంటేషన్ | | | | |
| 9. | అల్లనేరేడు | 10032 | 7920 | 2920 | 25852 |
| 10. | చింత | 38954 | 792 | 7920 | 54794 |
| 11. | కొబ్బరి | 20904 | 15840 | 15840 | 52584 |
| 12. | వాక్కాయ | 67286 | 63360 | 63360 | 194006 |

- **ప్రభుత్వ సంస్థలలో మొక్కలు నాటించుట:** అన్ని శాఖల పాఠశాలల వసతి గృహాలు, కార్యాలయాల ప్రాంగణాలలో పండ్ల మొక్కలు మరియు కలుపు మొక్కలను నాటించి 5 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లించబడును.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తెలంగాణ పేదల భూముల్లో పండ్ల తోటల పెంపకం- పథకం లక్ష్యాలు.

- సన్న, చిన్నకారు రైతులకు (ముఖ్యంగా (ఎస్.సి, ఎస్.టి) ఆదాయ మార్గాలను సమకూర్చటం.
- జీవనోపాధులకు భద్రత కల్పించటం
- ఉత్పాదక ఆస్తులను పెంపొందించటం
- కరువు పీడిత ప్రాంతాలలో పండ్లతోటలు పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణ కాపాడుట.
- శాశ్వత ప్రాతిపదిక మీద భూ అభివృద్ధి, భూసార రక్షణ.

పేదల భూముల్లో పండ్ల తోటల పెంపకం-పథకం ప్రభుత్వం ద్వారా లభ్యమయ్యే ఆర్థిక సహకారం ఈ క్రింది విధంగా ఉంటుంది.

| రైతుకు | కూలీలకు |
|---|---|
| పండ్ల మొక్కలు | గుంతల తీయుట |
| సేంద్రీయపు ఎరువులు | మొక్కలు నాటి, |
| రసాయనిక ఎరువులు | ఊతకర్ర పెట్టటానికి |
| సస్యరక్షణ మందులు | |
| మొక్కలు నిర్వహణ ఖర్చు | నీరు పోయుటకు |
| పైపాటి కలుపు తీయుట, సంరక్షణ మందులు చల్లుట వర్షాధార పద్ధతి డ్రైలాండ్ హార్టికల్చర్‌లో | |

మామిడి తోటలు పెంచటానికి
సంవత్సరానికి 40 పర్యాయములు నీరు పోయుట

*మొదటి సంవత్సరము మొక్కల నిర్వహణ ఖర్చులు ఇవ్వబడును*

- మట్టి నమునా పరీక్షకు
- గుంతల తవ్వకానికి
- మొక్కల ఖరీదు
- మొక్కల రవాణా ఖరీదు
- మొక్కలు నాటి, ఊత కర్ర కట్టడానికి
- సేంద్రియ ఎరువులు, రసాయనిక ఎరువులు మరియు సస్యరక్షణ మందుల ఖరీదు
- మొక్కలు పెంచటానికి, 40 సార్లు నీరు పోయడానికి ఖరీదు.
- మొక్కల నిర్వహణ ఖర్చులు 9 నెలల వాచ్ వార్డ్ రూ. 15 ఒక మొక్కకు నెలకు
- మొక్కల మధ్య అంతర కందకాలు తీయటానికి

*రెండవ సంవత్సరం మొక్కల నిర్వహణ ఖర్చులు ఇవ్వటానికి*

- సేంద్రియ ఎరువులు, రసాయన ఎరువులు మరియు సస్యరక్షణ మందుల ఖరీదు.
- మొక్కలు పెంచటానికి 40 సార్లు నీరు పోయటానికి ఖరీదు.
- మొక్కల నిర్వహణ ఖర్చులు, (12 నెలల వాచ్ వార్డ్ రూ. 15 లు ఒక్క మొక్కకు 1 నెలకు)

***- టి.యం.కె. గాంధీ,*** *ఫ్యాకల్టీ*
*సిఎస్‌ఆర్‌ఎం సెంటర్, టిసిపార్డ్*



Sthanika_June15BW.indd 14 27/06/15 4:43 PM

# గ్రామసభల సాధికారత

**"గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు' అన్నారు గాంధీజీ. మనదేశం వ్యవసాయాధారిత దేశం కాబట్టి, దేశనాయకులంతా గ్రామాభివృద్ధి గూర్చి అధికంగా కృషి చేయాలని భావించేవారు. గ్రామ స్వరాజ్యం గురించి గాంధీజీ కలలుకన్నారు. అందుకే గ్రామాలు చిన్న గణతంత్ర రాజ్యాలు అని కూడా అన్నారు గాంధీజీ.**

ఒక రోజు ఒక అధ్యయన బృందం ఒక గ్రామంలో అడుగుపెట్టింది. ముందుగా వారిని ఆకట్టుకున్నది ఆ గ్రామ పారిశుధ్యం. ఇక లోతుగా అధ్యయనం ప్రారంభమైంది. గ్రామంలో ఓటు హక్కున్న ప్రతి ఒక్కరు, ఆ గ్రామానికి చెందిన పద్దెమినిమిది కమిటీల్లో ఏదో ఒక దాన్లో సభ్యులుగా ఉన్నారు. అంటే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరికీ భాగస్వామ్యం ఉంది. అక్కడ మద్యం దుకాణాలు లేవు. బడి బయటి పిల్లలు ఒక్కరూ లేరు.

బ్యాంకు పొదుపు పథకాల్లో అందరూ చేరి ఉన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు బాగా జరుగుతున్నాయి. అన్నింటికన్నా ముఖ్యమైనది ప్రతి ఇంటికీ మంచి నీటి సరఫరా పథకం. వందశాతం అక్షరాస్యత, ఇంటిపన్ను, విద్యుత్ పన్నుల వసూలు ఆ గ్రామానికి అదనపు ఆభరణాలు. బాలకార్మికులక్కడ లేనే లేరు. ఇంతటి అభివృద్ధి సాధించాలంటే ఎంతటి అకుంఠిత దీక్ష, శ్రమ కావాలి? ఎటువంటి ప్రణాళికలుండాలి? ఎంత పకడ్బందీగా అమలు జరగాలి? ఆ గ్రామానికి రాజీవ్ గాంధీ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు లభించింది. అంతేనా? గూగుల్ గ్రామ పంచాయతీ పురస్కారం కూడా లభించింది. ఆ గ్రామం వరంగల్ జిల్లా, గీసుకొండ మండలానికి చెందిన గంగదేవిపల్లి.

ఈ గ్రామ విజయం దేశానికి ఆదర్శంగా నిలవడానికీ కారణం ఏమిటి? ఆ గ్రామంలో గ్రామసభ సక్రమంగా జరగడం, నిర్దేశిత ప్రణాళికల ఆధారంగా గ్రామాభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగడం. గ్రామసభ నిర్ణయాల అమలుకు ఇంత శక్తి ఉందా అని దేశం యావత్తూ ఆశ్చర్యపోయింది.

రాజ్యాంగంలోని 73,74వ సవరణతో ఓటుకు అర్హులైన ప్రతి పౌరుడు/పౌరురాలు ప్రభుత్వ కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం కలిగింది. ప్రజాస్వామ్య దేశంలో ఇలా పరిపాలనా వికేంద్రీకరణ జరగడం వలన క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయి. ఆగష్టు 2006లో ప్రణాళికా సంఘం, పదుకొండవ పంచవర్ష ప్రణాళిక ద్వారా, గ్రామసభకు సంబంధించి కొన్ని మార్గనిర్దేశిక సూత్రాలను నిర్దేశించింది.

ప్రజలకు, ప్రభుత్వానికీ మధ్య పారదర్శకతను, బాధ్యతాయుతమైన పరిపాలనను ఇనుమడింపజేసేదే గ్రామసభ అని చెప్పవచ్చు. (ఆర్టికల్ 243 (రాజ్యాంగం 73వ సవరణ)

ఆంధ్రప్రదేశ్‌లో చాలా గ్రామాలు కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్నాయి. రాజకీయపరమైన నైరాశ్యం, ఆర్థిక, సామాజిక సమస్యలతో సతమతమౌతున్నాయి. నీరు, ఆరోగ్యం, విద్య, పారిశుధ్యం... ఇలా ఎన్నో విషయాల్లో ఇబ్బందులు ఉన్నాయి. పథకాలున్నప్పటికీ సరైన సరఫరా విధానాలుండవు. ఆరోగ్య కేంద్రాలున్నప్పటికీ సరైన సదుపాయాలు ఉండవు. విద్యాలయాలున్నప్పటికీ మౌలిక సదుపాయాలుండవు. అన్నీ ఉంటాయి. కానీ వాటి నిర్వహణ తీరు బావుండదు. ఇటువంటి పరిస్థితులను అధిగమించి, భారత ప్రభుత్వపు ఉత్తమ గ్రామ పురస్కారాలను అందుకున్న గ్రామాలు గ్రామసభల ప్రాముఖ్యతను చాటి చెపుతున్నాయి.

## గ్రామసభ లక్ష్యాలు

- ప్రజా సమస్యలు తెలుసుకోవడం, నిర్ధారించడం, విశ్లేషణ, పరిష్కారం.
- ప్రజల అవసరాలను తెలుసుకోవడం
- వనరుల వినియోగం.
- సామాజిక అభివృద్ధిపై దృష్టి సారించడం.
- పేదరిక నిర్మూలనకు కృషి చేయడం.
- స్థానిక ప్రభుత్వాన్ని బలోపేతం చేయడం.
- ప్రజలే ప్రత్యక్షంగా పథక రచనలలో పాల్గొనడం.
- నిర్ణయాధికారాలను ప్రజల చేతికి ఇవ్వడం.
- ఆర్టికల్ 243(డి) (గ్రామసభకున్న అధికారాలను తెలియజేస్తుంది.

## అమలుతీరు

గ్రామసభలు ప్రతి రాష్ట్రంలోనూ బాగా అమలు జరుగుతున్నాయా? మన రాష్ట్రంలో ఎలా అమలు జరుగుతున్నాయి? అని ప్రశ్నిస్తే వీటి అమలు సరిగ్గా లేదనే సమాధానం వినిపిస్తుంది. గ్రామాల్లో చైతన్యం లోపించింది. గ్రామాభివృద్ధికి గ్రామపంచాయతీ లేదా ప్రభుత్వం బాధ్యత మాత్రమే అనీ, తమ వంతు సహకారం అవసరం లేదనీ ప్రజల అభిప్రాయం. ప్రభుత్వ పథకాల గూర్చి గానీ ప్రజలందరూ తెలుసుకోరు. కొందరు రాజకీయ నాయకులు, స్థానిక నాయకులు మాత్రమే తెలుసుకుంటారు.

***కారణాలు అవగాహనా లోపం:*** (ప్రజలు/ నిర్వహణాధికారులు) ప్రజలకు గ్రామసభల ప్రాముఖ్యత పట్ల అవగాహన లేదు. అలాగే నిర్వహణాధికారులకు కూడా సమగ్రమైన అవగాహన లేదు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ చాలా కృషి చేస్తోంది. ప్రజలకు, అధికారులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

***నామమాత్రపు నిర్వహణ:*** చాలా చోట్ల గ్రామసభ నామమాత్రంగా నిర్వహించబడటమూ, లేదా కొన్ని వివరాలతో ముగియడం రివాజుగా మారింది.



Sthanika_June15BW.indd 15 27/06/15 4:43 PM

***అమలు చేయడంలో నిర్లక్ష్యం:*** తీసుకున్న నిర్ణయాలను అమలు జరపడంలో నిర్లక్ష్యం లేదా జాప్యం కారణంగా, గ్రామసభకు వెళ్ళాలన్న ఆసక్తి ప్రజల్లో కలగడం లేదు.

***ముందుగా ప్రజలకు సమాచారం అందించపోవడం:*** గ్రామసభ నిర్వహణకు ప్రభుత్వం నిర్దేశించిన సూత్రాలున్నప్పటికీ, వాటికి అనుగుణంగా సభ నిర్వహణ జరగడం లేదు. ప్రజలకు ముందుగా సమాచారం అందించడంలోనూ, గ్రామ పరిస్థితులకు అనుగుణంగా గ్రామసభను ప్లాన్ చెయ్యకపోవడం వలన హాజరు తక్కువగా ఉంటుంది.

***ఐకమత్యం కరువవడం:*** వీటి వలన గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను చర్చించడం కుదరడం లేదు. సభ్యులంతా ఒక్క మాటపై నిలబడలేనపుడు నిర్ణయాలు తీసుకోవడం కష్టమౌతుంది.

## గ్రామసభ ప్రాముఖ్యత

- 2009–10ని గ్రామసభ సంవత్సరంగా పాటించారు.
- గ్రామపంచాయితీ వ్యవస్థకు ఒక వాచ్ డాగ్‌లా పనిచేస్తుంది.
- గ్రామసభ ప్రజా సంక్షేమాన్ని సాధించగల గొప్ప పనిముట్టు ఇది.

## ఉత్తమ గ్రామాలుగా వివిధ పురస్కారాలు అందుకున్న గ్రామాలు

### గంగదేవిపల్లి – వరంగల్ జిల్లా

- గంగదేవిపల్లి 2007లో దేశంలోనే ఉత్తమ పంచాయితీగా ఎంపికైంది. గ్రామీణ భారత అధ్యయనం, పరిశోధనా అకాడమీ ఈ అవార్డును అందించింది.
- గంగదేవిపల్లి అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా నిర్మల్‌గ్రామ్ పురస్కార్ అందుకుంది.
- వరంగల్ జిల్లాలో నాలుగుసార్లు ఉత్తమ పంచాయితీగా ఎంపికైంది.
- గ్రామంలోని కుటుంబాలన్నీ చిన్న మొత్తాల పొదుపులో చేరినందుకు 1999లో కలెక్టర్ ప్రత్యేక అవార్డు అందించారు.
- కెనడా, బంగ్లాదేశ్‌ల నుంచి స్వచ్ఛంద సంస్థలు వచ్చి గంగదేవిపల్లి గ్రామస్వరాజ్యాన్ని అధ్యయనం చేశాయి. తమిళనాడు, పాండిచ్చేరి, రాజస్థాన్ బృందాలూ వచ్చాయి. జిల్లాకు వచ్చే ఐఏఎస్ శిక్షణార్థులంతా ఈ గ్రామం గురించి చదవాల్సిందే!
- ఆంధ్ర బ్యాంక్ వారు ఈ గ్రామాన్ని "పట్టాభి ఆదర్శ గ్రామం అభివృద్ధి ప్రణాళిక" క్రింద దత్తత తీసుకొన్నారు.

### పాండురంగపురం – కర్నూలు జిల్లా

- ఇక్కడి ఉన్నత పాఠశాల నుండి ఖో ఖో, కబడ్డీలకు జాతీయస్థాయిలో ఆటగాళ్ళు ఎంపిక అవుతారు.
- ఇక్కడ పాండురంగస్వామి ఆలయం, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం చాలా ప్రసిద్ధిగాంచాయి.
- ఈ గ్రామంలో పది కమిటీలు ఉన్నాయి. ప్రతి కమిటీ ఒక పనిని తీసుకుంటుంది. ఆ పని యొక్క కార్యక్రమాలన్నింటినీ సక్రమంగా అమలుపరుస్తుంది.
- శుభ్రతకు ఈ గ్రామం ఒక గొప్ప ఉదాహరణ.
- గ్రామానికి ప్రత్యేకంగా వాటర్ ఫ్యూరిఫయింగ్ ప్లాంటు ఉంది.
- అన్ని వీధులకూ పక్కా రోడ్లు ఉన్నాయి.
- 2007లో నిర్మల్ ఆదర్శ గ్రామ పురస్కారం, 2008లో శుభ్రం అవార్డు, 2009లో నంది రైతు సమాఖ్య పురస్కారం, 2010లో గూగుల్ గ్రామ పంచాయితీ పురస్కార లభించడం వలన ఈ గ్రామం వార్తల్లోకి వచ్చింది.
- ప్రజల ఐకమత్యానికి ఈ గ్రామం గొప్ప ఉదాహరణ.
- స్మశాన్ని కూడా చాలా బాగా తయారుచేసుకున్న ఊరిది.

### అంకాపూర్– నిజామాబాద్ జిల్లా

- తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ మండలానికి చెందిన అంకాపూర్ గ్రామం, ప్రగతి పథంలో నడుస్తున్న మరో ఆదర్శగ్రామం. దీన్ని మినీ యు ఎస్ ఏ అంటారు. ఈ గ్రామ రైతులు ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చెయ్యడం మాత్రమే కాదు, ఉత్తమ విత్తనాలను కూడా ఉత్పత్తి చేస్తారు.
- ఐసిఏఆర్, ఇక్రిసాట్ మరియు ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ల ద్వారా ఉత్తమ ఆదర్శ గ్రామంగా గుర్తించబడింది ఈ గ్రామం.
- ఇక్కడ అక్షరాస్యతా శాతం 95%
- ఇక్కడ వంద స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి.
- పన్నులు కట్టడంలో వంద శాతం నిబద్ధత కలిగిన గ్రామం.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఆదర్శ గ్రామం పురస్కారం లభించింది.

### మేడేపల్లి – ఖమ్మం జిల్లా

- నిర్మల్ పురస్కారం, పరిశుభ్రత అవార్డు, గూగుల్ అవార్డు, నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించుకున్న గ్రామంగా గుర్తింపు వంటి ఘనతలెన్నో మేడిపల్లి సొంతమయ్యాయి.
- ప్రతి సమస్యనూ గ్రామంలోనే పరిష్కరించుకోవడం వీరికి అలవాటు.
- ప్రస్తుతం మహిళలే ఈ గ్రామాన్ని ప్రగతి మార్గాన నడిపిస్తున్నారు. ఇక్కడి సర్పంచ్, ఉప సర్పంచ్, మొత్తం 11 మంది వార్డు మెంబర్లు, వీఆర్‌ఓ, ఇద్దరు వీఆర్‌ఏలు, అందరూ మహిళలే!

గంగదేవిపల్లి, పాండురంగాపురంలకు వినూత్న పద్ధతుల ద్వారా నీటి సరఫరా చేస్తున్నందుకు అవార్డు లభిస్తే, జేగూరుపాడుకు ఆరోగ్యపరంగా, పారిశుధ్య పరంగా సాధించిన అభివృద్ధికి గాను అవార్డు లభించింది.

మానవ వనరుల వినియోగం ఎక్కడైతే సక్రమంగా జరుగుతుందో, అక్కడ అభివృద్ధి తథ్యం!

స్థానిక స్థాయిలో అభివృద్ధికి గ్రామసభలు మార్గం సుగమం చేస్తాయి. కేంద్ర విధి విధానాలను వికేంద్రీకరణ చేసి, ప్రజల సమక్షంలోకి పాలనను తీసుకురావడం పారదర్శకతకు మొదటి మెట్టుగా చెప్పవచ్చు. వీటన్నింటికీ గ్రామసభ ఒక అత్యుత్తమ ఉపకరణంగా భావించవచ్చు. మన దేశంలో కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో గ్రామసభలు బాగా విజయవంతం అయ్యాయి. ఈ విజయాలకు కారణం పారదర్శకత, అమలు ప్రక్రియలే! ప్రజల జీవిత ప్రమాణాలు మెరుగు పర్చుకోవడం జరిగింది. ప్రజలే ప్రత్యక్షంగా పరిపాలనలో పాల్గొనడం వల్ల గ్రామ స్వరాజ్యాలుగా అవి భాసిల్లుతున్నాయి.

గ్రామసభల విజయం వలన స్వయం ఆధారిత గ్రామాలు తయారౌతాయి. అన్ని ప్రాంతాలకూ ఆదర్శంగా నిలుస్తాయి. తమ అమలు విధానాలను వివిధ ప్రాంతాలకు తెలియజేయడం ద్వారా మార్గదర్శకమవుతాయి. ◆



Sthanika_June15BW.indd 16 27/06/15 4:43 PM



# టిసిపార్డులో ప్రథమ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలు



ప్రథమ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, టిసి పార్డు లో ఎంతో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సమావేశానికి టిసిపార్డు జాయింట్ డైరెక్టరు కె.యాదయ్య అధ్యక్షత వహించారు. తెలంగాణా రాష్ట్రం ఎందరో త్యాగం వలన ఏర్పడిందని, మన పాలన మొదలై సంబురాలు మొదటిసారిగా జరుపుకుంటున్నామని అంటూ ఈ సంవత్సరకాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఎన్నో పథకాలను రూపొందించి అమలు చేస్తుందన్నారు అందులో ఆసరా, వాటర్‌గ్రిడ్ తదితర పథకాలు అమలు చేయడం జరుగుతుందని జె.డి.యాదయ్య వివరించారు.

కె.యాదయ్య జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. అనంతరం అమరవీరులను గుర్తు చేసుకొంటు తెలంగాణ రాష్ట్ర పిత ప్రొ. జయశంకర్ పటానికి పూల మాలలు వేసి వందనం చేశారు. తెలంగాణ పోరాట చరిత్రను స్మరించుకొన్నారు.

ముఖ్యంగా తెలంగాణ ఇన్సిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ విధాన నిర్ణయాలు చేయటంలో మన ఊరు-మన ప్రణాళికలను తయారుచేసి ప్రభుత్వానికి అందజేసింది. అదేవిధంగా గ్రామీణాభివృద్ధి పంచాయితీ పాలనకు తగిన ఇన్‌పుట్స్‌ను కూడా అందించింది. తెలంగాణలో పంచాయతీరాజ్ చట్టం రూపకల్పనలో కృషి చేస్తోంది టిసిపార్డు.





Sthanika_June15color.indd 9 27/06/15 5:00 PM





ఎందరో త్యాగధనుల వలన తెలంగాణ ఏర్పడిందని వారందరి సేవలను గుర్తుచేసుకోవాలని టిసిపార్డు పాలనాధికారి ఆంజనేయులు తెలిపారు. తెలంగాణ ప్రథమ వార్షిక దినోత్సవం సందర్భంగా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంటర్‌హెడ్స్, సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు. టిసిపార్డు సిబ్బంది  చేత కేక్ కట్ చేసి సంబురాలను ప్రారంభించడం జరిగింది.

రాజేంద్రనగర్‌లోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి (టిసిపార్డు) ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిసిపార్డు నుండి రాజేంద్రనగర్ చౌరస్తా వరకు  సిబ్బంది అందరు ర్యాలీ నిర్వహించారు అనంతరం టిసిపార్డు జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య డా.బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర మొదటి ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు.

అనంతరం టిసిపార్డు నందు జరిగిన సంబరాల్లో టి.సిపార్డు కమీషనర్ శ్రీమతి అనితరామచంద్రన్ తెలంగాణ రాష్ట్రపిత ప్రొఫెసర్ జయశంకర్ పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. టిసిపార్డు తమ విధులను శ్రద్ధగా నిర్వహించి బంగారు తెలంగాణ స్థాపనకు  ఎంతో కృషి చేస్తుందన్నారు. టిసిపార్డు విఆర్‌వో నుండి ఆర్‌డివో వరకు శిక్షణను ఇవ్వటానికి ఎంతో సామర్థ్యంతో పనిచేస్తుందని అన్నారు.



ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అందులో బతుకమ్మ ఆటలో కమీషనర్ శ్రీమతి అనితరామచంద్రన్ పాలుపంచుకున్నారు. తెలంగాణ ఆవిర్భావం మరియు సంఘటనలను వివరిస్తూ పాటలు, నృత్యం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సంబరాల్లో టిసిపార్డు సిబ్బంది, సెంటరహెడ్స్, టిసిపార్డ్‌లో శిక్షణ పొందుతున్న గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు. గ్రామీణాభివృద్ధి డిప్యూటీ కమీషనర్ శ్రీ జాన్‌వెస్లీ కూడా పాల్గొన్నారు. దాదాపుగా 500  మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని బంగారు తెలంగాణ సాధనలో తమదైన ముద్ర వేశారు.

టిసిపార్డ్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ సంబరాలు నిర్వహణలో టిసిపార్డ్ జాయింట్ డైరెక్టర్ శ్రీ యాదయ్య ముఖ్య భూమిక పోషించారు.

*– సి.ఎం.పి.*

**స్వరాష్ట్రంలో పరిపాలనైనా.. ప్రజల చూపు ఆయనపైనే...జనం నడక ఆయన వెంటే.. సీఎం కేసీఆర్ ఏడాది పాలనపై గ్రేటర్ పరిధిలో 'నమస్తే తెలంగాణ' చేసిన సర్వేలో ఈ సత్యం మరోసారి స్పష్టమైంది. ఏడాది టీఆర్ఎస్ సర్కారు పాలనకు, సీఎంగా కేసీఆర్ పతనానికి ప్రజలు డిస్టింక్షన్ మార్కులు వేశారు. 19 నియోజకవర్గాల్లో 8 వేలకుపైగా నగరవాసుల అభిప్రాయం తీసుకోగా 93 శాతం మంది సీఎం పనితీరు అద్భుతమని, 92 శాతం మంది టీఆర్ఎస్ పాలన భేష్ అని కితాబిచ్చారు.**

గత ప్రభుత్వాల కన్నా ప్రస్తుత పాలన బాగుందని 93 శాతం మంది అభిప్రాయపడ్డారు. ఓల్డ్‌సిటీ మొదలు నగర శివారు వరకు ప్రభుత్వ పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, ఆసరా పింఛన్లు, స్వచ్ఛ హైదరాబాద్‌తో పాటు వాటర్‌గ్రిడ్, మిషన్ కాకతీయ, ఫ్రెండ్లీ పోలీసింగ్ తదితర అభివృద్ధి ప్రణాళికల పై సిటీజనం హర్షం వ్యక్తం చేశారు. నగర అభివృద్ధిలో సీఎంకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

తెలంగాణ స్వీయ పాలనకు జనామోదం.. విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యూహ ప్రతివ్యూహాలు, ప్రణాళికలు, ఆచరణ మార్గాలు, సాధించిన పురోగతి, నిధుల కేటాయింపు, భవిష్యత్తు మార్గాలకు జనం ఫిదా అయ్యారు. 50 ఏండ్లలో విన్న అభివృద్ధి నినాదానికి ఈ ఏడాది పాలనకు మధ్య చాలా వ్యత్యాసం ఉందని గుర్తించారు.




# తెలంగాణ ప్రభుత్వ ఏడాది పాలన

గత పాలకుల మాటలకు, చేతలకు మధ్య పోలిక లేదు. కానీ కేసీఆర్ హామీలు, ప్రణాళికలు ఒక్కొక్కటిగా అమల్లోకి వస్తుండడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. తెలంగాణ గ్రామీణ జిల్లాల కంటే గ్రేటర్ హైదరాబాద్‌పై టీఆర్ఎస్ ప్రభుత్వం చూపిస్తోన్న శ్రద్ధ, చిత్తశుద్ధి పట్ల అన్నివర్గాల నుంచి ప్రశంసల జల్లు కురుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కరెంటు కోతలు తీవ్రంగా ఉంటాయన్న సమైక్య, తెలంగాణ రాష్ట్ర వ్యతిరేకుల ప్రచారాన్ని తిప్పికొట్టిన వైనాన్ని సామాన్యులు సైతం చర్చించుకుంటున్నారు.

కేవలం 8 నెలల్లో మండు వేసవిలోనూ ఎలాంటి కోతల్లేకుండా విద్యుత్తు సరఫరా చేస్తుండడంతో అన్ని వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. చిన్న, మధ్య, భారీ తరహా పారిశ్రామిక వర్గాలతో పాటు ఐటీ రంగం నుంచి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కొనియాడుతున్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులకు ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు, అడ్డంకులు ఎదురైనా నిరాటంకంగా కొనసాగుతున్నాయి. మే నెలలో 424 మంది మంత్రులు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఐఎఫ్ఎస్‌లతో ఐదురోజుల పాటు నిర్వహించిన 'స్వచ్ఛ హైదరాబాద్'కు అనూహ్య స్పందన లభించింది.

మెట్రోరైలు పనుల కొనసాగింపు, విస్తరణకు ప్లాన్, హెచ్ఎండీఏ ప్రక్షాళన, భద్రతాపరమైన చర్యలు తదితర అంశాలపై కూడా చర్చ జరుగుతోంది. సిగ్నల్ ఫ్రీ సిటీ, రహదారుల విస్తరణ, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వంటి ప్రతిపాదిత ప్రాజెక్టులపై జనం ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే టీఆర్ఎస్ ఏడాది పాలనపై 'నమస్తే తెలంగాణ' ఇటీవల సర్వే నిర్వహించింది. గ్రేటర్ హైదరాబాద్‌లో 19 నియోజకవర్గాల్లో మూడు ప్రశ్నలతో 8,316 మంది అభిప్రాయాన్ని సేకరించింది. ప్రతి ఒక్కరి చిరునామా/ ఫోన్ నెంబర్లతో సర్వేను పక్కాగా చేపట్టింది. సర్వేలో ఏడాది టీఆర్ఎస్ పాలనకు, సీఎం కేసిఆర్ పనితీరుకు ఫస్ట్ క్లాస్ మార్కులొచ్చాయి.

## సర్వత్రా సంతృప్తి...

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అన్ని వర్గాల మన్ననలు పొందిందని సర్వే స్పష్టం చేసింది. నగర శివార్లతో పాటు కోర్ ఏరియాలోనూ ప్రజలు సీఎం కేసీఆర్ పనితీరును ప్రశంసించారు. ◆



Sthanika_June15color.indd 11 27/06/15 5:00 PM



# మహిళలపై జరుగుతున్న వివిధ అత్యాచారాలు – ఒక పరిశీలన

**గత పాతికేళ్లుగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను చూస్తే ఈ దేశంలో వారికి ఏమాత్రం భద్రతలేదని అర్థమౌతోంది. ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం భారత్‌లో ప్రతి 20 నిముషాలకు ఒక రేప్ జరుగుతోంది. రేప్‌కు గురైన ప్రతి ముగ్గురిలో ఒకరు మైనర్ బాలికని తేలింది. 2011లో స్వీకరించిన 1.27 లక్షల అత్యాచార కేసుల్లో 21.4.89 కేసుల్లోనే అనుమానితులు దోషులుగా నిరూపించబడగలిగారు. మహిళలపై 2011లో జరిగిన విభిన్న నేరాలు ఈ కింది విధంగా ఉన్నాయి. (నేషనల్ క్రైమ్ రికార్డ్‌లో బ్యూరో నివేదిక ప్రకారం).**

**విచారణలో ఉన్న వరకట్న హత్యలపై 35,805 కేసులు, అత్యాచారాల కేసులు 95,065, అపహరణల కేసులు 11, 096, లైంగికవేధింపులపై విచారణలో 1, 92,860 కేసులు. 3, 87, 690, గృహహింస కేసులు విచారణలో ఉన్నాయి.**

2010–2011 మధ్య అత్యాచారాలు 92 శాతం పెరిగాయి. 92 శాతం కేసుల్లో బాధితులను ఆమెకు తెలిసినవారే మానభంగం చేశారు. బాలికలపై నేరాలు 2010లో కంటే 24 శాతం పెరగ్గా, వీటిలో 30 శాతం కేసుల్లో మాత్రం శిక్షలు పడ్డాయి. 498ఎ కేసులు 5 శాతం పెరిగాయి. లైంగిక వేధింపులు, దాడులు 5.8 శాతం పెరిగాయి.

అత్యాచారాలకు కొన్ని కారణాలు చూసినట్లైతే మహిళలు వెనుకబాటుకు సాంస్కృతిక కారణాలతో పాటు ఆర్థిక చారిత్రిక కారణాలు ఉన్నాయి. ఎన్ని చట్టాలు వచ్చినా స్త్రీలపై హింస ఆగటం లేదు. మనిషిగా జీవిగా, బుద్ధిజీవిగా, స్వతంత్రురాలిగా గుర్తించడం లేదు. ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో అత్యాచారం చేసిన వ్యక్తితోనే బాధితురాలికి వివాహం జరిపించి ఆమెకు గొప్ప న్యాయం జరిగినట్లుగా చూస్తున్నారు.

చరిత్రలో మొదటి శ్రమవిభజన వల్ల మహిళలు ఉత్పత్తిపై అదుపును కోల్పోయారు. ఆస్తి ఉద్భవించడంలో స్త్రీ కేవలం వారసులను కనే సాధనంగా మారారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో పితృస్వామిక వ్యవస్థ చెలామణిలోకి వచ్చింది.

వర్గ వైషమ్యం, చారిత్రక ముందడుగు అయిన వంకతో వివాహంలోని స్త్రీ, పురుషులు మధ్య వైషమ్యం రెండు ఏకకాలంలో ఉనికిలోకొచ్చాయి. స్త్రీని సామాజిక శ్రమలో భాగం చేసే క్రమం పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రారంభమైనా, మహిళా విముక్తి భౌతిక ప్రాతిపదిక ఏర్పడలేదు. ప్రపంచీకరణ సంస్కృతులు లైంగికదాడులను తీవ్రంగా పెంచాయి. దీనికి సంప్రదాయం, సంస్కృతి పేరుతో దాడులు పెరుగుతూ వస్తున్నాయి.

ప్రజా జీవనంలో స్త్రీల భాగస్వామ్యం పెంచే చర్యలు అవసరం. వ్యవస్థ స్త్రీని ఒక ఆస్తి రూపంగా చూపెడుతోంది. స్త్రీల హక్కులకు



Sthanika_June15color.indd 12 27/06/15 5:00 PM

నిరాకరించడమనే ఫ్యూడల్ సంప్రదాయాన్ని కొన్ని రాజకీయ పార్టీలు బలంగా పాటిస్తున్నాయి. ప్రస్తుతం దోపిడీ వ్యవస్థను, దాన్ని పాలించే రాజకీయ శక్తిని వ్యతిరేకిస్తూ పోరాడకుండా స్త్రీకి సమాన హోదాన్ని కల్పించడం సాధ్యంకాదు.



రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రతిరోజు 20 మందికి పైగా మహిళలు అదృశ్యమవుతున్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసులు 646 మంది యువతులను వ్యభిచార గృహాల నుంచి కలిసినపుడు అక్రమ రవాణాకు పేదరికమే బలమైన కారణంగా బయటపడింది.

దేశవ్యాప్తంగా 2010లో మహిళలపై నేరాలు 2,30,804 నమోదుకాగా, మన రాష్ట్ర వాటా 12.5 శాతం. రాష్ట్రంలో మహిళలపై నేరాలు 2006లో 14,685 కేసులు నమోదు కాగా, 2013కి అవి 24,563కి చేరాయి.

నిందితులకు శిక్షలు అనే అంశం చూసినట్లైతే 2008లో 1204 అత్యాచారాలు, 10.59 శాతం కేసుల్లోనే నిందితులకు శిక్షలుపడ్డాయి.

2009లో 1147 కేసుల్లో 4.2 శాతం, 2009లో 9,8 కేసుల్లో 4.84 శాతం, 2010లో 9,72 కేసుల్లో 7 శాతం మాత్రమే నిందితులకు శిక్షలు పడ్డాయి. మహిళ తన బాల్యదశలో బంధువుల, స్నేహితుల దగ్గర లైంగిక దాడికి గురికాగా, విద్యార్థి దశలో ఈవ్‌టీజింగ్, ప్రేమ పేరిట వేధింపులు పెట్టిన తర్వాత భర్త, గృహహింస వంటివి కనబడుతున్నాయి. ఉద్యోగం చేసే మహిళలు సహోద్యోగుల నుండి వేధింపులకు గురి అవుతున్నారు.

ఇలా సమాజపు కీకారణ్యంలో విభిన్న కారణాలలో హింసకు గురవుతున్న సగటు మహిళకు మన చట్టాలు ఏదన్నా రక్షణ కల్పిస్తాయా అంటే గణంకాలు లేవనే చెబుతాయి.

1929లో బాల్య వివాహ నిషేధచట్టం వచ్చింది. పెళ్లికి ఆడపిల్లవయసు 18, పురుషుడికి 21గా నిర్ణయించారు. మైనరు వివాహాల సెక్షన్3(1) ప్రకారం కోర్టులో రద్దు చేయబడతాయి. సెక్షన్ 10 ప్రకారం మైనరు వివాహం చేసిన వారికి రెండు సంవత్సరాల శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుంది. 1961లో వరకట్న నిషేధ చట్టం వచ్చింది. ఈ చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం కట్నం ఇచ్చినా, తీసుకున్నా నేరమే.

సెక్షను 3,4ఎ, 6 ప్రకారం కట్నం వేధింపులకు పాల్పడితే 498ఎ కింద 3 సంవత్సరాల నుండి యావజ్జీవఖైదు వరకు దోషులకు శిక్షపడుతుంది. భారతీయ హిందూ వివాహచట్టంలోని సెక్షన్ 13 బి విడాకుల గురించి చెబుతుంది. క్రిమినల్ ప్రోసీజర్ కోడ్‌లోని సెక్షను 125 ప్రకారం మనోవర్తి తీసుకోవచ్చు.

గృహహింస రక్షణ చట్టం ప్రకారం 498 ఎ చట్టం కిందకు రాని కేసులన్నీ ఈ చట్టం కిందకు వస్తాయి. సెక్షను 18 నుండి 22 వరకు వివిధ రకాల శిక్షలను ప్రస్తావిస్తుంది. హిందూ వారసత్వ చట్టం 1956, సెక్షన్ 6కు మార్పులు చేస్తూ 2004లో హిందూ వారసత్వ అమెండ్‌మెంట్ బిల్లు వచ్చింది.



1980 రాష్ట్ర చట్టాన్ని అధిగమిస్తూ కేంద్రం దీన్ని తీసుకువచ్చింది. దీని ప్రకారం స్త్రీ కూడా పురుషులతో సమానంగా తల్లిదండ్రుల ఆస్థికి వారసురాలవుతుంది. ఇండీసెంట్ రిప్రజెంటేషన్ ఆఫ్ ఉమెన్‌యాక్ట్ 1984 సెక్షన్ 6 కింద స్త్రీల పట్ల అసభ్యంగా ప్రవరిస్తే 5 సంవత్సరాల శిక్ష, రూ.లక్ష వరకు జరిమానా, ది ఇమ్మోరల్ ట్రాఫిక్ యాక్ట్ 1956, సెక్షన్7(1ఎ) నేరస్థులకు 7 ఏళ్ల నుండి జీవితఖైదు వరకు శిక్షఫడుతుంది.

ఆడపిల్లను అమ్మడం, వ్యభిచారానికి ప్రోత్సహించడం వంటివి ఈ చట్టం పరిధిలోకి వస్తాయి. ఇన్ని చట్టాలున్నా మహిళలకు రక్షణ లేదు. భ్రూణహత్యలు విపరీతంగా పెరుగుతున్నాయి. 2001లో 1000 మంది పురుషులకు, 933 మహిళలుంటే 2011 నాటికి మహిళలు 940 కి చేరాయి. 10 సంవత్సరాలలో అబార్షన్ల వల్ల 1,40,000 మంది రాష్ట్రంలో చనిపోయారని ఒక అంచనా. రాబోయే రోజుల్లో ఈ పరిస్థితిని మార్చడానికి ప్రజలు, ప్రభుత్వం కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసికొని మహిళలకు, ఆడపిల్లలకు సరైన దక్షత, సమాజంలో సమస్థానం కల్పించాల్సిన అవసరం ఉంది.

*- ఎస్.పి.ఆర్.*



Sthanika_June15color.indd 13 27/06/15 5:00 PM

# విద్యా ఆవశ్యకత

**ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన 'సరస్వతి' రానురాను అంగడి బొమ్మగా మారిపోయింది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపు దాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతో సహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి.**

కాంట్రాక్టర్లు, కొందరు రాజకీయనాయకులు నేరుగా పాలుపంచుకుంటున్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యలో ఇలాంటివారు ప్రవేశించి ఇష్టానుసారంగా కాలేజీలు నెలకొల్పారు. విద్యాబోధన కంటే ఆదాయమే ధ్యేయంగా ఎక్కడపడితే అక్కడ కనీస వసతులు కూడా లేకుండా కాలేజీలు ఏర్పాటు అయ్యాయి. అయితే లెక్కకు మించి కాలేజీలు కావడం, ఇంజనీరింగ్ పట్టభద్రులు ఎక్కువ కావడంతో గతంలో ఇంజనీరింగ్ విద్యపై ఉన్న ఆసక్తి కొంతమేరకు తగ్గింది. దీంతో కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య తగ్గి మూసివేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రాథమిక విద్యారంగం కూడా దీనికి భిన్నంగా లేదు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి రోజు రోజుకు అధ్వాన్నంగా మారుతుంటే ప్రైవేటు విద్యాబోధన అంతకంతకు పెరిగిపోతున్నది.

ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే కాని ప్రైవేటు బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో నగరాల్లో అక్కడక్కడ ప్రైవేటు బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపారధోరణులు కన్పించేవి కాదు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండా పోయింది.

అందుకే చట్టాల అవసరం కూడా తలెత్తలేదు. పాలకుల అశ్రద్ధ, అరకొర చదువులు, అవినీతి, వీటన్నింటిని మించి నేతలు నీతులు ఎన్ని వల్లిస్తున్నా ఎన్ని మాటలు చెప్తున్నా రాజకీయ జోక్యంతో ప్రభుత్వ విద్య నానాటికీ



దిగజారిపోతున్నది. దీనికి తోడు ఆంగ్లమాధ్యమంపై మోజు పెరగడంతో దానిని ఆసరాగా తీసుకొని విద్యను వ్యాపారంగా మార్చేశారు. బీదా, బిక్కి జనం సైతం ప్రైవేటు విద్యకోసం ఆరాటపడుతున్నారు. ఏ మాత్రం ఆర్థిక వసతిలేక మరోదారి లేనివారే విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాట పడుతున్నారు.

ఇంతకాలం గ్రామాలకు ఈ ప్రైవేటు వ్యాపారం సోకకపోవడంతో పట్టణాలకు పంపించి చదివించే ఆర్థికస్తోమత లేని మధ్యతరగతి వారు సైతం తప్పనిపరిస్థితుల్లో ప్రభుత్వ విద్యపై ఆధారపడేవారు. ఇప్పుడు మండలం, చివరకు మారుమూల గ్రామాలకు సైతం ఈ విద్యావ్యాపారం వ్యాపించిపోయింది. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వపాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తుంది. ఎందుకు ఈ పరిస్థితి? కారకులు ఎవరు? కారణాలు ఏమిటి? అనేది పాలకులకు తెలియనిదికాదు. అందరికీ తెలుసు.

ఈ దుర్మార్గపు వ్యాపారానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. అయితే ప్రభుత్వ విద్యపై పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు, కాగితాల వరకు బాగానే ఉంటాయి. కాని ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారంభమవుతాయి. విద్యాశాఖ ఏటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నది. మొత్తం రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని పాఠశాలల్లో 35 లక్షల మందికిపైగా ఒకటో తరగతికి చేరుతుంటే వీరిలో 50 శాతం కూడా ఉన్నతవిద్య దశకు చేరుకోవడం లేదు. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లవంటి కనీస సదుపాయాలు కూడా లేవు.

స్వాతంత్ర్యం వచ్చి ఆరున్నర దశాబ్దాలు దాటిపోతున్నా అందరికీ విద్య అందించాలనే లక్ష్యం నెరవేరే అవకాశం కనుచూపు మేరల్లో కన్పించడంలేదు. వేలాది కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చవుతున్నా ఆశించిన ఫలితాలు అందడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవజాతి అభివృద్ధికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం.

ఆరేళ్ల నుంచి 14 ఏళ్ల వరకు బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలని ఈ కార్యక్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఈ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. అందరికీ విద్యాహక్కును కల్పించాలని ఉపాధ్యాయ సంఘాలతో పాటు ఎందరో మేధావులు స్వచ్ఛంద సంస్థలు ఉద్యమాలు చేపట్టారు.

2002లో మన రాజ్యాంగానికి 86వ సవరణలో భాగంగా విద్యాహక్కును ప్రాథమిక హక్కుగా పొందుపరిచారు. దీనికి సంబంధించి ఆనాటి కేంద్రప్రభుత్వం 2003లో ఒక ముసాయిదా చట్టాన్ని సక్రమంగా అమలు చేసే బాధ్యత కేంద్రప్రభుత్వం స్వీకరించాలని రాష్ట్రాలు అంటే లేదు రాష్ట్రాలే బాధ్యత వహించాలని కేంద్రం కోరింది. ఇదే కాదు డిపెప్, ఎపెప్, సర్వశిక్షఅభియాన్ లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి వేలాది కోట్ల రూపాయలు వెచ్చించారు. అయినా ఆశించిన ఫలితాలు అందలేదు. బాల బాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితిలోకి నెట్టడం దురదృష్టకరం. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి.

◆



Sthanika_June15color.indd 14 27/06/15 5:00 PM



# తెలుగు రాష్ట్రాల్లో శిశు మరణాలు

**మన దేశంలో శిశు మరణాల గూర్చి సమీక్షిస్తే వెనుకబడిన రాష్ట్రాలుగా చెప్పబడుతున్న జార్ఖండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకంటే రెండు తెలుగు రాష్ట్రాలు వెనుకంజలో వున్నాయనే విషయం మనకు తెలుస్తుంది. ఆ రెండు రాష్ట్రాల్లో ప్రతీ 1000 నవజాత శిశుమరణాలలో 38 మరియు 34గా వుంటే మన తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా నమోదైంది. అంతేకాకుండా 2014 సంవత్సర లెక్కల ప్రకారం దక్షిణ భారతదేశ రాష్ట్రాల కంటే ఎక్కువగా వుండడం విచారకరం, 1000 నవజాత శిశువుల్లో కేవలం 12 శిశుమరణాలలో అగ్రభాగాన వున్న కేరళ అభినందించదగినది.**

దీనిని బట్టి మన ప్రభుత్వాలు శిశు మరణాలు తగ్గించే విషయంలో శ్రద్ధ తీసుకోవడం లేదనీ, కేంద్ర నిధులతో అమలయ్యే 'జనని-శిశు సురక్ష యోజన' లాంటి పథకాల ను సద్వినియోగం చేసుకోవడం లేదనీ తెలుస్తుంది. ఈ పరిస్థితికి డాక్టర్ల కొరతే కారణమంటే, మరికొందరు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో ఎంబిబిఎస్ డాక్టర్లు తక్కువ వేతనాలతో పనిచేయడానికి ఇష్టపడడం లేదని కొందరు వాదిస్తున్నారు.





ఇలాగే కొనసాగితే 2015 సంవత్సరానికి యునిసెఫ్ లక్ష్యంగా నిర్ణయించిన మేరకు శిశు మరణాలు తగ్గించే టార్గెట్‌ను చేరుకోవడం కష్టమవుతుంది. కావున గ్రామీణ ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమయ్యే డాక్టర్లను నియమించి, మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది.

నవ జాతశిశు మరణాల సంఖ్య తగ్గించడానికి జాతీయ గ్రామీణ ఆరోగ్యసంస్థ ఈ క్రింది ప్రణాళికలు/ కార్యక్రమాలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నది.

- ★ అన్ని జిల్లా స్థాయి ఆసుపత్రుల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో నవజాత శిశువులకు నిరంతరం సేవలందించే ఏర్పాటు చేయనైనది.
- ★ నవజాత శిశు సురక్ష కార్యక్రమం ద్వారా శిశు సంరక్షణ చేయటంలో శిక్షణ ఇచ్చుట.
- ★ నవజాత శిశువులున్న ఇళ్ళకు వెళ్ళి అంగన్‌వాడీల ద్వారా సేవలందించుట.
- ★ శిశువుల మరియు పిల్లల వ్యాధుల నియంత్రణ.
- ★ డయోరియా మరియు శ్వాస సంబంధ వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స చేయుట.
- ★ తల్లిపాలు త్రాగించటంతో పాటు పిల్లలకు అనుబంధ ఆహారం అందించడం.
- ★ పోషక ఆహారం అందించే జాతీయ కేంద్రాల ఏర్పాటు.
- ★ జననీ సురక్షా యోజన ద్వారా కాన్పులు జరిపించుట.
- ★ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్లు మరియు జిల్లా ఆసుపత్రుల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు నిరంతర సేవలందించుట.
- ★ గర్భవతులైన స్త్రీల వివరాలు నమోదు చేసుకుని సేవలందించుట.
- ★ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా మాతా శిశు సంరక్షణకై సేవాకేంద్రాల ఏర్పాటు.
- ★ గర్భిణీ స్త్రీలు మెరుగైన పోషకాహారం తీసుకోవడం.
- ★ 8.8 లక్షల 'ఆశా' కార్యకర్తలను నియమించి మాతా శిశు సంరక్షణ సేవలందించుట.
- ★ మాతాశిశు ఆరోగ్య పరిరక్షణకై గ్రామీణ ఆరోగ్య మరియు పోషకాహార దినములు నిర్వహించుట.
- ★ 'జననీ శిశు సురక్షా' కార్యక్రమము ద్వారా పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు జరిపించుట. ఆపరేషన్లు నిర్వహించుట, మందులు, పోషకాహార సరఫరా, పిల్లల సంరక్షణ దీనిలో అంతర్భాగం.
- ★ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమాల ద్వారా పుట్టుకతోనే లోపాలున్న పిల్లలకు తగు వైద్యాన్ని అందించి సంరక్షించుట.
- ★ ఈ మధ్యనే ప్రవేశపెట్టిన 'మిషన్ ఇంద్ర ధనుష్' కార్యక్రమం ద్వారా శిశు మరణాలను అరికట్టుట.


పైన తెల్పబడిన సూచికలు పాటించినచో, శిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చు. నవజాత శిశు మరణాలు లేని రాష్ట్రాలుగా మన తెలుగు రాష్ట్రాలను తీర్చిదిద్దుదాం.

**– కుసుమ మాధురి,**
*సెంటర్ హెడ్ (డిడబ్ల్యుసిడి/సిబిఎ),*
*సీనియర్ ఫ్యాకల్టీ (సిడిపిఎ)*



Sthanika_June15color.indd 15 27/06/15 5:00 PM






టిసిపార్డులో ఒ



Stha_JuneSpread.indd 2 27/06/15 4:44 PM



లో బిఎన్‌విలకు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం. చిత్రంలో శిక్షణ పొందే బి.ఎన్.వి.లు





తెలంగాణ రాష్ట్ర తొలి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిర్‌పూర్ మండలం ఆదిలాబాద్ జిల్లా ఉత్తమ మండల సామాజిక సేవకుడిగా సిర్‌పూర్ ఎం.ఎల్.ఎ. శ్రీ కోనేరు కోనప్ప చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న బి.ఎన్.వి. ప్రవీణ్‌కుమార్.



రక్తదాన శిబిరాలు, గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించటం, వివిధ ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పిస్తున్న బి.ఎన్.వి.



# పట్టాల పంపిణీని స్వాగతిస్తున్నాం..

**రాష్ట్రంలో పట్టాలకు కోసం పేద ప్రజలు 25 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని ప్రజాగాయకుడు గద్దర్ అన్నారు. ఈ పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జీఓ 58 ద్వారా పేదలకు పట్టాలు పంపిణీ చేయడం శుభపరిణామమన్నారు.**

వెంకటాపురంలోని మహాబోధి విద్యాలయంలో మాట్లాడారు. రాష్ట్రంలో లక్షా 20 వేల పట్టాలను ప్రభుత్వం పంపిణీ చేస్తున్న తీరును స్వాగతిస్తున్నామన్నారు. అలాగే, జీఓ 58లో ఉన్న కొన్ని లోపాలను సవరిస్తే, అన్ని వర్గాల ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు.

మహిళ పేరున పట్టా రావడం వల్ల, ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో ఆమె మృతిచెందితే, ఆమె భర్తకు ఇవ్వడానికి నిబంధనలు అడ్డువస్తున్నాయన్నారు. అలాగే, ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి వారసత్వం నుంచి వచ్చిన ఇంటి స్థలాన్ని ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం విక్రయించి అద్దె ఇండ్లలో నివాసముంటున్నారన్నారు. వీరికి అనుకూలంగా నిబంధనలు ఉండే విధంగా జీఓ 58ను పొందుపర్చాలని ప్రభుత్వానికి సూచించారు.

సంక్షేమ పథకాల అమలులో వచ్చే మార్పులు ప్రభుత్వ అభివృద్ధికి సూచిక కాదన్నారు. నేటి ప్రజల జీవన ప్రమాణాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు చేయాల్సిన అవసరం ప్రతి ప్రభుత్వంపై ఉంటుందన్నారు. రాజ్యాంగపు హక్కులో భాగంగానే సంక్షేమ అభివృద్ధి ఉంటుందన్నారు. ఓయూలో కూడా నిరుపేద ప్రజలకు ఇండ్లు నిర్మించడంలో ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ అక్రమించిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని, ఆ స్థలాల్లోనే పేదలకు ఇండ్లు నిర్మించాలన్నారు. తర్వాత ఓయూ భూములపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రికి సూచించారు.

ఉపాధి కోసం పొట్ట చేత పట్టుకొని వచ్చిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వంపై చేసే ప్రతి విమర్శలను సద్విమర్శలుగా స్వీకరించాలన్నారు. ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు మద్దతు తెలుపుతూనే లోపాలపై పోరాటాలు చేస్తామన్నారు. ప్రభుత్వం లోపాలను ఎత్తిచూపితే వాటిని పరిష్కారం చేయాలన్నారు.

## కేసీఆర్‌తో పేదల లక్ష్యం ఫలించింది: విమల గద్దర్

నగరంలోని అల్వాల్ ప్రాంతం పరిధిలో నిరుపేదలు ఏళ్ల తరబడి గుడిసెల్లో నివసిస్తున్నారని విమల గద్దర్ అన్నారు. గుడిసెల్లో ఇళ్ల నిర్మాణానికి ఆనాటి ప్రభుత్వాలు సహకరించలేదన్నారు. అమరుడు డాక్టర్ జి.వి. కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన పోరాటానికి కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతిఫలం లభించిదన్నారు.

ప్రభుత్వ భూముల్లో ఏళ్లుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రజల కల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో నెరవేరిందన్నారు. అంతేకాకుండా సమాజంలోని ప్రజలకు గౌరవం దక్కేలా డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేస్తామని హామీ ఇవ్వడంతో కేసీఆర్‌కు పేదలు రుణపడి ఉంటారన్నారు. పట్టాలు రావడంలో అన్ని విధాలుగా సహకరించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే కనకారెడ్డి, ఆర్డీవో, తహసీల్దార్, వారి సిబ్బందికి, స్థానిక నాయకులకు, గుడిసెవాసులకు గుండె బలాన్ని ఇచ్చిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు సీఎల్ యాదగిరిలకు కృతజ్ఞతలు తెలిపారు. ◆



Sthanika_June15color.indd 16 27/06/15 5:00 PM

# వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్తలు

**వర్షానికి ప్రతి ఒక్కరి మనసు పులకరిస్తుంది. చిటపట చినుకులతో వాన నీళ్ళు వయ్యారంగా వంకలు తిరిగి పారుతుంటే చూడడానికి అందంగా అనిపిస్తుంది. పిల్లలు కాగితపు పడవల నడకలను చూసి మురిసిపోగా, రైతన్నలు తెలియని ఉత్సాహంతో పొలాల్లో విత్తడాలు, కలుపులు, సాగుమడులతో క్షణం తీరిక లేకుండా బిజీగా ఉంటారు. ఇంటి ఇల్లాదులు పొలం పనులలో నిమగ్నమై పోషణ విషయంలో సరియైన జాగ్రత్త తీసుకోరు. అదే పరిసరాల విషయానికి వస్తే మురికి కాలువలు పొంగి పారడం, పశువుల కొట్టాలు శుభ్ర పరచకపోవడం, బహిరంగ మల విసర్జన వలన ఊరు కంపుకొట్టడం ఇంటి చుట్టూ బురద, పగలు ఈగలు, సాయంత్రాలు దోమల దాడులు గమనిస్తాం. అదే వానాకాలంలో సంతోషాలతో పాటు కొన్ని ఇబ్బందులు కూడా ఉంటాయి.**

పరిసరాలను పరిశుభ్రముగా ఉంచకపోతే అనేక రకాలైన క్రిములు, దోమలు వ్యాప్తి చెందుతాయి. వానాకాలం అంటేనే రోగాల కాలం అని నానుడి ఉంది. కలుషిత ఆహారం, కలుషిత నీళ్ళు, వ్యక్తిగత శుభ్రత లోపం, పరిసరాల అశుభ్రత అతిసార వ్యాధి, మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, టైఫాయిడ్, కామెర్లు, వాతావరణ మార్పుతో వీచే చల్లటి గాలుల వల్ల ఆస్తమా, జలుబు, దగ్గు, జ్వరం వంటి రోగాలు సంక్రమిస్తాయి. గ్రామాలలో గిరిజన ప్రాంతాలలో బహిరంగ మల విసర్జన ఈ వ్యాధులు ప్రభలడానికి ముఖ్య కారణం అని తెలిసింది.

## కలుషిత ఆహారం, అపరిశుభ్రత వల్ల సంక్రమించే వ్యాధులు

అతిసార వ్యాధి: అతిసార వ్యాధి ఎక్కువగా కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం మూలంగా వస్తుంది. ఈ వ్యాధి సోకిన వారికి నీళ్ళ విరేచనాలు, వాంతులతో పాటు తీవ్రమైన చలి జ్వరం, కడుపునొప్పి, తలనొప్పితో బాధపడుతుంటారు. తగిన సమయంలో చికిత్స జరగకపోతే శరీరంలో ఉన్న నీరంతా పోయి చివరకు ప్రాణాపాయం కూడా కలుగవచ్చు. అతిసార వ్యాధి సంభవించినప్పుడు ఓరల్ రీ హైడ్రేషన్



సాల్ట్ (ఓ.ఆర్.యస్) ని వాడాలి. ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంటాయి. ఓ.ఆర్.యస్. వాడడానికి సులువుగా ఉంటుంది. ఓ.ఆర్.యస్ వాడేటప్పుడు ముందుగా చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోని శుభ్రమైన పాత్రలో ఒక లీటరు నీటిని తీసుకుని, ఆ నీటిలో ఒ.ఆర్.ఎస్ ప్యాకెట్‌లోని పొడిని కలపాలి. ఇలా తయారు చేసిన ద్రావణాన్ని 24 గంటల వరకు చిన్న గ్లాసు మోతాదులలో తరచుగా వ్యాధిగ్రస్తునికి పట్టించాలి. ఈ లోగా వాంతులు, విరేచనాలు ఇంకా తగ్గకపోతే కొత్తగా మరో ప్యాకెట్ ద్రావణాన్ని




కలుపుకోవాలి. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ అందుబాటులో లేని పక్షంలో ఇంట్లో సొంతంగా తయారుచేసుకోవచ్చు. ఒక లీటరు శుభ్రమైన నీటిలో 8 స్పూన్ల పంచదార, 1 స్పూను ఉప్పును కరిగిస్తే చాలు. ఓ.ఆర్.యస్. నియమంగా తీసుకుంటే గ్లూకోస్ (సెలైన్) ఎక్కించుకోనవసరం రాదు. దానిమ్మ, జామూన్, సగ్గుబియ్యం, గంజి, వంటి ఆహార పదార్థాలు విరేచనాలను అరి కడతాయి. మసాలాలు, కారం లేకుండా పలుచటి మజ్జిగ అన్నం తినాలి.

అతిసార వ్యాధి బారిన పడకుండా ఉండడానికి పరిశుభ్రమైన కాచి, చల్లార్చిన నీటినే తాగాలి, చేతులను సబ్బుతో కడుక్కోవాలి. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి. అవసరమైతే వెంటనే వైద్యుని సంప్రదించాలి.

టైఫాయిడ్: టైఫాయిడ్ ఒక అంటువ్యాధి. ఈ వ్యాధి కూడా కలుషితమైన ఆహారం వల్ల వస్తుంది. రోడ్డు పక్కల అమ్మబడే తినుబండారాలు ముఖ్యంగా పానీపూరి, జ్యూస్‌లు వంటివి సేవించడం, ఈగలు, బొద్దింకలు వాలిన ఆహారం, ముందురోజు వండిన అన్నం తినడం వల్ల, ఎంగిలి గ్లాసులలో నీళ్ళు తాగడం వల్ల ఈ వ్యాధి సోకుతుంది. చాలా కాలంగా తీవ్రమైన జ్వరం, కడుపులో నొప్పి, తలనొప్పి ఈ వ్యాధి లక్షణాలు. ఈ వ్యాధి ఒకరి నుంచి ఇంకొకరికి సోకే ప్రమాదం ఉంది. కనుక వ్యాధి గ్రస్తులను కుటుంబ సభ్యులతో ముఖ్యంగా పిల్లలతో కలువనియ్యకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ వ్యాధి మందులతో నయం



Sthanika_June15color.indd 17 27/06/15 5:00 PM

అయినట్టే అనిపించినా వ్యాధికి సంభవించిన సూక్ష్మజీవులు గాల్ బ్లాడర్‌లో స్థావరం ఏర్పాటు చేసుకుంటాయి కనుక, వ్యాధి తగ్గిన 2 వారాలలో మళ్ళీ ప్రబలే అవకాశం ఉంది. కావున వ్యాధిగ్రస్తులు వ్యాధి తగ్గిన తరువాత కూడా తగు శ్రద్ధ తీసుకోవాలి. టైఫాయిడ్‌కి సంబంధించి ముందస్తుగా టీకాలు కూడా తీసుకోవచ్చును.

వ్యాధి సోకినప్పుడు శుద్ధమైన మంచినీరు త్రాగాలి. వీలైనంత వరకు తాజాగా వండిన పలచటి ఆహారం తీసుకోవాలి. ఆకుకూరలు, కూరగాయలు శుభ్రం చేసి, కడిగిన తరువాత వండాలి. అన్నం తినేముందు, తరువాత పిల్లల చేతులు కడిగించాలి. వండిన పాత్రలను శుభ్రమైన ప్రదేశాలలో పెట్టి వాటిమీద ఎటువంటి ఈగలు వాలకుండా చూడాలి. చంటి పిల్లల మూతులపై, ముఖాలపై ఈగలు, సన్న దోమలు వాలకుండా శుభ్రంగా ఉంచాలి. మల విసర్జన తరువాత సబ్బుతో చేతులు కడగాలి. బహిరంగ మల విసర్జన కాక మరుగుదొడ్లను ఉపయోగిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.

కామెర్లు: కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల వచ్చే మరొక ప్రాణాంతకమైన వ్యాధి కామెర్లు. కామెర్లు రెండు రకాలు పచ్చ కామెర్లు, తెల్ల కామెర్లు. ఈ వ్యాధి ఈగల వల్ల కలుషితమైన ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధిగ్రస్తుల నుండి ఇంకొకరికి సోకే ప్రమాదం ఉంది. సహజంగా రోగం ముదిరే వరకు వ్యాధి లక్షణాలు బయట పడవు. తీవ్రమైన జ్వరం, వాంతులు, తినాలనిపించక పోవడం, తలనొప్పి, ఒళ్ళనొప్పులు ఈ వ్యాధి లక్షణాలు. వ్యాధిగ్రస్తులు సాత్వికమైన నూనెలేని పిండి పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. మసాలాలతో, నెయ్యితో, డాల్డాలతో చేసిన పదార్థాలు తీసుకోకూడదు. కామెర్లు అంటువ్యాధి కనుక కామెర్లతో బాధపడుతున్న వ్యక్తుల నుండి పిల్లలను దూరంగా ఉంచాలి. వ్యాధిని పసిగట్టిన వెంటనే మందులు తీసుకోవాలి. ఆలస్యం చేస్తే ప్రాణానికే ముప్పు. పిల్లల్లో ఈ వ్యాధిని నివారించడానికి ముందస్తుగా టీకాలు వేయించాలి. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వేయబడుతుంది.

మలేరియా: దోమలు పగలు కనబడవు కాని రాత్రులు దాడి చేస్తాయి. గణాంకాల ప్రకారం మన దేశంలో దోమకాటు వ్యాధుల బారిన పడేవారి సంఖ్య కొన్ని కోట్లకు పైమాటే. దోమల వలన ప్రమాదకరమైన మలేరియా, ఫైలేరియా (బోదకాలు) చికెన్‌గున్యా, డెంగ్యూ రోగాలు వస్తాయి. అపరిశుభ్ర పరిసరాలు ముఖ్యంగా మురికి నీరు నిల్వ వుండే చోట దోమలు ఉత్పత్తి చెందుతాయి. ఎందుకంటే దోమలు నీటిపైనే గుడ్లు పెడతాయి. దోమకాటు ద్వారా ఒకరి నుండి ఇంకొకరికి వ్యాధులు వ్యాపిస్తాయి. మలేరియా సోకిన రోగి రోజు రోజుకు జ్వరం తీవ్రత ఎక్కువై కృశించి పోతారు. తీవ్ర తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, ఎముకల నొప్పులతో పాటు విపరీతమైన చలి జ్వరం వస్తుంది. డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు వాంతులు కూడా అవుతాయి. ఇటువంటి లక్షణాలు వున్నప్పుడు వైద్యుడిని సంప్రదించి తగు మందులు తీసుకోవాలి. మందులతో పాటు తేలికపాటి ఆహారం తీసుకొని వ్యాధి త్వరగా నయం అయ్యేటట్టు చూసుకోవాలి.

మలేరియా, చికెన్‌గున్యా, డెంగ్యూ వంటి వ్యాధులకు మందులు ఉన్నప్పటికీ రోగాల బారిన పడకుండా కాపాడుకోవడం శ్రేయస్కరం. వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్త చర్యలలో పరిసరాల పరిశుభ్రత అంటే ఇంటి చుట్టుపక్కల చెత్త లేకుండా ఊడ్చుకోవడం, కలుపు మొక్కలు, గుబురుగా పెరిగిన మొక్కలను తొలగించడం, చిన్నచిన్న నీటి గుంతలలో నీరు నిల్వకుండా పూడ్చివేయడం, ఇంటి ముందు పారే మురికి



కాలువలలోను పూడికలను తీసేసి నీరు సరళంగా పారేటట్లు చూడడం. పూడిక తీసిన మన్నును గ్రామానికి దూరంగా తరలించడం, ఉపయోగించని నీటితొట్టెలు, కుండలు, టైర్లు, పూలకుండీలు, త్రాగి పడవేసిన కొబ్బరి కాయలు, కొబ్బరి చిప్పలు మరేవైనా నీరు నిల్వ ఉండే అవకాశం ఉన్న వాటినన్నింటిని తొలగించాలి లేదా బోర్లించాలి. ఇంట్లో నుండి వచ్చే వృథా నీటిని డ్రైనేజీకి మళ్ళించడం లేదా ఇంకుడుగుంత ఏర్పాటు చేసుకొని సమర్థవంతంగా నిర్వహించాలి. బహిరంగ మల విసర్జన చేయకూడదు. పిల్లలతో సహా అందరూ మరుగుదొడ్డిని ఉపయోగించాలి.

పశువుల పేడ, చెత్తను ఇంటి పరిసరాలలో తొలగించి దూరంగా తరలించడం లేదా ఎరువు గుంతను ఏర్పాటు చేసుకొని ప్లాస్టిక్ కవర్‌తో కప్పి వేయాలి. నిల్వ ఉన్న నీటి కుంటలలో దోమలు ఉత్పత్తి చెందకుండా కిరోసిన్ ఆయిల్ లేదా ఏదైనా ఆయిల్ చల్లడం వంటివి చేయాలి. కిటికీలకు, తలుపులకు దోమతెరలు ఏర్పాటు చేసుకోవాలి. పగలు చిన్న పిల్లలు పడుకున్నప్పుడు కూడ దోమతెర వాడాలి. బజారులలో చౌకధరకు లభించే దోమతెరల గురించి తెలుసుకోవాలి. చీకటి పడుతున్న సమయంలో సాయంత్రం 5.30 నుండి 7.30 సమయంలో దోమలు ఎక్కువగా ఆక్రమిస్తాయి కనుక ఈ సమయంలో ఇంటిలోకి దోమలు చొరబడకుండా తలుపులు, కిటికీలు మూసి ఉంచడం మంచిది.

## చల్ల గాలితో వచ్చే వ్యాధులు

జలుబు, దగ్గు: వర్షంతో పాటు వీచే చల్లటి గాలుల వల్ల పిల్లల నుండి వృద్ధుల వరకు సాధారణంగా సుస్తీ చేస్తుంది. రోగులతో ఆసుపత్రులు కిటకిటలాడతాయి. వర్షంలో తడిసినప్పుడు లేదా నీళ్ళలో పనులు చేసినప్పుడు జలుబు, దగ్గు, జ్వరం వస్తుంది. మందులు వేసుకుంటే 7 రోజులలో తగ్గుతుంది. లేకపోతే వారం రోజులలో తగ్గుతుందిలే అని గ్రామాలలో పెద్దలు ఎగతాళిగా చెప్పుతారు. నిజానికి మన శరీరంలోకి ఏ క్రిములు చేరినా శరీరంలో ఉన్న శక్తి ఆ క్రిములపై దాడి చేసి శరీరాన్ని మళ్లి స్వస్థత చేకూరుస్తుంది. అంటే చిన్న చిన్న రోగాలను తట్టుకునే శక్తి మన శరీరానికి ఉంది అని అర్థం. కాని జ్వరాలని నిర్లక్ష్యం చేయవద్దు.

సాధారణ జలుబు ఉన్నప్పుడు, ముక్కు కారడం, దగ్గు, శ్వాస తీసుకోవడానికి కష్టం కావడంతో పాటు ఉండాల్సిన దానికన్న ఎక్కువ శారీరక ఉష్ణోగ్రత ఉండడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. తగు సమయంలో వైద్యం చేయించుకుంటే శరీరం నీరసపడిపోకుండా ఉంటుంది. ఇతరతర వ్యాధుల నుండి కాపాడుకోగలుగుతాము. జలుబు,



Sthanika_June15color.indd 18 27/06/15 5:00 PM

దగ్గు అంటువ్యాధి కాబట్టి వీటితో బాధపడుతున్న వారు మాట్లాడేటప్పుడు, తుమ్ముతున్నప్పుడు ఇతరుల నుండి దూరంగా వెళ్ళాలి. మూతిని ముక్కును బట్టతో కవర్ చేసుకోవాలి. రద్దీగా ఉన్న ప్రదేశాల నుండి దూరంగా ఉండాలి. తరచుగా చేతులను సబ్బుతో కడుక్కొని శుభ్రంగా ఉంచుకోవాలి. గొంతులో గరగర తగ్గడానికి గోరువెచ్చని ఉప్పు నీటితో గార్‌గల్ చేయడం వల్ల చాలా ఉపసమనం కలుగుతుంది. వేడివేడిగా అల్లంతో చేసిన కాషాయం కాని, కాఫీ, టీలు ఉపశమనం కలిగిస్తాయి. ఎక్కువ కారంగా ఉన్న వస్తువులు తీసుకోకూడదు.

ఇంటిలో నిమ్ము చేరకుండా పొడిగా ఉంచుకోవాలి. పిల్లల పట్ల ఒకింత ఎక్కువ శ్రద్ధ చూపాలి. వారికి వెచ్చని దుస్తులు వేయాలి. చెవులకు టోపి లేదా స్కార్ఫ్‌ని కట్టాలి పడుకునేటప్పుడు ఫ్యాన్ స్పీడుని తగ్గించాలి. అలాగే మహిళలు కూడా పొలాలకి వెళ్ళేటప్పుడు, నీళ్ళలో పని చేసేటప్పుడు సరియైన చెప్పులు ధరించాలి. చెవులకు, ముక్కుకు కప్పుతూ గుడ్డను (స్కార్ఫ్) ని కట్టుకోవాలి. వృద్ధులను కూడా ఒక కంట కనిపెట్టాలి. సాధారణంగా వాళ్ళు తడిసిన బట్టలు అవే ఆరతాయనుకొని నిర్లక్ష్యంగా ఉంటారు. కాని వాళ్ళని పొడిబట్టలు వేసుకునేటట్టు ప్రోత్సహించాలి, పడుకునేటప్పుడు నిండుగ దుప్పట్లు కప్పుకునేలా చూడాలి.



*జ్వరం:* జ్వరం అంటే శరీరం అనారోగ్యంగా ఉందని చూపుతూ ముందస్తు సూచన. జ్వరం వచ్చినప్పుడు శరీర ఉష్ణోగ్రత పెరిగి వేడిగా ఉంటుంది. పని వత్తిడి వల్ల వచ్చే సాధారణ జ్వరం అయితే 4 రోజులు మందులు వాడడం వల్ల తగ్గుతుంది. అదే జ్వరం ఇన్ఫెక్షన్ వల్లో, మలేరియా వల్లో లేక ఇతర దీర్ఘకాలిక రోగాలు క్షయ, హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షన్ వల్లా అని కేవలం భౌతిక పరీక్ష వల్ల తెలుసుకోవడం కష్టం. అటువంటి రోగ నిర్ధారణకు వైద్య పరీక్షలు చేయించుకొని జ్వరం కారణాన్ని బట్టి తగు చికిత్స తప్పక చేయించుకోవాలి.

జ్వరం తీవ్రతను బట్టి మందులు, జాగ్రత్తలు తీసుకోవలెను. వైద్యులు అందుబాటులో లేనప్పుడు జ్వరం తగ్గటానికి పారాసిటమాల్, ఐబ్రూఫెన్ లాంటి మందులు తీసుకోవాలి. పారాసిటమాల్ నొప్పి లేకుండా చెయ్యటానికి, జ్వరం తగ్గించటానికి ఉపయోగపడుతుంది. జీర్ణాశయంలో చికాకు కలిగించదు. కాబట్టి జీర్ణాశయంలో పుండ్లు ఉన్నవారు, గర్భవతులు కూడా పారాసిటమాల్ ఉపయోగించవచ్చు. కాని గర్భవతులు ఐబ్రూఫెన్ వాడకూడదు. జ్వరానికి గల కారణాన్ని తెలుసుకుని దానిని నయం చేసుకోవడం ముఖ్యం. జ్వరం లేక నొప్పి 3 రోజుల కంటే ఎక్కువ కాలం ఉంటే వైద్యుని సలహా పాటించాలి.

జ్వరం ఉన్నప్పుడు అదనంగా ఉన్న దుస్తుల్ని తీసేసి, పలచటి, సౌకర్యంగా ఉన్న దుస్తుల్ని వేసుకోవాలి. చీకటి గదిలో కాక, గాలి వెలుతురు వచ్చే చోట ఉండాలి. శరీరంలో తీవ్రమైన వేడి ఉన్నప్పుడు చర్మంమీద నీళ్ళు పోసుకోవడం కాని తడి గుడ్డతో చర్మాన్ని తుడవడం లేక ఛాతీమీద, నుదుటి మీదా తడి గుడ్డలు వేసి విసరటం ద్వారా చర్మాన్ని చల్లబరచాలి. చర్మాని శుభ్రంగా పొడిగా ఉంచుకోవాలి.

ఆస్తమా: ఆస్తమా ఉన్నవాళ్ళు వర్షాకాలంలో బహు జాగ్రత్తగా ఉండాలి. ఆస్తమా ఊపిరితిత్తుల వ్యాధి. వ్యక్తిగతంగా ఉన్న అలర్జీల వల్ల ఆస్తమా తీవ్రత పెరుగుతుంది. శ్వాస తీసేటప్పుడు గుర్రు గుర్రు శబ్దం రావడం, శ్వాస తీయడంలో కష్టం కావడం, ఏకధాటిగ తుమ్ములు, దగ్గు కలిగి ఉండటం ఆస్తమా లక్షణాలు. అస్తమా ఉన్న వాళ్ళు వర్షంలో తడవరాదు. బయట వీచే తేమగాలికి దూరంగా ఉండాలి. ముక్కు, చెవులు కప్పుకొని ఉండాలి. అవసరమైన మందులు ఎల్లప్పుడు దగ్గర పెట్టుకోవాలి.

చర్మ వాధులు: వర్షాకాలంలో కాళ్ళు పగలడం, కాళ్ళు వేళ్ళ మధ్యలో చీలడం కూడ గమనిస్తుంటాము. తడవడం వల్ల లేదా తడిసిన తరువాత పొడిగా తుడుచుకోకపోవడం శుభ్రంగా కాళ్ళు కడగక పోవడం వల్ల వైరల్ ఇన్‌ఫెక్షన్స్ సోకి చెడడం జరుగుతుంది. పిల్లలలో గజ్జి, తామర వంటి చర్మ వ్యాధులు ఈ కాలంలో గమనిస్తాం. కాబట్టి పిల్లలకు రోజూ స్నానం చేయించడం, శుభ్రమైన దుస్తులు వేయడం, గోళ్ళు పెరగకుండా గోళ్ళను ఎప్పటికప్పుడు కత్తిరించడం వంటి శ్రద్ధ తీసుకోవాలి.

మందులతో, శుభ్రతతో పాటు కొన్ని ఆహార నియమాలు పాటిస్తే రోగాలు త్వరగా నయం అవుతాయి. జ్వరం వచ్చినప్పుడు సులభంగా డీహైడ్రేట్ (అధికంగా నీటిని కోల్పోవడం) జరుగుతుంది. కాబట్టి దాహం లేనప్పటికీ ఎక్కువగా నీటిని త్రాగాలి. (6 నెలల లోపు చంటిపిల్లలకు జ్వరం వచ్చినప్పుడు తల్లిపాలే శ్రేష్ఠం. నీళ్ళు తాగించనవసరం లేదు).

రోగులు త్వరగా జీర్ణమయ్యే మెత్తటి సాత్వికమైన ఆహారాన్ని తీసుకోవాలి. ఇడ్లీ, బ్రెడ్, పాలు, మొత్తటి రొట్టెలు, మజ్జిగ అన్నం, సూప్, రసం అన్నం, జావ, అంబలి వంటివి. కారపు లేక మసాలా పదార్థాలు వద్దు. చల్లటి పదార్థాలు, పానియాలు, ఐస్‌క్రీమ్, ద్వీఎవఎ టశీశీఎ, మాంసాహార పదార్థాలు వానాకాలంలో తీసుకోకూడదు. కాలానుగుణంగా దొరికే పళ్ళు తీసుకుంటే మంచిది.

వానాకాలంలో కలుషిత ఆహారం, నీటి వలన వచ్చే రోగాలను నివారించడానికి కాచి చల్లార్చిన నీటిని తాగాలి. తాజాగా వండిన ఆహారాన్నే తినాలి. వండిన ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా కప్పి ఉంచాలి. వాడిన పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి.ప్రతిరోజు ఇంటిని వంటిని నీట్‌గా ఉంచుకోవాలి.అందరూ మరుగుదొడ్లనే వాడాలి.

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి. జ్వరం వచ్చినప్పుడు ఇన్ఫెక్షన్ ఉంటే ముదరకముందే వైద్యుని సలహా తీసుకోవాలి. మందులు కొనేటప్పుడు వాటి కాల పరిమితి (వఞజూఅతీఎ ్వ) తప్పక చూడాలి. అలాగే బిల్లుని కూడా తీసుకోవాలి. వైద్యుని దగ్గరకు వెళ్ళినప్పుడు ముందు తీసుకున్న మందుల గురించి తప్పక చెప్పాలి. సొంతవైద్యం, చిట్కా మందులు, మంత్రాలు, తావిజులతో ప్రయోజనం ఉండదు. పరిశుభ్రమైన పౌష్టిక ఆహారం మరికొంచెం అవగాహన ఉంటే రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చు.



Sthanika_June15color.indd 19 27/06/15 5:00 PM



# ప్రజాప్రతినిధులు - అధికారులు గ్రామ పంచాయతీలలో సమన్వయంతో ప్రభుత్వ పథకాలను అమలు చేయాలి !

**పంచాయతీ గ్రామ కార్యదర్శులు రెండు వారాల శిక్షణా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ పథకాలు గ్రామ స్థాయిలలో విజయవంతంగా అమలయ్యేట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పనిచేయాలని టిసిపార్డు జాయింట్ డైరెక్టర్ శ్రీ కె. యాదయ్య అన్నారు.**

ఆయన జూన్ 15న మూడవ బ్యాచ్ పంచాయతీ కార్యదర్శుల పౌండేషన్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు.

పంచాయతీ కార్యదర్శులకి గ్రామాల్లో ఎలాంటి అధికారాలు, విధులు ఉంటాయి. ప్రభుత్వ విధానాలను, పథకాలను గ్రామాలలో ఏ విధంగా అమలు చేయాలనే అంశాలను కూలంకషంగా నిపుణులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

వాస్తవంగా గ్రామ పంచాయతీలలో అమలయ్యే విషయాలను నిపుణులు వివరించడమే కాక, ఫీల్డ్ సందర్శనలో మంచిగా పని చేస్తున్న గ్రామాలను సందర్శించి వాస్తవాలతో కూడిన విషయాలను తెలియజేయడం జరుగుతుందని చెప్పారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శుల అధికారాలు, విధులు కేష్‌బుక్ కొనసాగించడం తదితర విషయాలను గూర్చి, సమాచార హక్కు, ఇతర అంశాలను గురించి నిపుణులు వివరించడం జరుగుతుందని జాయింట్ డైరెక్టర్ శ్రీ కె. యాదయ్య అన్నారు.

14 రోజుల శిక్షణా కార్యక్రమాలలో మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లా నుండి 150 మందికి పైగా పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటున్నారు.

మొత్తం 150 మందికి పి.ఆర్. చట్టం, సమాచార హక్కు, తదితర విషయాలు, కేష్‌బుక్, నిర్వహణ, పన్నులు విధించడం, లేఅవుట్‌లకు అనుమతి ఇవ్వడం తదితర స్థానిక విషయాలను ముఖ్యంగా పెన్షన్లు మంజూరు, రేషన్ కార్డుల జారీ, షాపులు, పరిశ్రమల నుండి టాక్స్ వసూలు చేయడం తదితర అంశాలమీద బోధించడం జరుగుతుంది.

శ్రమ/స్ట్రెస్ మేనేజ్‌మంట్ మీద యోగా క్లాసులను కూడా శిక్షణలో ఒక భాగంగా నేర్పించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జ్ సెంటర్‌హెడ్, సిడిపిఏ శ్రీ లింబగిరి స్వామి, కోర్సు డైరెక్టర్ ఎస్. శంకరయ్య, శ్రీమతి మాధురి లు పాల్గొన్నారు.

*- సి.ఎం.పి.*

# చరిత్ర, సంస్కృతి చాటిచెప్పేలా రచనలు చేయండి

**తెలంగాణ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పేలా మేధావులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి శ్రీ కె. తారకరామారావు అన్నారు.**

ఇరిగేషన్, సాగునీటిపారుదలశాఖలో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కుర్రె సత్యనారాయణ రాసిన 'తెలంగాణ చరిత్ర-సంస్కృతి' పుస్తకాన్ని మంత్రి కేటీఆర్ సచివాలయంలోని తన చాంబర్‌లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పేలా రచనలు చేయాలని సూచించారు. తన పుస్తకం గ్రూప్స్ ఉద్యోగాలు, ఎస్సై, ఇతర పోటీపరీక్షలకు ఉపయుక్తంగా ఉంటుందని రచయిత సత్యనారాయణ తెలిపారు. ◆



Sthanika_June15color.indd 20 27/06/15 5:00 PM



# రమజాన్ ప్రాముఖ్యత -విశిష్టత

**ముస్లీం సోదరులు సంవత్సరములో ముఖ్యమైన రెండు పండుగలు జరుపుకొంటారు. అవి రమజాన్ మరియు బక్రీద్. రమజాన్ పండుగ ఇస్లామిక్ క్యాలెండరు ప్రకారం సంవత్సరంలో 9వ నెలలో వస్తుంది. రమజాన్ పదం అరబిక్ భాషలోని మూల పదం 'రమిద' లేదా 'అరామిద్' నుండి ఉద్భవించింది.**

రమజాన్ మాసం షాబాన్ మాసం చివరలో కొత్త నెలవంకను చూసిన తరువాత ప్రారంభమవుతుంది. ఒక వేళ నెలవంక కనిపించని పక్షంలో షాబాన్ నెల 30వ తేదీ తరువాత రమజాన్ మాసం ప్రారంభమవుతుంది. నెలవంక కనిపించిన మరుసటి రోజు (అనగా షవ్వాల్ మాసం మొదటి తేదీన) రమజాన్ పండుగ జరుపుకుంటారు. రమజాన్ పండుగను ఈదుల్-ఫిత్రర్ అని కూడా పిలుస్తారు. రమజాన్ మాసం నెలవంక మరలా కనిపించే వరకూ(29-30 రోజులు) వుంటుంది.

మహాప్రవక్త మహమ్మద్ (స్వల్లల్లాహు అలైహి వసల్లమ్) ఉల్లేఖనము ప్రకారము రమజాన్ మాసం మిగతా అన్ని మాసాల కంటే ఉత్తమమైనది. ఈ మాసంలో చేసే ప్రతి కార్యము (ఆరాధన/దానము) యొక్క ప్రతిఫలము 70 రెట్లు ఎక్కువగా లభిస్తుంది.

దైవం రమజాన్ మాసంలోనే ఖుర్ఆన్ గ్రంథం అవతరణను ప్రారంభించి తరువాత కొద్ది కొద్దిగా మొత్తం 23 సంవత్సరాల కాలంలో పూర్తి ఖుర్ఆన్‌ను అవతరింపచేశారు. హజ్రత్ ఇబ్రాహీమ్ ప్రవక్త గారికి 'సహీఫాల ను' రమజాన్ మాసం యొక్క 1 లేదా 3వ రోజున ఇవ్వడం జరిగింది. హజ్రత దావూద్ ప్రవక్త గారికి 'జబూర్' గ్రంథం రమజాన్ మాసం 12 లేదా 18వ రోజున ఇవ్వడం జరిగింది. హజ్రత్ మూసా ప్రవక్త గారికి 'తౌరాత్' గ్రంథం రమజాన్ మాసం 6వ రోజున ఇవ్వడం జరిగింది.

అదే విధంగా హజ్రత్ ఈసా ప్రవక్త గారికి 'ఇంజీల్/బైబిల్' గ్రంథం రమజాన్ మాసం 12 లేదా 13వ రోజున ఇవ్వడం జరిగింది. దైవం మానవాళీకి ఇప్పటివరకూ ఇచ్చిన దైవ గ్రంథాలు అన్నింటినీ రమజాన్ మాసంలోనే ప్రసాదించడం జరిగింది. దీన్ని బట్టి రమజాన్ మాసం ఎంత శ్రేష్టమైనదో మనకూ తెలుస్తుంది.

## నిష్ఠ - నియమాలు

రమజాన్ నెల ప్రారంభమైన నాటి నుండి ముగిసేవరకూ ముస్లింలు పగలు 'రోజా' (అంటే ఉపవాస) దీక్షలను పాటిస్తారు. కేవలం ఆహారపానీయాలను మానివేయడం మాత్రమే రోజా కాదు. సంపూర్ణ నియమాలతో కూడుకున్న జీవన విధానమది.

తెల్లవారు జామున భోజనం చేసిన తరువాత ఆ రోజంతా ఉపవాసం ఉండే ముస్లింలు సాయంత్రం సూర్యాస్తమయం తరువాత దీక్షను విరిమిస్తారు. తెల్లవారుజామున తీసుకునే ఆహారాన్ని 'సహర్' అని, సాయంత్రం ఉపవాస దీక్ష విరమణలో తీసుకునే ఆహారాన్ని 'ఇఫ్తార్' అని అంటారు.

అంటే రమజాన్ నెలలో ప్రతి రోజు సూర్యోదయం కాక ముందు నుండి సూర్యాస్తమయం వరకూ దాదాపు 13 గంటలు పాటు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. నిజానికి రోజా అన్నది మనిషిని కొంత కాలం పాటు కొన్ని గంటల పాటు పస్తులు మాత్రమే ఉంచే ప్రక్రియ కాదు. దీని ద్వారా మనిషిలో మానవీయత గుణాలను పెంపొందించడం అసలు ఉద్దేశ్యం. దైవం పట్ల భయభక్తుల్ని జనింపచేయడం అసలు లక్ష్యం. మానవ హృదయానికి ఆత్మను పవిత్రతతో, పరిశుభ్రతతో నింపడం అసలు ధ్యేయం. భయభక్తులు అంటే మనసు పాపకార్యాలు దుర్మార్గాం వైపుకు పోకుండా జనింపచేయడమే రోజా అసలు లక్ష్యం. రోజా వల్ల సహన శక్తి పెరుగుతుంది. జాలి, దయ, త్యాగం పరోపకారం లాంటి సుగుణాలు అలవడతాయి.

## ఉపవాస విధి

రమజాన్ మాసంలో ఉపవాస దీక్షలను పూర్తి నెల రోజుల పాటు పాటించడం అనేది వయోజనులైన స్త్రీ, పురుషులందరికీ విధిగా నిర్ణయించబడినది. అయితే వృద్ధులు, పిల్లలు, వ్యాధిగ్రస్తులు, ప్రయాణంలో వున్నవారు ఈ విధి నుండి మినహాయింపబడ్డారు. దివ్య ఖురాఆన్ ఉపవాస విధిని గురించి రమజాన్ నెలలో తప్పనిసరిగా నెలంతా ఉపవాసం పాటించాలి. అయితే ఎవరైనా ప్రయాణంలో వుంటే, వ్యాధిగ్రస్తులయితే



Sthanika_June15color.indd 21 27/06/15 5:00 PM

వారు ఆ ఉపవాసాలను వేరే రోజులలో పూర్తిచేయాలి. దేవుడు మీకు సౌలభ్యం కలుగజేయాలని భావిస్తూ వున్నాడు కానీ, మిమ్ములను ఇబ్బందులలో పడవేయాలని అనుకోవడం లేదు అని పేర్కొంది. రమజాన్ అనగా ఉపవాస దీక్షలు మాత్రమే కాదు. అది మనిషిలోని చెడు భావనల్ని మరియు అధర్మాన్నీ, ద్వేషాన్నీ రూపుమాపేది కూడా. ఈ మాసంలో పేదవాడికి ఒక పూట నీవు ఆహారం పెడితే నీకు ఆ అల్లాహ్ అనేక రెట్ల పుణ్యాలు ప్రసాదిస్తాడు అని ఉపదేశింపబడింది.

## ఏతెకాఫ్ (తపోనిష్ట)

ఈ విధంగా అత్యంత నియమాలతో ఉపవాసదీక్షలతో గడిపే ముస్లింలు రాత్రింబవళ్ళు నమాజులో లీనమై వుంటారు. సాధారణంగా ముస్లింలు ప్రతిరోజు ఐదుసార్లు నమాజు చేయడం అందరికీ తెలిసిందే! వీటికి తోడు రమజాన్ నెలలో ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారు. ఈ నెలలో సాయం సంధ్యవేళలో (ఇషా) ఫర్జ్ నమాజ్ తర్వాత అదనంగా ఇరవై రకాల నమాజు చేస్తారు. దీన్ని 'తరావీహ్ నమాజు' అని అంటారు. ఇది నెలంతా నిర్వహిస్తారు. దీనిలో ఖుర్ఆన్ మొత్తాన్ని అంటే మొదటి నుండి చివరి వరకూ పఠిస్తారు. ఇది ప్రతి మసీదులో జరుగుతుంది. ఖుర్ఆన్ మొత్తాన్ని కంఠస్థం చేసిన హాఫిజ్‌లు ఈ నమాజులను చదివిస్తారు.



ఇంకా రమజాన్ నెల 21వ రోజు నుండి చివరి వరకూ ఒక ప్రత్యేకత వుంది, అదే 'ఏతెకాఫ్'. ఏతెకాఫ్ అంటే ఒకరకమైన తపోనిష్ట. దీనిని పాటించదలచినవారు మసీదులోనే ఒక ప్రక్క దేరాలా ఒక తెరను కట్టుకుని అక్కడ దైవధ్యానం, ప్రార్థనలు, ఖురాఆన్ పఠనం చేయడంలో నిమగ్నమైవుంటారు. ఈ సమయంలో ఏతెకాఫ్ వున్నవారు బలమైన కారణం వుంటే తప్ప మసీద్ వదిలి బయటకు పోకూడదు.

## షబ్-ఎ-ఖదర్

ఇంకో విషయం ఏమిటంటే ముస్లింలు రమజాన్ నెలలోని 27వ తేదీన 'షబ్-ఎ-ఖదర్' జరుపుకుంటారు. దివ్యఖురాఆన్ ఈ రోజునే అవతరించిందని భావించే ముస్లిం సోదరులు ఆ రోజు రాత్రి జాగరణ చేసి ప్రార్థనలు చేస్తూ గడుపుతారు. ఆ రాత్రి భక్తితో కఠోరదీక్షతో ప్రార్థనలు చేసేవారికి 1000 మాసములు 3 నెలలు (83 సంవత్సరాలు) పాటు ప్రార్థనలు చేసిన ఫలం దక్కుతుంది అని ఖురాన్‌లో తెలుపబడినది. ఆ రాత్రి చేసే ప్రార్థనల వల్ల సర్వపాపాలు తొలిగిపోతాయ్యి భావిస్తారు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనం ప్రకారం ఈ రేయి రమజాన్ నెల చివరి పది రాత్రులలో ఏదో ఒక బేసి రాత్రిలో (అంటే 21,23,25,27,29 రాత్రులు) సంభవిస్తుంది.

## జకాత్

రమజాన్ నెలలో మరొక విశేషం ఉంది. అది ఏమిటంటే అత్యధిక దానధర్మాలు చేయడం. సంపాదనా పరులైనవారు, సంపన్నులైనవారు 'జకాత్' (దానం) ఆచరించాలని ఖురాఆన్ బోధిస్తోంది. ఆస్తిలో నుండి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని జకాత్ అని అంటారు. దీనిని పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు సంవత్సరాంతంలో మిగిలిన తన సంపదలో నుండి రెండున్నర శాతం (2.5%) చొప్పున ధన, వస్తు, కనకాలలో నుండి నిరుపేదలకు దానంగా యిస్తారు. పేదవారు కూడా అందరితో పాటు పండుగను జరుపుకొవడానికి, సంతోషంలో పాలుపంచుకునేందుకు ఈ జకాత్ ఉపయోగపడుతుంది.

## ఫిత్రా

జకాత్‌తో పాటు ఫిత్రా దానానికి రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత వుంది. మూడు పూటల తిండికి, ఒంటినిండా బట్టకు నోచుకోక పేదవారు ఎంతోమంది వున్నారు. ఇలాంటి దీనస్థితిలోని అభాగ్యులకు, పేదవారికి పండుగ సందర్భంలో దానం చేయాలని ఇస్లాం బోధిస్తుంది. ఉపవాసవ్రతాలు విజయవంతంగా ముగిసినందులకు దేవుడి పట్ల కృతజ్ఞతగా పేదలకు ఈ ఫిత్రాదానం విధిగా అందజేస్తారు. ఈ ఫిత్రాదానంలో దాదాపు 50 గ్రాములకు తక్కువ రెండు కిలోల గోధుమలను గానీ, దానికి సమానమైన ఇతర ఆహార ధాన్యాలను గానీ, దానికి సమానమైన ధనాన్ని గానీ పంచిపెట్టాలి. ఈ దానం కుటుంబంలోని సభ్యులందరి తరపున పేదలకు అందజేయాలి. దీని వలన ఉపవాసాలలో జరిగిన సర్వపాపాలు క్షమించబడి పుణ్యం దక్కుతుందనే నమ్మకం వుంది.

ప్రవక్త ఫిత్రాదానాన్ని విధిగా నిర్ణయించడానికి కారణం- ఉపవాస నియమాన్ని పాటించే సమయంలో హృదయంలో కలిగే చెడు తలంపులు, ఆలోచనలు, నోటి నుండి వెలువడే అసత్యాలు, పనికిమాలిన మాటలు వంటి పొరపాట్లు జరుగవచ్చు. ఇలాంటి అనాలోచిత పొరపాట్లు అన్నీ ఫిత్రాదానం వల్ల క్షమించబడతాయి అన్ని. మహా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచరుడు అబ్దుల్లా బిన్ మసూద్ రదియల్లాహు అన్హు తెలిపారు.

## షవ్వాల్

ఈ విధంగా రమజాన్ నెల అంతా పవిత్ర కార్యక్రమాలతో ముగుస్తూనే షవ్వాల్ నెల వంక ప్రత్యక్షమవుతుంది. ఈ నెలవంక దర్శనమిస్తూనే ముస్లిం సోదరులు నెల రోజులుగా పాటిస్తున్న తమ ఉపవాస వ్రతాన్ని విరమించి, మరుసటి రోజు రమజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, సంతోషానందాలతో జరుపుకుంటారు. షవ్వాల్ నెల మొదటి రోజున జరుపుకునే రమజాన్ పండుగను ఈదుల్ ఫితర్ అని అంటారు.

ఈ పండుగను పేద, ధనిక తేడా లేకుండా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. రమజాన్ పండగ రోజు ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి పండుగ నమాజును ఊరి బయట నిర్ణీత ప్రదేశాలైన ఈద్‌గాహ్‌లలో చేస్తారు.

అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ (శుభాకాంక్షలు) తెలుపుకుంటారు. ఈ నమాజ్ కోసం వెళ్లడానికి ఒక దారి, మరలి రావటానికి మరొక దారి ఎన్నుకోవటం సున్నత్ అంటే (ప్రవక్త గారి పద్ధతి). ఈ విధంగా పవిత్ర ఆరాధనలకు ధార్మికచింతనకూ, దైవభీతికి, క్రమశిక్షణకూ, దాతృత్వానికి రమజాన్ నెల ఆలవాలం అవుతుంది. మనిషి సత్ప్రవర్తన దిశలో సాగడానికి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన మార్గాన్ని రమజాన్ సుగమం చేస్తుంది.

*- షేక్. ముస్వర్ అహ్మద్*
*సి.డి. యస్. టిసిపార్డ్*



Sthanika_June15color.indd 22 27/06/15 5:00 PM

# మన కుంరం పులి

**గూగుల్‌లో 'Komaram' అని టైప్ చేయగానే 'Komaram Puli అని వస్తుంది. టైప్ చేయగానే ప్రారంభ అక్షరాల నుంచి పాపులర్ నేమ్ (సెర్చ్ కీ)ని చూపించడం గూగుల్ స్టైల్.**

**మన కుంరం భీము నిజంగా పులి. కానీ గూగుల్‌లో అదొక సినిమా పేరు.. ఒక సినిమాకున్న పాపులారిటీ మన వీరునికి లేదు. (ఇందులో గూగుల్ తప్పు ఏమీలేదు)**

తప్పంతా మనదే.

మన గొప్పతనం గురించి, మన వారి వీరగాథల గురించి మనం ఎంతగా రాసుకుంటే అంతగా గుర్తిస్తుంది గూగుల్. గూగుల్ అంటే ప్రపంచం. గూగ్లింగ్ ప్రపంచంలో చాలామంది చేసే పనే. గోండుల హక్కుల సాధన కోసం జంగ్ సైరన్ మోగించిన మన పోరాట యోధుని గురించి ఈ ప్రపంచానికి తెలియాలి. ఆ మహావీరుని పోరాట పటిమ, అరాచక శక్తులపై పూరించిన సమర శంఖం గురించి ఈ-తరం తెలుసుకోవాలి.

ఈ-తరం అంటే? యువతరం. పైగా యంగ్ తరంగ్‌లం అని చెప్పుకుంటాం కదా. మనకు పుస్తకాలు (పాఠ్య పుస్తకాలు కాదు) చదివే అలవాటు ఎక్కడుంది చెప్పండి? వీరుల గురించి తెలుసుకునే తీరిక ఏదుంది?

ఒక మగధీర, ఒక బహుబలి మీద ఉన్న ఆసక్తి తప్పు. సినిమాగా వస్తేనే ఆసక్తా? కుంరం భీము జీవితం సినిమాకి ఏమాత్రం తగ్గని వీరగాథ.

ఇంతకీ ఏవరీ కుంరం భీము? ఆయన చేసిన త్యాగమేంటి? ఆయన గురించి మనకు తెలిసిందెంత? తెలియాల్సింది ఇంకా ఉందా?

పోనీ.. గూగుల్‌లోకి వెతికి చూద్దామా?

ఏమొస్తుంది...

మొదటగా ఇంగ్లీష్ వికీపీడియా..

కొమరం భీమ్

బార్న్: 22 అక్టోబర్ 1901

డెత్ : 19 అక్టోబర్ 1940

అదే తెలుగు వికీపిడియాలో..

జననం: సెప్టెంబరు 27, 1900

మరణం: సెప్టెంబరు1, 1940

ఇంగ్లీషు.. తెలుగు... రెంటినీ పోల్చి చూడండి..!! ఇందులో దేన్ని నమ్మాలి?

అసలు వికీపిడియానే పూర్తిగా నమ్మొద్దు. ఎందుకంటే దీన్ని ఎవరైనా ఎడిట్ చేయొచ్చు.

ఇంతకీ వాస్తవమేంటి?

మరణం: 01-09-1940

ఇది ఆదిలాబాద్ జిల్లా కెరమెరి మండలం జోడెఘాట్‌లో ఉన్న గోండు రత్న అమరవీరుడి స్మారకస్తూపం మీద ఉంది.

కానీ (అక్టోబర్ 8న) ఆయన వర్ధంతి జరుపుతున్నారేమిటి?

ఇది తెలియాలంటే అసలు కుంరం భీము గురించి తెలుసుకోవాలి.

ఇప్పుడు ఎనిమిదో తరగతి చదువుతున్న పిల్లలను అడగండి చెబుతారు. లేదంటే తొమ్మిదో తరగతి సాంఘిక శాస్త్రం తెరవండి.


జల్, జమీన్, జంగల్.. అంటూ ఒక్క నినాదంతో.. లక్షల వోల్టుల విచ్ఛేదనం.. విస్ఫోటనం సృష్టించిన వీరుడాయన.

హైదరాబాద్ విముక్తి కోసం.. అసఫ్ జహి రాజును గడ గడలాడించిన పోరాట వీరుడు... ఒక గిరిజన నాయకుడు. మాత్రమే కాదు.. ఆయన ప్రపంచానికే ఉద్యమ స్ఫూర్తి నింపిన విప్లవ వీరుడు.

కుంరం భీము ఉద్యమ ప్రస్థానాన్ని తెలుసుకోవడానికి ఆస్ట్రేలియన్ ఎథనాలజిస్ట్ హైమన్‌డార్ఫ్‌ను బ్రిటీష్ ప్రభుత్వం పంపించింది. డార్ఫ్ మానవ విజ్ఞాన తత్త్వవేత్త. నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని కదిలించిన కుంరం భీము గురించి తెలుసుకునేందుకు 1940లో ఆదిలాబాద్ అడవుల్లో గడిపాడు. 1948లో ది రాజ్ గోండ్స్ ఆఫ్ ఆదిలాబాద్ అనే ఎథ్నోగ్రాఫిక్ నోట్స్ రాశాడు.

దటీజ్ కుంరం భీము. అందుకే ఆయన పోరాట పటిమను తెల్లదొరలు తెలుసుకోవాలనుకున్నారు.

మరి మనకేం తెలుసు? ఆయన అసలు పేరే కొసరుగా తెలుసు.



కొమరం.. కొమురం.. కుంరం.. ఇంతకీ ఏ భీమ్?

"గోండులలో కుమరం, కొమరం, కొమురం, కుంరం.. ఇలా 750 రకాల ఇంటి పేర్లు ఉన్నాయి. అందరూ కొమరం భీమ్, కొమురం భీమ్ అని రాస్తున్నారు. కానీ భీమ్.. నిజానికి కుంరం భీము. ఈ భీమ్‌లో కూడా 'మ'కు నకారపొల్లు రాయకూడదు. భీము అని మాత్రమే రాయాలి. భీము, సోము, రాము.. అని గోండులు ధీరత్వానికి చిహ్నంగా పెట్టుకుంటారు. పొల్లుతో ఆ వీరత్వాన్ని గుల్ల చేయొద్దు" అని చెప్పారు గోండీ రచయిత సీతారాము.

ఇలా తెలుసుకుంటూ పోతే భీము గురించి చాలానే ఉంది.

స్వాతంత్ర్యానికి పూర్వం దేశాన్ని తెల్లదొరలు,



Sthanika_June15BW.indd 17 27/06/15 4:43 PM

రాష్ట్రాన్ని నిజాం నవాబులు పాలిస్తున్న రోజులవి. అడవి తల్లి ముద్దు బిడ్డలైన ఆదివాసీలు బుక్కెడు బువ్వ కోసం కష్టాలు పడుతున్నారు. ప్రశ్నిస్తే హతమార్చడం.. నిజాం సర్కారు పాశవిక పాలనలో అడవంతా అల్లాడింది. ఆ అడవి బిడ్డల ఆక్రందనల నుంచి.. ఓ పున్నమి రాత్రి.. హోళీ పండుగనాడు పుట్టుకొచ్చిందో కొదమ సింహం. అతడే కుంరం భీము.

అమాయక గిరిజనుల కళ్లల్లో రుద్రజ్వాలలు రగిలించాడు. గిరిజనులను ఏకం చేసి అన్యాయానికి వ్యతిరేకంగా జోడెఘాట్ కొండల్లో రగల్ జెండా ఎగరేశాడు. పోలీసులను, అధికారులను బంధించి నిజాంకు సవాల్ విసిరాడు. నిజాం సర్కారుకు కొరకరాని కొయ్యగా తయారైన భీమును అణగదొక్కేందుకు పెద్ద ఎత్తున పోలీసులు జోడెఘాట్‌లో దిగారు.

ఓ పున్నమి రాత్రి... దొంగదెబ్బ తీసి కుంరం భీమును హతమార్చారు.

అదే ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి. (1.9.1940)

కుంరం భీము పుట్టింది పున్నమి నాడు.. వీర మరణం పొందింది పున్నమి నాడు. అందుకే పున్నమి అంటే ఆదివాసులకు పండుగ. భీము వాళ్లకు దేవుడు. ఆంగ్ల క్యాలెండర్లతో గోండులకు పనిలేదు.

గోండులకు ఆ పున్నమి గుర్తుంది..

అచ్చంగా 74 ఏళ్ల క్రితం నాటి పున్నమి.

'మా సంప్రదాయం ప్రకారం తిత్తు (తిథి) ల ఆధారంగా ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి నాడు మా ముత్తాత వర్ధంతి జరుపుకుంటాం' అని చెప్పాడు భీము ముని మనుమడు సోనేరావ్.

భీము చరిత్ర ఒక విప్లవ అధ్యాయం.

ఇప్పుడు నడుస్తున్నది మరో చరిత్ర..

మన రాష్ట్రం.. మన ప్రభుత్వం.. మన ఉత్సవాలు.. అందుకే..

ఓ యువకుడా! భీము రగిలించిన రగల్ జెండా గురించి తెలుసుకో. ఆ ఉద్యమ నినాదం.. నీలో నింపుకో.. చెయ్యెత్తి జై కొట్టు..

*– టిసిపార్థు*

# ఎసిడిటీ, గ్యాస్ట్రటిస్, అల్సర్ సమస్యలు దూరం

**ఎసిడిటీ, గ్యాస్ట్రటిస్, అల్సర్... ఈ మధ్యకాలంలో ఎవరినీ కదిలించినా ఇందులో ఏదో ఒక సమస్య ఉందనే చెప్తారు. జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లు ఈ సమస్యలను తెచ్చిపెడుతున్నాయి. అయితే హోమియోచికిత్స ద్వారా జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చని అంటున్నారు హోమియో వైద్య నిపుణులు.**

## ఎసిడిటీ, గ్యాస్ట్రైటిస్

జీవనశైలిలో మార్పులు అంటే సమయానికి భోజనం చేయకపోవడం, మసాలా, వేపుళ్లు ఎక్కువగా తీసుకోవడం, మాంసాహారం అధికంగా తినడం, మానసిక ఒత్తిడి, నిద్రలేమి వంటివి గ్యాస్ట్రైటిస్ సమస్యకు కారణమవుతాయి. అల్కహాల్ సేవించడం, గుట్కా తినడం కూడా కారణమే.

***లక్షణాలు:*** పుల్లటి తేన్పులు, వాంతులు, కడుపులో మంట, కడుపు ఉబ్బరం వంటి లక్షణాలుంటాయి. కొద్దిగా ఆహారం తీసుకున్నప్పటికీ లేకుండానే బరువు తగ్గిపోతుండటం వంటి లక్షణాలు ఉంటాయి. నాభి పైభాగంలో నొప్పి ఉంటుంది.

***చికిత్స:*** రోగి లక్షణాలు, శారీరక పరిస్థితిని పరిశీలించి మందులు ఇవ్వాల్సి ఉంటుంది. చికిత్స తీసుకోవడంతోపాటు జీవనశైలిలో మార్పులు చేసుకున్నట్లయితే మంచి ఫలితం ఉంటుంది. వేళకు భోజనం చేయడం, కారం, ఉప్పు, నూనె తగ్గించడం చేయాలి.

## అల్సర్స్ (గ్యాస్ట్రిక్, పెప్టిక్)

మ్యూకస్ మెంబ్రేన్ యందు పుండులాగా కావాడాన్ని అల్సర్ అంటారు. అల్సర్ ఏ భాగంలో అయితే ఆ పేరుతో పిలుస్తారు. ఆహారవాహికలో ఉన్నట్లయితే ఒసియోఫేగల్ అల్సర్, జీర్ణకోశంలో ఉన్నట్లయితే గ్యాస్ట్రిక్ అల్సర్ చిన్న పేగు మొదటి భాగంలో ఉన్నట్లయితే డ్యుయోడినల్ అల్సర్ అని పిలుస్తారు.

***లక్షణాలు:*** తినేముందు లేదా తిన్న తరువాత కడుపులో నొప్పి, కడుపు ఉబ్బరంగా ఉండటం, పుల్లటి తేన్పులు, తలతిరగడం, వాంతులు వంటి లక్షణాలు ఉంటాయి. వ్యాధి ముదిరినపుడు రక్తంతో కూడిన వాంతులు, భరించలేని కడుపునొప్పి బరువు తగ్గిపోవడం జరుగుతుంది.

***చికిత్స:*** అల్సర్‌ను సమూలంగా తొలగించే మందులు హోమియోలో ఉన్నాయి. ఆహారపు అలవాట్లు మార్చుకొని క్రమం తప్పకుండా మందులు వాడినట్లయితే శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

## అమీబిక్ డీసెంట్రి

కలుషిత నీరు తాగడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, కలుషిత ఆహారం వల్ల అమీబియాసిస్ వస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది.

***లక్షణాలు:*** కడుపులోనొప్పి, పదేపదే విరేచనలకు వెళ్లడం, జిగురు, రక్తంతో కూడిన మలం, నీరసం, కాళ్లు, చేతులు లాగడం వంటి లక్షణాలు ఉంటాయి. కడుపులో ఏదో లాగుతున్నట్లుగా ఉంటుంది. మలం జిగటగా ఉండటం, రక్తం పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

***హోమియో చికిత్స:*** జిగట విరేచనాల సమస్యకు హోమియోలో మంచి మందులు అందుబాటులో ఉన్నాయి.

*– డాక్టర్ రవికిరణ్*



Sthanika_June15BW.indd 18 27/06/15 4:43 PM

# మిషన్ కాకతీయవలే భూపంపిణీ

**రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ భూమిని జాతీయం చేయాలన్నారు. సమగ్రమైన భూ సంస్కరణల్లో భూ పంపిణీ లేదా భూ కొనుగోలు ఒక భాగమే. భూమి లేని పేదలకు అనుకూలంగా అన్ని భూమి సంబంధాలు, ముఖ్యంగా ఉత్పత్తి సంబంధాలు పునర్నిర్మించడమే నిజమైన అర్థంలో భూ సంస్కరణలని ఎస్.ఆర్.శంకరన్ అభిప్రాయపడ్డారు. తెలంగాణలో మహత్తర సాయుధ రైతాంగ పోరాటం భూమిపై హక్కుల కోసమే జరిగింది. ఆచార్య వినోబా భావే తెలంగాణ నుంచే భూదానోద్యమాన్ని ప్రారంభించారు.**

ఒక్కమాటలో చెప్పాలంటే భూమి సాధన పోరాటాలు, దున్నే వారికి భూమి తదితర రూపాల్లో జరిగిన ఉద్యమాలు, ప్రయత్నాలతో తెలంగాణకు అవినాభావ సంబంధం ఉన్నది. స్వాతంత్ర్యానంతరం నుంచి ఇప్పటి వరకు భూ సంస్కరణలు, భూ చట్టాలు అమలు చేశారు. అయినప్పటికీ నేటికి తెలంగాణలో లక్షలాది కుటుంబాలకు భూములు లేవని, కనీసం ఇంటి స్థలాలు లేనివారున్నారు. ఇందులో ఎస్సీ, ఎస్టీలే అధిక సంఖ్యలో ఉన్నారని అనేక అధ్యయనాలు వెల్లడించాయి.

అనేక ఉద్యమాలు, అనన్య త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తొలి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణను పునర్నిర్మాణానికి అడుగులు వేస్తున్నది. అనేక అకాంక్షలతో ఏర్పడిన రాష్ట్రంలో భూమి సమస్య పరిష్కారమై భూమి హక్కులు వస్తాయని దళిత, గిరిజనులు ఆశిస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం భూమిలేని నిరుపేద దళిత వ్యవసాయాధారిత కుటుంబాలకు భూమి కొనుగోలు పథకాన్ని అమల్లోకి తెస్తూ జీవో తెచ్చింది. జీవో విడుదలకు ముందు ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో, దళిత మేధావులతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. గతంలో చేసిన భూ పంపిణీపై, కొనుగోలుపై సమీక్ష జరిపారు. తెలంగాణ జనాభాలో దళితులు సుమారు 15.14 శాతం ఉన్నారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న చాలా కుటంబాలకు భూమి లేక వ్యవసాయ కూలీలుగా, వెట్టిచాకిరి చేస్తున్నారని జీవోలో పేర్కొన్నారు.

అంటరానితనం, వివక్ష నుంచి దళితులను అభివృద్ధి వైపు, ఆత్మగౌరవంతో జీవించే విధంగా భూ పంపిణీ చేస్తామని తొమ్మిది మార్గదర్శకాలు ప్రకటించింది. అసలే భూమి లేని కుటుంబాలకు మొదటి దశలో మూడు ఎకరాల భూమిని అందజేయాలని, అర ఎకరం, ఎకరం, ఎకరంన్నర, రెండు ఎకరాలు, రెండున్నర ఎకరాలు ఉన్న కుటుంబాలకు మూడు ఎకరాలకు నింపాలని ఆదేశించింది.

సెర్ప్ గుర్తించిన పేద, నిరుపేదల నివేదికల ఆధారంగా జిల్లా కలెక్టర్లు భూమిలేని వారిని గుర్తించి, మహిళల పేరు మీద పట్టాలు అందజేయాలని స్పష్టం చేసింది. భూమిని సాగులోకి తేవడానికి సమగ్రమైన ప్యాకేజీని అమల్లోకి తెచ్చింది. సాగు నీటి వసతి, డ్రిప్, విత్తనాలు, వ్యవసాయ ఖర్చులు, ఎరువులు, మందులు, విద్యుద్దీకరణ, బోర్ పంపులు అందజేయాలని, ఒక సంవత్సరం వరకు ఈ మద్దతును కొనసాగించాలని, భూ హక్కుదారుడి ఖాతాలోకి ఆ మొత్తం ఖర్చులను జమ చేయాలని ఆదేశించింది.

2015 ఆగస్టు 15న స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో గోల్కొండ కోట నుంచి దళితులకు ప్రభుత్వం భూ పంపిణీ / కొనుగోలు పథకానికి శ్రీకారం చుట్టింది.

2014-15 బడ్జెట్‌లో భూమి కొనుగోలుకు వెయ్యికోట్లు కేటాయించింది. ఏప్రిల్ 10 నాటికి ఎస్సీ కార్పొరేషన్ లెక్కల ప్రకారం 841 కుటుంబాలకు 2217.37 ఎకరాలను పంపిణీ చేసింది. ఇందులో మెదక్ జిల్లా ప్రథమస్థానంలో ఉన్నది. 238 కుటుంబాలకు 570 ఎకరాలు పంపిణీ చేశారు. అయితే సాగు భూములను గుర్తించడంలో సమస్యలున్నాయని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించారు. ప్రజాప్రతినిధులు ఈ పథకం విజయవంతంగా ముందుకుపోయే విధంగా సహకరించాలని కోరారు.

2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో మొత్తం దళిత జనాభా సుమారు 54 లక్షలు. ఇందులో గ్రామీణ ప్రాంతంలో తొమ్మిది లక్షల కుటుంబాలున్నాయి. అయితే భూమి కొనుగోలుతో పాటు ప్రభుత్వ భూముల పంపిణీకి శ్రీకారం చుట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నది. బడ్జెట్‌లో భూ కొనుగోలుకు కేటాయించిన మొత్తాన్ని ఖర్చు చేయలేకపోయింది. భూమిలేని నిరుపేద దళితులకు భూమి అందించాలనే ప్రభుత్వం ప్రయత్నం అమలు కావాలంటే సంకల్పంతో పాటు అందుబాటులో భూమి అవసరం.

భూమిలేని దళిత కుటుంబాలకు నిర్ధిష్ట కాలపరిమితితో భూమి కొనుగోలు, భూ పంపిణీ జరిగేలా చూడాలి. భూ హక్కుదారులకు అన్ని భూ హక్కు పత్రాలను, భూ పంపిణీ సమయంలోనే అందజేయాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం కూడా భూ కొనుగోలు చేయడానికి నిధులను పెంచాలి. వ్యవసాయేతరుల చేతుల్లో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, భూమిలేని నిరుపేదలకు పింపిణీ చేయాలి. మార్కెట్ ధరలకంటే ఎక్కువ మొత్తంలో భూములు కొనుగోలు చేసే అక్రమార్కులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

'మిషన్ కాకతీయ' లాగా దళితులకు భూమి కొనుగోలు పథకాన్ని అమలు చేసినప్పుడే దళితులకు భూమి దక్కుతుంది. ఈ పథకం లక్ష్యం నెరవేరే అవకాశం ఉంటుంది.

*- పి. శంకర్*



Sthanika_June15BW.indd 19 27/06/15 4:43 PM

# స్త్రీలల్లో రొమ్ము క్యాన్సర్ అపోహలు–వాస్తవాలు



**నేటి సమాజంలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ అనేది ప్రధాన సమస్యగా మారింది. ఈ వ్యాధి గురించి మహిళల్లో అనేక అనుమానాలు, అపోహలు ఉన్నాయి. సాధారణంగా స్త్రీలలో రొమ్ముల్లో కనిపించే కణుతులను/ గడ్డలను రొమ్ము క్యాన్సర్‌గా భావించి భయాందోళనకు గురువుతుంటారు. దానితో వారిలో తీవ్రమైన మానసిక ఆందోళన ఏర్పడుతుంది.**

అలాంటప్పుడు ఎలాంటి భయాందోళన చెందకుండా ముందుగా వారికి రొమ్ముల్లో ఏదైనా గడ్డలుగా అనిపిస్తే వెంటనే డాక్టరును సంప్రదించి పరీక్ష చేయించుకోవాలి. ఒకవేళ అది నిజంగా రొమ్ము క్యాన్సర్ అని తేలితే, నేడు ఆధునిక సాంకేతిక పరికరాల ద్వారా ఒక సరికొత్త వైర్‌లెస్ పరికరాన్ని అమెరికా, భారత్‌లలో జులై నుంచి అందుబాటులోకి తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నారు. అమెరికాలోని డ్రెకెల్స్ విశ్వవిద్యాలయ పరిశోధనల ద్వారా 'ఐ–బ్రెస్ట్ ఎగ్జామ్' అనే పరికరాన్ని తయారుచేసి దాని ద్వారా సులభంగా రొమ్ము క్యాన్సర్‌ను పరీక్ష చేయడానికి, వ్యాధి నిర్ధారణ చేయడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందని భావిస్తున్నారు.

గ్లోబల్ బర్డెన్ ఆఫ్ క్యాన్సర్ – 2013 వారు నిర్వహించిన నివేదిక ప్రకారం 1990లో మొత్తం మరణాలలో 12% గా ఉన్న ఈ క్యాన్సర్ మరణాలు 2013 నాటికి 15% గా పెరిగాయని పరిశోధనలలో తెలియచేశారు.



మనదేశంలో రొమ్ము క్యాన్సర్ మరణాలు 60% గా వున్నాయి. ఈ నివేదిక ప్రకారం 2013లో రొమ్ము క్యాన్సర్ కారణంగా మరణించిన వారి సంఖ్య 47,587 మంది. మనదేశంలో అత్యధికంగా మహిళలో మరణాలకు కారణమవుతున్న క్యాన్సర్‌లలో రొమ్ము క్యాన్సర్ అగ్రస్థానంలో వుంది. విదేశాలలో 40–50 సంవత్సరాల మధ్యగల స్త్రీలలో కనిపిస్తే, మనదేశంలో 25–50 సంవత్సరాల మధ్య వయస్సుగల మహిళల్లో అత్యధికంగా రొమ్ము క్యాన్సర్ బారినపడుతున్నారు.

గత కొంత కాలంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కంటే అత్యధిక మహిళలు రొమ్ము క్యాన్సర్‌తో ప్రాణాలు కోల్పోతున్నారని తేలింది. గుండెపోటు తరువాత ఈ రొమ్ము క్యాన్సర్‌తో మరణించే వారే ఎక్కువగా వున్నారు.

### రొమ్ము క్యాన్సర్ – అపోహలు

సహజంగా స్త్రీలలో ఈ క్యాన్సర్ వయస్సు మళ్లిన వారిలోనే వస్తుందని అపోహ వుంది. కాని చిన్న వయస్సులో కూడా ఇది రావడానికి ఎక్కువ అవకాశాలున్నాయి. కొంతమంది స్త్రీలు తమ రొమ్ములలో వున్న చిన్న, చిన్న కణుతులను/నిపుల్స్ నుంచి వచ్చే స్రావాల ద్వారా తమకు రొమ్ము క్యాన్సర్ సోకుతుందని భయపడుతుంటారు. కాని అది అపోహ మాత్రమే.

సాధారణంగా రొమ్ము క్యాన్సర్ అనేది కణుతుల రూపంలో బయటపడుతుంది. ఈ కణుతులు నొప్పిలేకుండాను, గట్టిగాను, సమానమైన అంచులు లేకుండా వుంటాయి. మరి కొన్ని సార్లు మెత్తగాను, సమానంగాను వుంటాయి. ఇలాంటి సమయంలో ముఖ్యంగా స్త్రీలు గుర్తించాల్సిన విషయం ఏమటంటే సుమారుగా రొమ్ములల్లో వచ్చే గడ్డలు 80% వరకు ఎటువంటి హాని కాని, అనారోగ్యానికి కాని గురి చేయవు.. అలాగే స్త్రీల చనుమొనలు నుంచి ఎర్రని రక్తం లాగా స్రావాలు వచ్చినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించి తగు సూచనలు పాటించాలి.



Sthanika_June15BW.indd 20 27/06/15 4:43 PM

## రొమ్ము క్యాన్సర్ గుర్తించడానికి సూచనలు

* రొమ్ములలో సాధారణ స్థాయి మార్పులు కన్నా అసాధారణ స్థాయిలలో మార్పులు కనిపించినప్పుడు.
* రొమ్ము మొత్తం లేదా కొంచెంగా వాచి వుండటం, రొమ్ముల్లో గడ్డలు ఏర్పడటం, రొమ్ము దగ్గర చర్మం దురదగా వుండటం.
* చనుమొనలు లేదా రొమ్ము యొక్క చర్మం దళసరిగా మారటం, లేదా ఎర్రగా మారి బొబ్బలు రావటం.
* రొమ్ముల్లో నొప్పి, చనుమొనల్లో నొప్పి లేదా చనుమొనలు లోపలికి కుచించుకు పోవటం.
* రక్తం లాగా ఎర్రగా ద్రవాలు/స్రావాలు కారటం.
* చంకలు క్రింద గడ్డలు ఏర్పడటం.

పైన తెల్పిన సూచనలు ద్వారా ఈ రొమ్ము క్యాన్సరును ముందుగానే వ్యక్తిగతంగా ఎవరికి వారే గుర్తించవచ్చు. పై లక్షణాల్లో ఏ ఒక్క లక్షణం కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించి తగు పరీక్షలు చేయించుకోవాలి. ఈ వ్యాధిని ఎంత ముందుగా గుర్తించగలిగితే అంత సులువుగా చికిత్స చేయవచ్చు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడానికి ఎప్పటికప్పుడు పరీక్ష చేయించుకోవటమే సరైన మార్గం.

20 సంవత్సరాలు దాటిన స్త్రీలు ప్రతినెలా స్థనాలను స్వయంగా పరీక్షించుకోవాలి. 20-40 సంవత్సరాలు వయస్సు గల స్త్రీలు ప్రతి 3 నెలలకొక సారి వైద్యులను కలసి స్థనాలను పరీక్ష చేయించుకోవాలి. 40 సంవత్సరాలు పైబడిన స్త్రీలు ప్రతి సంవత్సరం పరీక్షలు చేయించుకోవాలి.

40-49 సంవత్సరాల మధ్యగల స్త్రీలు ప్రతి రెండు సంవత్సరాల కొకసారి డిజిటల్ మోమోగ్రఫీ ద్వారా పరీక్ష చేయించుకోవాలి. డిజిటల్ మోమోగ్రఫీ అనేది డిజిటల్ రెసెప్టర్ మరియు కంప్యూటర్‌కి అనుసంధానం చేసిన ఆధునిక ఎక్సరే మిషన్. మనకున్న అపోహలు, వాస్తవాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

***అపోహ:*** రొమ్ముల్లో వచ్చే గడ్డలలో ఎక్కువ భాగం క్యాన్సరే

***వాస్తవం:*** సాధారణంగా వచ్చే 10 గడ్డలలో 9 క్యాన్సర్ కావు. కాని, గడ్డ ఏర్పడినట్లు భావించిన తక్షణం డాక్టరును సంప్రదించి, ఎటువంటి గడ్డో నిర్ధారించుకోవాలి.


***అపోహ:*** రొమ్ముల్లో క్యాన్సర్ సాధారణంగా వయస్సు మీరిన వారికే రావచ్చు.

***వాస్తవం:*** 80 శాతం రొమ్ము క్యాన్సర్‌లు 50 సంవత్సరాలు దాటిన స్త్రీలకే వస్తాయి. కాని రొమ్ము క్యాన్సర్ వయస్సుతో సంబంధం లేకుండా రావచ్చు. ఇటీవల 40 సంవత్సరాలు దాటిన స్త్రీలలో ఎక్కువగా కనబడుతుంది.

***అపోహ:*** కుటుంబంలో రొమ్ము క్యాన్సర్ ఉండటం, తరువాతి తరాల వారికి రావటంలో ప్రధాన పాత్ర పోషించవచ్చు.

***వాస్తవం:*** రొమ్ము క్యాన్సర్ సోకిన వారిలో చాలా ఎక్కువమంది కుటుంబ ఆరోగ్య చరిత్రలో ఇది లేనివాళ్లే. వారసత్వపరంగా 10 శాతం మందిలోనే కుటుంబ సభ్యులలో ఈ వ్యాధి లక్షణాలు ఉంటాయి.

***అపోహ:*** బిడ్డకు చనుబాలివ్వటం వల్ల ఆ తల్లికి రొమ్ము క్యాన్సర్ సోకదు. తల్లి పాలివ్వటం రొమ్ము క్యాన్సర్ కు ఒక నివారణ.




***వాస్తవం:*** తల్లి బిడ్డకు పాలివ్వటం నివారణ కాదు, రొమ్ము క్యాన్సర్ బారిన పడటాన్ని తగ్గిస్తుంది.

***అపోహ:*** రొమ్ములు పెద్దవిగా ఉండే స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ రిస్క్ ఎక్కువ.

***వాస్తవం:*** రొమ్ముల పరిమాణానికి క్యాన్సర్ సంబంధం లేదు.

***అపోహ:*** రొమ్ము క్యాన్సర్ ను ప్రారంభదశలో గుర్తించలేం.

***వాస్తవం:*** రొమ్ము క్యాన్సర్ ను ప్రారంభ దశలో గుర్తించ వచ్చు. ప్రారంభ దశలో గుర్తిస్తే, చికిత్స చేయడం పూర్తిగా నయం చేయటం సాధ్యం.

పైన తెల్పిన వాస్తవాలు తెలుసుకొని, ఒక వేళ రొమ్ములో క్యాన్సర్ సోకిందని, కాబట్టి రొమ్మును తొలగిస్తారని ఆందోళన చెందనవసరం లేదు. ప్రస్తుతం వైద్య విధానంలో రొమ్మును తొలగించకుండానే చికిత్స చేసే విధానాలున్నాయి. ఈ విధానాన్ని బ్రెస్ట్ కన్జర్వేషన్ (Breast Conservation) సర్జరీ అని పిలుస్తారు. మోమోగ్రామ్ అనే వైద్య విధానం వల్ల ఈ రొమ్ము క్యాన్సర్‌ను చాలా వరకు అత్యంత విశ్వసనీయంగా చేయటం జరుగుతుంది.

చిన్న, చిన్న గడ్డలు/కణుతులు రొమ్ములలో వచ్చినా, భయాందోళనకు గురికాకుండా వైద్యున్ని సంప్రదించి తగు సూచనలు, సలహాలు పొందాలి. అదే విధంగా రొమ్ము క్యాన్సర్ పై ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు అనేక అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.

రొమ్ము క్యాన్సర్ తొలిదశ గుర్తించటం వాటిల్లో పాల్గొని ఉన్న అనుమానాలను డాక్టరుకు తెలియచేసి వారి సూచనల మేరకు తగు పోషక ఆహారం, అలవాట్లను పాటించినట్లయితే మంచి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించిన వారమవుతూ, రొమ్ము క్యాన్సర్ నుంచి బయటపడినవారమవుతారు.

***- డా॥.కె. నాగేశ్వర రావు***
*రీసెర్చ్ అసోసియేట్, సి.డి.యస్ - సిపార్డ్*



Sthanika_June15BW.indd 21 27/06/15 4:43 PM

# పేదరికం - విశ్లేషణ

**సమాజంలోని కొన్ని వర్గాల ప్రజలు తమ జీవితానికి అవసరమైన కనీస ప్రాథమిక సౌకర్యాలను కూడా తీర్చుకోలేని స్థితిని పేదరికం అంటారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో అధికశాతం జనాభా కనీసం అవసరాలు పొందలేని స్థితిలో ఉంటారు. అధిక పేదరికం అనేది అభివృద్ధి చెందుతున్న దేశాల ఒక లక్షణం.**

భారతదేశ ప్రజల పేదరికం తీవ్రతను దాదాబాయి నౌరోజీ 1900 సంవత్సరం ప్రాంతంలో తన పుస్తకంలో Poverty and un British Rul in India (పేదరికం-చెడు బ్రిటీష్ పాలన)లో పేదరిక తీవ్రతను తెలియజేశాడు. అధిక జనాభా వలన, నిరక్షరాస్యత లేదా అల్ప విద్యవలన, అసంఘటితంగా ఉండటం వలన పేదవారు దోపిడీకి గురి అవుతున్నారు. పేదరికం పరిణామాత్మకమేగాకుండా చలనాత్మకం కూడా. పేదరికం కూడా రెండు రకాలు-

1. సాపేక్ష పేదరికం. 2. నిరపేక్ష పేదరికం

**సాపేక్ష పేదరికం (Relative Proverty)** : దీని ప్రకారం దేశంలోని విభిన్న వర్గాలకు చెందిన ప్రజల ఆదాయాన్ని, వినియోగ వ్యయాన్ని గానీ పోల్చి తక్కువ ఆదాయాన్ని పొందుతున్న (లేదా) తక్కువ వినియోగ వ్యయాన్ని చేస్తున్న వారిని పేదవారుగా పరిగణి ఇస్తారు. ఈ విధంగా పేదరికాన్ని లెక్కకడితే దానిని సాపేక్ష పేదరికం అంటారు. సాధారణంగా ఈ విధానంలో ఎక్కువ ఆదాయస్థాయి గల 5 లేక 10 శాతం మంది ప్రజల జీవన స్థాయితో పోల్చి పేదరికాన్ని నిర్ణయించడం జరుగుతుంది. అయితే ఈ సాపేక్ష పేదరిక భావనను ఎక్కువగా సంపన్న దేశాలలోనే వినియోగిస్తారు. దీనినే అసమానతల పరిశీలన అంటారు.

**నిరుపేక్ష పేదరికం (Absolute Proverty) :** దీని ప్రకారం దేశంలోని ప్రజల కనీస అవసరాల పరిమాణాలను ముందుగా నిర్ణయించి, తర్వాత మార్కెట్ ధరల ఆధారంతో వాటి విలువను నిర్ణయించి, కరీస జీవనావసర వినియోగాన్ని నిర్ధారిస్తారు. ఈ కనీస జీవనాధార వినియోగ వ్యయస్థాయిని దారిద్ర్యరేఖ అంటారు. ఈ కనీస జీవనాధార వినియోగ వ్యయాన్ని కూడా చేయలేని స్థితిని నిరుపేక్ష పేదరికం అంటారు. భారతదేశంలోని పేదరికాన్ని నిరుపేక్ష పేదరికంగా వ్యవహరించవచ్చు.

నిరుపేక్ష పేదరికం ప్రకారం దేశంలోని ప్రజల కనీస అవసరాల పరిణామాలను ముందుగా నిర్ణయించి, తర్వాత మార్కెట్ ధరల ఆధారంతో వాటి విలువను నిర్ణయించి, తర్వాత మార్కెట్ ధరల ఆధారంతో వాటి విలువను నిర్ణయించి, కనీస జీవనావసర వినియోగాన్ని నిర్ధారిస్తారు. ఈ కనీస జీవనాధార వినియోగ వ్యయస్థాయిని దారిద్ర్యరేఖ అంటారు. ఈ కనీస జీవనాధార వినియోగ వ్యవయాన్ని నిర్ధారిస్తారు. భారతదేశంలో తిండి, ఇల్లు వంటి కనీస అవసరాలు లేక దుర్భరమైన జీవనాన్ని కొనసాగించే వారు ఉన్నందువల్ల భారతదేశంలోని పేదరికాన్ని నిరుపేక్ష పేదరికంగా వ్యవహరించవచ్చు.

పేదరికాన్ని ప్రాథమిక, ద్వితీయ పేదరికంగా కూడా వర్గీకరించవచ్చు. కనీస జీవితావసరాలను కూడా సంపాదించలేని స్థితిని ప్రాథమిక పేదరికం అనవచ్చు. కనీస జీవితావసరాలను కూడా సంపాదించలేని స్థితిని ప్రాథమిక పేదరికం అనవచ్చు. కనీస అవసరాలను తీర్చగలిగే ఆదాయాలను సంపాదించగలిగినప్పటికీ వారి ఆదాయాల కేటాయింపును సరిగా పంపిణీ చేయకపోతే దానిని ద్వితీయ పేదరికంగా అనవచ్చు.

## పేదరికాన్ని కొలిచే పద్ధతులు

***కనీసం జీవన వినియోగ స్థాయి:*** కనీస జీవన స్థాయిని కొనసాగించ డానికి అవసరమైన పోషక పదార్థాల స్థాయిని కనీస జీవన వినియోగస్థాయి అంటారు. కనీస జీవనాన్ని కొనసాగించడానికి వ్యక్తి ఒక రోజుకి కనీస కేలరీల శక్తినిచ్చే పోషక పదార్థాలు అవసరమవుతాయి. దండేకర్ మరియు నీలకంఠ రథ్ అనే ఆర్థికవేత్తలు పట్టణ ప్రాంతాల వారికి 2100 కేలరీలు, గ్రామీణ ప్రాంతాల వారికి 2400 కేలరీల శక్తికి సమానమైన పోషక పదార్థాలు ఒక రోజు వినియోగానికి అవసరమని తెలిపారు.దీని కంటే తక్కువ కేలరీలు తీసుకునే వారిని పేదరికంలో ఉన్నట్లుగా లెక్కకట్టవచ్చు.

***కనీస పోషక పదార్థాలు వ్యయం :*** కనీస పోషక పదార్థాల కోసం అవసరమయే వ్యయాన్ని ధరల సూచి సంఖ్యల ఆధారంగా చేసుకొని ఈ కనీస వినియోగ పోషక పదార్థాల ధరల రేఖలో మార్పులు చేయవలసి ఉంటుందని సూచించారు.

***తలసరి నెలసరి వినియోగ వ్యయం:*** తలసరి వినియోగ వ్యయం ద్వారా నెలసరి కనీస వినియోగ వ్యయాన్ని జీవనస్థాయిని పేదరికపు రేఖ ద్వారా వివరించవచ్చు.

## పేదరికం - కొలమానం (దారిద్ర్యరేఖ)

భారతదేశంలో పేదరికాన్ని నిర్వచించి, కొలిచే ప్రయత్నాన్ని తొలిసారి చేసింది. ప్రణాళికా సంఘం నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్. ఈ వర్కింగ్ గ్రూప్ పేదరికాన్ని కనీస జీవనస్థాయి రూపంలో నిర్వచించింది. ప్రైవేటు వినియోగానికయ్యే వ్యయాన్ని కూడా ఈ నిర్వచనంలో పరిగణలోకి తీసుకోవడం జరిగింది. ఈ దృక్పథం ప్రాథమిక అవసరాల దృక్పథానికి చాలా సన్నిహితంగా ఉంది. ప్రస్తుతం భారతదేశంలో పేదరికాన్ని కొలవడానికి దారిద్ర్యరేఖ భావనని ఉపయోగిస్తున్నారు. ఒక మనిషికి అవసరమయ్యే ఆహార పదార్థాల్ని కేలరీలలో నిర్ణయించి, సదరు ఆహారాన్ని మార్కెట్ ధరలలో కొనుగోలు చేయడానికయ్యే వినియోగ స్థాయిని దారిద్ర్యరేఖ అంటారు.

ఎవరి వినియోగస్థాయి లేదా ఆదాయస్థాయి అయితే ఈ రేఖ కంటే తక్కువగా ఉంటుందో వారిని పేదలుగా పరిగణిస్తారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌కు చెందిన పౌష్టికాహార నిపుణుల గ్రూప్ 1968లో కనీస తలసరి, కేలరీల వినియోగ ప్రమాణాన్ని ప్రతి మనిషి సగటున 2,250 కేలరీలుగా నిర్ధారించింది. దీనినే పట్టణ ప్రాంతాలలోని వ్యక్తులు



Sthanika_June15BW.indd 22 27/06/15 4:43 PM

# సంఘం శరణం గచ్ఛామి - సమాజానికి మార్గదర్శకం



**ఈ విశ్వంలో మానవ సంబంధాలన్నీ, మధురమైన బంధాలే. అయితే అరమరికల్లేని సంసారబంధాల మాధుర్యం, మహత్వం ఎంత గొప్పదైనా శాశ్వతం కాదు. ఎప్పుడో ఒకప్పుడు వియోగం తప్పదు అనే భావనలోంచి వచ్చిన విరక్తి సిద్ధార్థుని గౌతమి బుద్ధునిగా చేసింది. ప్రపంచానికి శాంతి, అహింసలను ప్రబోధించడానికి తథాగతుడిని చేసింది. మానవతకు నడవడికను నేర్పడానికి మార్గదర్శనం చూపిన బుద్ధుని సిద్ధాంతం తత్త్వవేత్తనూ, సంఘ సంస్కర్తనూ చేసింది.**

ప్రపంచమంతా దుఃఖమయం, దుఃఖానికి కారణం కోర్కెలు. అంతఃపురంలో దాగివున్నా మనల్ని బయటికి లాగి కర్మఫలాన్ని అనుభవించేలా చేసే భయంకర శక్తులు కోరికలు. కోరిక అనే గడియతో బంధింపబడిన అజ్ఞానపొరలనే తలుపులు కలిగిన ద్వారాన్ని ఉత్తమ, ఉదృతమైన ధర్మంతో చేధించి అంధకారంతో ఉన్న ప్రజలకు ముక్తిని ప్రసాదించిన ప్రదాతబుద్ధుడు.

అసలు దుఃఖం అనేది లేకపోతే దాని నివారణకై అన్వేషణ పరిశోధన చేసే బుద్ధుడనే వాడు ఉదయించేవాడు కాదు. భరతభూమిపై నిలబడి విశ్వానికి నైతికతను నేర్పిన 'బౌద్ధ' తత్త్వం అపూర్వమైన విమలజ్ఞానం. సంఘ పరిరక్షణ మానవీయ విలువలతోనే సాధ్యమని నిరూపించిన బుద్ధుని ఆలోచన విశ్వానికి గమ్యం.

మనిషిలో ఉండే తత్త్వం మానవత్వం, పశువుల్లో ఉండే తత్త్వం పశుత్వం. కానీ పాశవికంగా బతికే మానవతను తట్టిలేపి శాంతినీ, మైత్రినీ తెలియజెప్పాడు గౌతమబుద్ధుడు. ప్రతీ వ్యక్తి ఎదుటి వ్యక్తిలో మానవీయతను చూడగలిగితే మనిషిగా జీవించగలుగుతాడని, జీవితాన్ని గెలుస్తాడనీ ప్రబోధించడు. నైతిక జీవనమే జాతికి మనుగడకు మూల, కారణమని చెప్పిన బుద్ధుని బోధలు అనుసృజనలో, ఆలోచనలో ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

'బుద్ధం శరణం గచ్ఛామి.. ధర్మం శరణం గచ్ఛామి.. సంఘం శరణం గచ్ఛామి..' అనే బుద్ధుని తత్త్వాన్ని అర్థం చేసుకున్న సమాజం చింతనా సరళిలో అద్భుతమైన మార్పు చోటుచేసుకుంది. నేను, నాది అనే భావన కోరికల వలయంలో మనిషిని నెట్టివేస్తుందనీ, సంఘంతోనే మనుగడ అనే వాస్తవ చిత్రం సుసమాజ నిర్మాణాన్ని ప్రేమ, శాంతి, కరుణ లాంటి సద్గుణాల పునాదిపై సుస్థిరమవుతుందనే గౌతమబుద్ధుని ప్రబోధాన్ని తమదైన దృష్టిలో అన్వయించుకుంటే మానవత్వం నైతికతతో, ఆస్తికతతో నిండి సమాజానికి మార్గదర్శకం అవుతుంది.

**- ఎన్.పి.ఆర్**

2100 కేలరీలుగా, గ్రామీణ ప్రాంతాలలోని వ్యక్తులకు 2400 కేలరీలు నిర్ధారించింది. అప్పటినుంచి ఇప్పటి వరకు ఈ ప్రమాణాలనే దారిద్ర్య రేఖ నిర్ధారణను ప్రమాణంగా పరిగణిస్తున్నారు.

ఈ ప్రమాణం పనిచేసే మగవాడికి 3000 కేలరీలుగా, పనిచేసే మహిళకు 2900 కేలరీలుగా ఉంది. దారిద్ర్యరేఖను తొలిసారిగా కేలరీలకయ్యే వ్యయం రూపంలో లెక్కించిన ఆర్థికవేత్తలు దండేకర్ మరియు నీలకంఠ రథ్ (1971లో). ఈ కేలరీలనే రూపాయల్లోకి మార్చి దారిద్ర్యరేఖను ప్రణాళికా సంఘం నిర్ధారిస్తుంది. అఖిల భారత స్థాయి ధరల సూచిక ఆధారంగా కేలరీల విలువను రూపాయల్లోకి మారుస్తారు. అయితే ఇందుకోసం గ్రామీణ, పట్టణ వాసులకు వేర్వేరు ధరల సూచీలను ఉపయోగిస్తారు.

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీల వినియోగ ధరల సూచీని పట్టణ పేదరికం కోసం పట్టణ శ్రామికేతర ఉద్యోగుల వినియోగ ధరలు సూచీని పారిశ్రామిక కార్మికులకు వినియోగ ధరల సూచీని ఉపయోగిస్తారు. ఈ సూత్రాల ఆధారంగా ప్రణాళికా సంఘం ఎప్పటికప్పుడు దారిద్ర్యరేఖస్థాయి నిర్ధారిస్తుంది. నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనేషన్ ఎప్పటికప్పుడు దేశ వ్యాప్తంగా సర్వేలను నిర్వహించ గణాంకాలను సేకరిస్తుంది. ఈ సంస్థను 1950లో ఏర్పాటు చేశారు. ఈ గణాంకాల ఆధారంగా ప్రణాళికా సంఘం దేశంలో పేదరికం స్థాయిని అంచనా వేస్తుంది.

## దారిద్ర్యరేఖ

గ్రామీణ ప్రాంతాలలో ఒక వ్యక్తికి సగటున రోజుకి 2,400 కేలరీలు, పట్టణ ప్రాంతాలలో సగటున ఒక వ్యక్తికి రోజుకి 2,1000 కేలరీల శక్తిని ఇవ్వడానికి కావలసిన ఆహార అవసరాలను ఆధారం చేసుకుని, ప్రణాళికా సంఘం వారు దారిద్రరేఖను నిర్ణయించారు.

## పేదరికం అంచనాలు

మనదేశంలో అనేక మంది ఆర్థికవేత్తలు, సంస్థలు దారిద్ర్యాన్ని అధ్యయనం చేసి, అంచనాలు వేశారు. అయితే, వారి అంచనాలలో అనేక తేడాలున్నాయి.

***ఓఝా పేదరికం అంచనాలు :*** ఓఝా దారిద్రరేఖను మనిషికి శక్తినిచ్చే ఆహారాన్ని ఆధారం చేసుకుని నిర్ణయించాడు. సగటున మనిషికి రోజుకు 2,250 కేటరీలు శక్తినిచ్చే ఆహారము లభించని వారు దారిద్ర్యరేఖ దిగువనున్నారు. ఈ ఆహారం కోసం 1960-61 ధరలలో తలసరి వినియోగ స్వయం గ్రామీణ ప్రాంతాలలో రూ. 8-11 వరకు, పట్టణ ప్రాంతాలలో రూ. 15 రూ. 18 వరకు నిర్ణయించారు. 1960-61లో దేశం మొత్తంలో 190 మిలియన్లు: గ్రామీణ ప్రాంతాలలో 184 మిలియన్లు, పట్టణ ప్రాంతాలలో 6 మిలియన్లు పేదరికం ఉన్నట్లుగా నిర్ణయించారు.

◆



Sthanika_June15BW.indd 23 27/06/15 4:43 PM

# పంటలలో జీవన ఎరువుల వాడకం – మొక్కలకు కావాల్సిన సహజ పోషకాలు లభ్యం


**హైబ్రిడ్ వంగడాలు రసాయనిక ఎరువులకు విపరీతంగా స్పందించటం వలన రైతులు రసాయనిక ఎరువుల వాడకం అధికం అయింది. దీనివల్ల భూభౌతిక లక్షణాలు దెబ్బతిని భూసార నాణ్యత తగ్గుతుంది. దిగుబడి తగ్గుతుంది. దీన్ని అరికట్టడానికి ప్రకృతి సిద్ధంగా చాలా తక్కువ ఖర్చుతో తయారయ్యే జీవన ఎరువుల వాడకం ఆవశ్యం.**

సేంద్రియ వ్యవసాయ దిగుబడి పెంచడానికి, మొక్కకి కావలసిన పోషకాలు అందించడంలో ఈ జీవన ఎరువులు తోడ్పడతాయి. ఈ జీవన ఎరువులు వాతావరణం, భూమి నుండి లభ్యమయ్యే నత్రజని, భాస్వరం, పోటాష్ మొదలైనవి. పోషకాలను సహజ సిద్ధంగా మొక్కకు అందించే సూక్ష్మజీవులు.

## జీవన ఎరువుల రకాలు

ఇవి ద్రవరూపంలో గాని, పొడి రూపంలోగాని లభ్యమవుతాయి. వీటిని ఆఖరి దుక్కిలో పొలంలో తేమగా ఉన్నప్పుడు వేయడం వలన సూక్ష్మజీవుల సంఖ్య అధికమవుతుంది. దీనితోపాటు మొక్కకు కావలసిన పోషకాల లభ్యత కూడా అధికమవుతుంది.

నాణ్యమైన అవశేష రహిత సేంద్రియ వ్యవసాయం సాధించడానికి క్రింద పేర్కొనబడిన జీవన ఎరువులను ఉపయోగించాలి.



| జీవన ఎరువు | పంటలు | ద్రవరూపం | పొడిరూపం | వాడే విధానం |
|---|---|---|---|---|
| రైజోబియం | అపరాలు : పెసర్లు, మినుములు, కందులు | 200 మి.లీ./ఎకరం | 600గ్రా/హె.<br>1000గ్రా/హె. | విత్తనశుద్ధి |
| అజటొబాక్టర్ | ఆకుకూరలు, ప్రత్తి, కూరగాయలు | 200 మి.లీ. / ఎకరం | 500 గ్రా/హె.<br>2 కిలల /40–50 కి॥<br>పశువుల ఎరువు | విత్తనశుద్ధి<br>పొలంలో వెదజల్లడం |
| అసిటోబాక్టర్ | చెరకు, షుగర్ బీట్ | | 4 కిలోలు + 100 కి॥<br>పశువుల ఎరువు | పొలంలో వెదజల్లడం |
| అజోస్పైరిల్లం | వరి, చెరకు, ప్రత్తి మిర్చి, జొన్న, సజ్జ | 200 మి.లీ./ఎకరం | 2 కి +80–100 కి.<br>పశువుల ఎరువు | నారు ద్వారా అందించటం |
| ఫాస్ఫో బాక్టీరియాని ఫాస్ఫో ఫంగై | అన్ని రకాల పంటలు | | 2 కిలోలు + 100 కిలోల<br>పశువుల ఎరువు | పొలంలో వెదజల్లడం |
| పొటాష్‌ను ఉత్పత్తి చేయనవి | అన్ని రకాల పంటలు | | 2 కిలోలు + 100 కిలోల<br>పశువుల ఎరువు | పొలంలో వెదజల్లడం |
| జింకు కరిగించేవి | అన్ని రకాల పంటలు | | 2 కిలోలు + 100 కిలోల<br>పశువుల ఎరువు | సాయంత్రం వేళ పిచికారి చేయాలి. |
| అజోల్లా | వరి | | 15ట/హె<br>500 కి/హె.<br>(వరి) – 2 సార్లు | నాటిన 7 రోజులలో పొలంలో వెదజల్లాలి |
| నీలి ఆకుపచ్చ నాచు | | | 4–6 కి. + 40–50 కి.<br>పశువుల ఎరువు | పొలంలో వెదజల్లడం |



Sthanika_June15BW.indd 24 27/06/15 4:43 PM

★ నత్రజనిని స్థిరీకరించే జీవన ఎరువులు రైజోబియం, అజటోబాక్టర్, అసిటోబాక్టర్, అజోస్పైరిల్లం మొదలైనవి.
★ భాస్వరమును అందించే జీవన ఎరువులు ఫాస్ఫోబాక్టీరియా, ఫాస్ఫోఫంగై, ఫాస్ఫోమైకోరైజా
★ అజొల్లా
★ నీలి ఆకుపచ్చ నాచు
★ పొటాషియం ఉత్పత్తి చేసి మొక్కకు అందించేవి
★ జింక్‌ను కరిగించే సూక్ష్మజీవులు

## జీవన ఎరువులు వాడక విధానం

***విత్తన శుద్ధి:*** 200గ్రా జీవన ఎరువు. 10 కిలోల విత్తనాలకు ఉపయోగించాలి.

***నారు ద్వారా:*** 1/2 కిలోల (లేదా) 1 లేదా 2 కిలోల నత్రజని స్థిరీకరించే మరియు ఫాస్ఫోబాక్టీరియాను 5-10 లీ॥ నీటికి కలపాలి. (20-30ని॥ వేరును నానబెట్టాలి)

***వరిలో :*** 2 కిలోల నత్రజని(అజోస్పైరిల్లం) మరియు ఫాస్ఫోబాక్టీరియా జీవన ఎరువు (8-12గం॥ వరకు)

***పొలానికి నేరుగా అందించటం:*** 2-4 కిలోల జీవన ఎరువులు మరియు 2-4 కిలోల జీవన ఎరువులు మరియు 2 నుండి 4 కిలోల ఫాస్ఫోబాక్టీరియా + 50-100 కిలోల పశువులు/కోళ్ళ ఎరువు/ వానపాముల ఎరువుతో కలిపి 12 గంటల తరువాత పొలంలో వెదజల్లాలి

ఆమ్లపూరిత నేలలకు అధికంగా 25 కిలోల లైమ్ కలపాలి.

## జీవన ఎరువులు పనిచేయు విధానం

***రైజోబియం:*** ఇది ఏక కణ జీవి మనం అందించిన రైజోబియం మొక్కవేరు బుడిపెలను తయారుచేస్తుంది. ఇది మొక్కకు కావలసిన నత్రజనిని అమ్మోనియా ద్వారా అందిస్తూ దానికి కావలసిన ఆహారాన్ని మొక్కనుండి పొందుతూ సహజీవనం చేస్తుంది. దీనివల్ల వివిధ పంటల రకానికి సరిపోయే వేరు వేరు రైజోబియం రకాలను మొక్కలకు జీవన ఎరువుగా ఉపయోగించాలి.

***అజటోబాక్టర్:*** ఇది భూమి నుండి కావలసిన పోషకాలను సేకరిస్తూ గాలిలోని నత్రజనిని స్థిరీకరించి మొక్కకు అందించటమే కాకుండా మొక్క పెరుగుదలకు కావలసిన హార్మోన్లను విడుదలచేసి మొక్క పెరుగుదలను అధికం చేస్తుంది.

***అజోస్పైరిల్లం:*** ఇది రైజోబియం వలె ఏకకణ జీవి. ఇది మొక్క వేర్లకు దగ్గరగా ఉండి భూమి నుండి పోషకాలను సేకరిస్తూ నివసిస్తుంది. ఇది గాలిలోని నత్రజనిని స్థిరీకరించి మొక్కకు అందజేస్తుంది.



***నీలి ఆకుపచ్చనాచు:*** ఇవి స్వయం పోషక నత్రజని స్థిరీకరాలు. ఇవి వరిలో ఎక్కువగా వాడతారు. ఇవి వరి పంటలో నీటిపై నాచులాగా





తేలియాడుతూ గాలిలోని నత్రజనిని గ్రహించి, స్థిరీకరించి మొక్కకు అందజేస్తాయి. వీటిని వరిలో ఉపయోగించటం వల్ల భూసారం అధికం అవుతుంది.

***అజొల్లా:*** ఇది నీటిపై తేలియాడుతూ ఉండే ఫెర్న్ జాతి మొక్క. అజొల్లా ఆకులలో అనబీనా నివసిస్తూ నత్రజనిని స్థిరీకరిస్తాయి. నాస్టాక్ అనే నీలి ఆకుపచ్చ నాచు కూడా నత్రజనిని స్థిరీకరిస్తాయి.

## భాస్వరమును కరిగించి మొక్కకు అందించే సూక్ష్మజీవుల

ఇది నత్రజని జీవన ఎరువుల వలె మొక్కల కణాలలోని భాస్వరాన్ని లేదా మొక్కకు అందుబాటులో లేని భాస్వరంను మొక్కకు అందించటంలో బాగా ఉపయోగపడతాయి.

## జీవన ఎరువుల వలన లాభాలు

★ వాతావరణంలో వాయు రూపంలో ఉన్న నత్రజనిని తీసుకొని భూమిలో నిల్వచేయుట, మొక్కలకు అందించుట.
★ రసాయనికి ఎరువులతో పాటు జీవన ఎరువులు వాడటం వలన ఎరువుల వాడకం తగ్గటం, మరియు ధర తక్కువ.
★ కొన్ని జీవన ఎరువులు భూమిలో కరిగి, భాస్వరము, ధాతువుగా మార్చి మొక్కలు తీసుకోవడానికి దోహదపడతాయి.
★ కొన్ని సూక్ష్మజీవులు, హార్మోన్లు, విటమిన్లు, ఆక్సిన్లు విడుదలకు మొక్కల పెరుగుదలకు తోడ్పడుతాయి.
★ జీవన ఎరువులు వాడకం వలన 10-20% సగటున, పంట దిగుబడులను పెంచును.
★ కొన్ని సూక్ష్మజీవులు భూమిలో ఉన్నటువంటి వేరే సూక్ష్మజీవుల పెరుగుదల అభివృద్ధికి తోడ్పడుతాయి.
★ కొన్ని సూక్ష్మజీవులు భూమిలో ఉన్న పంటలకు హాని చేయు (వివిధ చీడపీడలకు గురిచేయు) సూక్ష్మజీవులను అణచివేయడమే కాకుండా వాటి నుండి పంటలను కాపాడును.
★ భూమి, భౌతిక స్వభావము కాపాడుటయే కాక భూమిలోని సత్తువను పెంచును.
★ మొక్కలకు కావలసిన పోషక పదార్థాలు తక్కువ ధరలో అందించుటయే కాక తరువాత పంటలకు కూడా పోషక పదార్థాలు భూమిలో నిల్వ ఉంచును.

***- డా॥ యస్. త్రివేణి***



Sthanika_June15BW.indd 25 27/06/15 4:43 PM

# హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి సంస్థ సాధించిన విజయాలు

**తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు టి.సి.పార్డు శాఖలు పలు పథకాలకు సంబంధించిన గ్రామీణాభివృద్ధి & పంచాయతీరాజ్ మెటీరియల్‌ను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించింది. వాటిలో ముఖ్యమైనవి తెలంగాణ తొమ్మిది జిల్లాల్లో సమగ్ర సర్వేకు కావలసిన మెటీరియల్‌ను ప్రశ్నావళిని అందించింది.**

వివిధ విధాన నిర్ణయాలు మీద కావలసిన అంశాలను టిసిపార్డు తయారుచేసింది. వాటిలో –

1. మన ఊరు–మన ప్రణాళిక
2. మన చెఱువు
3. త్రాగునీరు–సరఫరా
4. మన ఊరు – మన ఆరోగ్యం
5. మన ఆరోగ్యం
6. మన గ్రామసభ
7. మనపంచాయతీలు చేయవలసిన పనులు 29 అంశాలు
8. మన పాఠశాల – మన చదువు
9. మన హాస్టళ్ళు – సదుపాయాలు
10. మన వాతావరణం–తీసుకొనవలసిన జాగ్రత్తలు
11. అంగన్‌వాడీల అభివృద్ధి
12. వ్యవసాయాభివృద్ధి
13. విత్తనాలు–అభివృద్ధి
14. ఎరువుల వాడకం

ఈ అంశాల మీద ముఖ్యమంత్రి ఇంజనీర్లు విధాన నిర్ణయకర్తలు ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్ తదితరులతో సమావేశాలు నిర్ణయించారు.

పంచాయతీరాజ్ చట్టాన్ని తయారు చేయడం కోసం టిసిపార్డు అనేకసార్లు ఉన్నతస్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించి చట్టానికి కావలసిన అన్ని అంశాలను పొందుపరిచి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది.

*తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి సంస్థ సాధించిన విజయాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.*

- ✯ పంచాయతీరాజ్ చట్టంలో 1993 సవరణలననుసరించి గ్రామసభల నిర్వహణ, పీసాచట్టాన్ని అనుసరించి గ్రామసభలు ద్వారా ఆయా గ్రామాలకు కావలసిన అంశాలను టిసిపార్డు వికేంద్రీకరణ–పాలన విభాగం తయారు చేసింది దానిని ప్రభుత్వం ఆమోదించింది.
- ✯ గ్రామ పారిశుద్ధ్యం–నీటి వినియోగంపై టిసిపార్డు నీరు–సాంద్రత మీద కేంద్రం వారు బుక్‌లెట్‌లను తయారుచేసి కేంద్ర ఎంటిపిఆర్, యుఎన్‌డిపి వారికి సమర్పించడం జరిగింది. వాటిని ఆమోదించారు.
- ✯ టిసిపార్డు మీడియా– పబ్లికేషన్స్ వింగ్‌వారు ఎన్నో విషయాలపై గ్రామసభ 29 అంశాలు, పారిశుద్ధ్యం, కాలుష్యం, విపత్తుల నిర్వహణ తదితర అంశాలు మీద చిన్న చిత్రాలను తీసి ప్రభుత్వానికి సమర్పించగా వాటిని ఆమోదించారు.
- ✯ మన ఊరు–మన వాతావరణం కాలుష్యం నియంత్రణపై లఘుచిత్రాలను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. అదేవిధంగా అలాగే కాలుష్య నియంత్రణపై లఘు చిత్రాలను నిర్మించారు.
- ✯ గ్రామసభలో తీసుకొనవలసిన నిర్ణయాలు వాటి అమలుకు సంబంధించిన అంశాలపై 'కనవర్జెన్స్' అనే లఘు చిత్రాన్ని టిసిపార్డు నిర్మించింది. ఆ చిత్రాన్ని శిక్షణ తరగతుల్లో వాడుకోవడం జరుగుతుంది.
- ✯ టి సిపార్డులో ప్రణాళికలు వికేంద్రీకరణ పాలనాశాఖ వారు ఎంపిటిసి, జడ్‌పిసిలు, జడ్‌పి ఛైర్మన్‌లకు శిక్షణ నిచ్చి నూతనంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలో వచ్చిన మార్పులను గూర్చి శిక్షణలు ఇవ్వడం జరిగింది.
- ✯ టి సిపార్డులో జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణాధికారులకు, పంచాయతీ కార్య నిర్వహణాధికారులకు ప్రత్యేక శిక్షణనివ్వడం జరిగింది. స్థానిక స్వపరిపాలనను మరింత బలోపేతం అవ్వటానికి కావల్సిన నైపుణ్యాలను పెంపొందించడంలో టిసిపార్డు సఫలీకృతంగా శిక్షణలు నిర్వర్తించింది.

జిల్లా పరిషత్ అధ్యక్షులకు కూడా స్థానిక స్వపరిపాలలో ఒకరోజు శిక్షణనివ్వడం జరిగింది. టిసిపార్డు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు, శిక్షకులకు వసతులు ఏర్పాటు చేయడంలో ముందంజలో ఉంది.



Sthanika_June15BW.indd 26 27/06/15 4:43 PM

# అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో గ్రామ కార్యదర్శులు కృషి చేయాలి



**గ్రామాభివృద్ధే ధ్యేయంగా సమన్వయ, సహకారాలతో పనిచేస్తూ పంచాయతీ సర్పంచులను కలుపుకుంటూ, గ్రామ భాగస్వామ్యాన్ని నడిపించవలసిన అవసరం ఉందని, పంచాయతీ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ రేమండ్ పీటర్ అన్నారు. ఆయన మే 30న టి సిపార్డులో గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి ప్రసంగించారు.**

గ్రామ పంచాయతీ కార్యదర్శులుగా ఉన్నతస్థాయి విద్యావంతులు ఎంపికయ్యారు. అందువలన వారి సామర్థ్యాన్ని గ్రామాభివృద్ధికి హెచ్చించాలని కోరారు. రేమండ్‌పీటర్ తన అనుభవాలను వివరిస్తూ కొత్త రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు నడిపించాలనే అంశాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులతో పంచుకొన్నారు. ఒక లక్ష్యం దిశతో పని చేసినపుడు ఎవరికి తలవంచవలసిన అవసరం లేకుండా మన విధులను నిర్వహించవచ్చునని ప్రబోధించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత వారి చేతుల్లోనే ఉందన్నారు అదే విధంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిసిపార్డు కమీషనర్ అనిత రామచంద్రన్, ఐఎఎస్ మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం ఎన్నో సవాళ్ళతో కూడుకున్నదని వాటిని అధిగమించి ముందుకు సాగాలని ఆమె కోరారు.

సామాజిక తనిఖీ నిపుణురాలు సౌమ్య మాట్లాడుతూ, ఆడిట్‌కు తయారీగా మన పనులు ఉండాలని, అపుడే మన పనులు చేయటానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని టిసిపార్డ్ జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నిపుణులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**– సిఎం&పి**

సమర్థవంత ఫ్యాకల్టీ సభ్యులు, కన్సల్టెంట్లు, ఇతర పరిశోధక సిబ్బంది. శిక్షణా సిబ్బంది వీరందరు శిక్షణా సామర్థ్యాన్ని పెంపొందించడంలో సఫలీకృతం అవుతున్నారు.

తెలంగాణ రాష్ట్రానికి కావలసిన శిక్షణ సదుపాయాలను టిసిపార్డు అందిస్తుంది. తెలంగాణలో టిసిపార్డు ఒక ప్రిమియర్–శిక్షణ సంస్థ దీన్ని మరింతగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ కె.టి.ఆర్ ఆధ్వర్యంలోను గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రేమాండ్ పీటర్ ఐఎఎస్ గైడెన్సుతోను, టి.సిపార్డు కమీషనర్ శ్రీమతి అనిత రామచంద్రన్ ఆధ్వర్యంలో నడుస్తూ డిప్యూటీ కలెక్టర్స్ నుండి గ్రామ పంచాయతీ కార్యదర్శుల స్థాయి వరకు శిక్షణను అందిస్తూ విరాజిల్లుతుంది.

ఈ శిక్షణా సంస్థను జె.డి. కె. యాదయ్య ఆధ్వర్యంలో పాలన, శిక్షణను నడిపిస్తున్నారు. రానున్న రోజుల్లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అంశాల్లో సంపూర్ణమైన ప్రగతి సాధించడంలో టిసిపార్డ్ కీలకమైన పాత్ర పోషించనున్నది. టిసిపార్డ్ తెలంగాణ గ్రామీణాభివృద్ధిలో ఒక మైలురాయిగా మిగులుతుందని ఆశిద్దాం.

***– సి.ఎం.పి.***



Sthanika_June15BW.indd 27 27/06/15 4:43 PM

# కరీంనగర్ జిల్లా

**సయ్యద్ కరీముద్దీన్ ఖిలాదారు పేరుమీదుగా నామకరణం చేయబడినది కరీంనగర్ జిల్లా. పురాతన కాలం నుండి వేద అభ్యాసన కేంద్రంగా ప్రసిద్ధికెక్కినది.**

పూర్వం ఈ ప్రాంతానికి 'సబ్బినాడు' అని పేరు. కరీంనగర్ మరియు శ్రీశైలంలో దొరికిన, కాకతీయ రాజులు ప్రోల్ 2 మరియు ప్రతాపరుద్రుని శాసనాలు ఈ ప్రాంత ఘనమైన చరిత్రకు నిదర్శనాలు. కరినగరము కరి అనగా ఏనుగు. ఏనుగులు తిరిగే నగరం కావున ఈ నగరానికి కరినగరము అని పేరు వచ్చినది. కాలక్రమేనా కరీంనగర్ అని పిలువబడింది.

**నైసర్గిక స్వరూపం :** జిల్లాలో పర్వత శ్రేణులు, పీఠభూములు ఉన్నాయి. బాలాఘాట్ పర్వతశ్రేణికి చెందిన మూడు పర్వత పంక్తులు కందల్లు కొండలు, రా కొండలు ఉన్నాయి. తక్కిన తలభాగం పీఠభూమి, జిల్లాలో ఎక్కువగా దుబ్బునేలలు ఉన్నాయి. రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత కరీంనగర్‌లోని రామగుండం వద్ద నమోదవుతుంది. ఇక్కడ వేసవిలో ఉష్ణోగ్రత సుమారు 45 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు ఉంటుంది.

**రెవిన్యూ డివిజన్లు:** 4 ( కరీంనగర్, పెద్దపల్లి, మంథని, జగిత్యాల)

**రవాణా:** 1944 లో కరీంనగర్ పట్టణంలో తొలిసారిగా బస్సు తిరిగింది. ఒక్క డిపోతో ప్రారంభమైనది, ఇప్పుడు జిల్లాలో 111 డిపోలు ఉన్నాయి. జిల్లాలో 1310 కిమ.మీ.ల రోడ్లు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. మరియు 78 కి.మీ.ల ఈ జాతీయ రహదారి ఈ జిల్లా గుండా ప్రయాణం చేస్తుంది. రోజుకు 2,500 బస్సులు దాటి వెళ్ళే చురుకైన బస్సు స్టేషన్‌లలో కరీంనగర్ బస్‌స్టేషన్ ఒకటి.

ఇక్కడి నుండి హైదరాబాదు మరియు సికింద్రాబాదుకు మాత్రం వాల్వో బస్సుల వంటి అధునాతన బస్సులతో పాటు 300 బస్సులను నడుపుతుంటారు. అలాగే అదిలాబాదు, నిజామాబాదు, వరంగల్లు, ఖమ్మం, నల్గొండ, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, పిడుగురాళ్ళ మరియు ఒంగోలు, కావలి, కందుకూరు, నెల్లూరు, పుట్టపర్తి మరియు తిరుపతి మొదలైన ఆంధ్రప్రదేశ్ ఊర్లకు బస్సులు నడుస్తుంటాయి.

అలాగే ఇతర ప్రాంతాలైన ముంబాయి, భీవండి, శిరిడి, చంద్రపూర్, గడ్చిరోలి, గోండియా, రామ్‌టెక్ మరియు అహిరి వంటి మహారాష్ట్రంలోని ఊర్లకు బస్సులు నడుపుతుంటారు.

అలాగే కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరుకు వాల్వో బస్సులను నడుపుతుంటారు. కరీంనగర్ సింగిల్ రైల్వే బ్రాడ్ గేజి లైన్ చేత ఉత్తర తూర్పు రైల్వే (ఢిల్లీ నుండి చైన్నై) 35 కిలోమీటర్లు దూరంలో ఉన్న పెద్దపల్లి వద్ద అనుసంధానించబడి ఉంది. అలాగే కరీంనగర్ నుండి 48 కిలోమీటర్లదూరంలో ఉన్న జగిత్యాల వద్ద ఉత్తర పడమట రైల్వే లైన్‌తో అనుసంధానించబడి ఉంది.

తెలంగాణా విశ్వవిద్యాలయాన్ని నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లివద్ద 2006లో స్థాపించారు.

| | | |
|---|---|---|
| జిల్లా కేంద్రం | : | కరీంనగర్ |
| వైశాల్యం | : | 11.850 చ.కి.మీ |
| జనాభా (2011) | : | 38.11,738 |
| పురుషులు | : | 18,97,068 |
| స్త్రీలు | : | 19,14,670 |
| జనసాంద్రత | : | 322 (21వ స్థానం) |
| జనాభా నిష్పత్తి | : | 1009.1000 |
| జనాభా పెరుగుదల | : | 9.16%3 (2001-11) |
| అక్షరాస్యత | : | 64.87 శాతం |
| పట్టణప్రాంత అక్షరాస్యత | : | 62.40 శాతం |
| గ్రామాల్లో అక్షరాస్యత | : | 38.80 శాతం |
| పురుషులలో అక్షరాస్యత | : | 74.72 శాతం |
| స్త్రీలలో అక్షరాస్యత | : | 55.18 శాతం |
| ఓటర్లు పురుషులు | : | 12,76,343 |
| ఓటర్లు స్త్రీలు | : | 12,79,499 |
| షెడ్యూల్డు కులాలు(2011) | : | 7,09,757(3.36%) |
| షెడ్యూల్డు తెగలు (2011) | : | 1,06,745(1.80%) |
| పార్లమెంటరీ నియోజక వర్గాలు | : | 2 |
| అసెంబ్లీ స్థానాలు | : | 13 |
| మున్సిపాలిటీలు | : | 6 |
| ప్రాథమిక పాఠశాలల సంఖ్య | : | 2905 |
| సెకండరీ పాఠశాలల సంఖ్య | : | 819 |
| బ్యాంకులు | : | 169 |
| వర్షపాతం | : | 153 మి.మీ |
| అడవులు | : | 2.52 లక్షల హెక్టార్లు |
| ఆసుపత్రులు | : | 62 |
| వైద్యుల సంఖ్య | : | 176 |
| ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు | : | 56 |
| డిస్పెన్సరీలు | : | 4 |
| తపాలా ఆఫీసులు | : | 252 |
| మండలాలు | : | 57 |
| జిల్లా పరిషత్ (జడ్పీటీసీ)లు | : | 56 |
| మండల పరిషత్ (ఎంపీటీసీ)లు | : | 721 |
| ప్రధాన పట్టణాలు | : | 3 |
| గ్రామాలు | : | 1146 |
| గ్రామపంచాయితీలు | : | 1048 |
| చిన్నతరహా పరిశ్రమలు | : | 3854 |
| భారీ మధ్య తరహా పరిశ్రమలు | : | 11 |
| సాగుభూమి | : | 50.2 లక్షల హెక్టార్లు |

◆



Sthanika_June15BW.indd 28 27/06/15 4:43 PM

# పేదల ఇంటికి భరోసా!

**కిరాయి ఇండ్లల్లో ఉండేవారికి త్వరలోనే మోక్షం లభించనుంది. సంపాదనలో సగం కిరాయికే ఖర్చు చేస్తోన్న పేద, మధ్య తరగతి వర్గాలకు సీఎం శ్రీ కె. చంద్రశేఖర్ రావు హామీ సంతోషాన్ని నింపింది. గ్రేటర్‌లో పేదోడి ఇంటికి భరోసా లభించింది. నగరంలో దశాబ్దాలుగా లక్షలాది కుటుంబాలు ఉంటున్నప్పటికీ సొంతింటికి నోచుకోవడం లేదు. చాలీచాలని గదుల్లో కాపురాలు చేస్తూ సర్దుకుపోతున్నారు.**

రేషన్‌కార్డు, ఓటర్ కార్డు అన్నీ ఉన్నా... రెండు గదులను కట్టుకోలేని బడుగు జీవుల సంఖ్య అధికంగా ఉంది. 2001 నుంచి తమకు జిల్లా కేంద్రాల్లో మాదిరిగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని పెట్టుకున్న దరఖాస్తులు బుట్టదాఖలయ్యాయి. కలెక్టరేట్, జీహెచ్ఎంసీలో దుమ్ము కొట్టుకుపోయాయి. కానీ సొంతింటికి యజమానులు మాత్రం కాలేకపోయారు.

కానీ స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన ఒక్క హామీతో లక్షల కుటుంబాలకు త్వరలోనే ఇంటి వసతి సమకూరే భరోసా దొరికింది. అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే గ్రేటర్ పరిధిలోనే ఇండ్లు నిర్మించే ప్రతిపాదన అమలుకు నోచుకోనుందని తెలుస్తోంది. గతంలో ప్రతిపాదించిన అంశాలను అమల్లోకి తీసుకురావడం ద్వారా లక్ష్యాన్ని అందుకోవచ్చునని అధికారులు చెబుతున్నారు.

హైదరాబాద్‌లో దరఖాస్తుదారులందరికీ ఇండ్లు నిర్మించేందుకు కనీసం 200 ఎకరాలు అవసరమని మూడేళ్ల క్రితమే అంచనా వేశారు. నగర శివార్లల్లో రంగారెడ్డి జిల్లా పరిధిలో ఇప్పించాలని అప్పటి కలెక్టర్ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించారు.

## ప్రతిపాదిత భూములు

* నగరం నడిబొడ్డున మలక్‌పేటలోని హైదరాబాద్ రేస్‌కోర్సు స్థలంలో రెవెన్యూ యంత్రాంగం సర్వే నిర్వహించగా 100 ఎకరాలకు పైగా ఉందని తేలింది. ఇందులో పార్కులు, రహదారులు, పాఠశాలలు, ఇతర అవసరాల కోసం 40 శాతం స్థలాన్ని కేటాయించినా, 60 ఎకరాల్లో జి + 3 లేదా జి+4 పద్ధతిన బ్లాకులుగా నిర్మించడం ద్వారా వేలాది మందికి గృహ వసతి కలగనుంది. అయితే దీనిపై ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్లు నివేదికను సమర్పించారు. 2006 నుంచి ఈ అంశాన్ని ఎటూ తేల్చకుండా పెండింగ్‌లో ఉంచారు.
* బండ్లగూడలో 79 ఎకరాల స్థలంలో ఇండ్లు నిర్మించాలన్న ప్రతిపాదన చాలా ఏండ్లుగా ఉన్నది. అక్కడ సుమారు 10 వేల ఇండ్ల వరకు నిర్మించొచ్చునని అధికారులు అంచనా వేశారు.
* చంచల్‌గూడ జైలు ప్రాంగణాన్ని శివార్లకు తరలించి, అక్కడ విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది.
* ప్రభుత్వం కొన్ని సంస్థలకు, వ్యక్తులకు ప్రయోజనాలకు కల్పించేందుకు పెద్ద స్థాయిలో భూ కేటాయింపులు చేసింది. విచక్షణా కారాలతో వంద కోట్ల రూపాయలు ఆయాచిత లబ్ధిని చేకూర్చిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు రెండేళ్ల క్రితం కాగ్ కూడా అక్షింతలు వేసింది. కాగ్ నివేదిక ప్రకారం చూసినా హైదరాబాద్‌లో కేటాయింపుల్లో వినియోగించని భూములు 270.05 ఎకరాలు ఉన్నాయి. ప్రధానంగా ఆసిఫ్‌నగర్, గోల్కొండ, ఖైరతాబాద్, ముషిరాబాద్, మారేడుపల్లి, తిరుమలగిరి, బండ్లగూడ, షేక్‌పేట మండలాల్లో 93 సంస్థలు/ వ్యక్తులు ఉన్నారు. ఈ భూములను తీసుకొని పేదలకు ఇండ్లు నిర్మించేందుకు అవకాశం ఉంది.
* రంగారెడ్డి జిల్లాలో బదలాయించిన 5796 ఎకరాల్లో అనేక సంస్థలు డబ్బులు చెల్లించని ఉదంతాలు కూడా ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకోవడం ద్వారా వందలాది ఎకరాలు ప్రభుత్వం సమకూరనుందని రెవెన్యూ, పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి వాటిని ఇండ్ల నిర్మాణానికి కేటాయిస్తే లక్షల మంది ప్రజలకు ప్రయోజనం కలిగించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

*– ఎస్.పి.ఆర్.*





Sthanika_June15BW.indd 29 27/06/15 4:43 PM

# ఉపాధి హామీ అమలు

**పల్లె ప్రజలకు జీవనాధారమైన వ్యవసాయరంగం ఈ సంవత్సరం వర్షాభావంతో పడకేసింది.బోరు బావులపై ఆధారపడి రైతులు పండించిన పంటలు వరణుడి ఆక్రోశంతో రాష్ట్రంలో కురిసిన అకాల వర్షంతో లక్షా అరవై ఎకరాల్లో పంటనష్టం వాటిల్లింది. చేతికొచ్చే దశలో ఉన్న రబీ పంటలు దెబ్బతినడం ద్వారా అన్నదాతల కష్టమంతా గంగపాలైంది.**

ఇలాంటి కరువు కోరల్లో ఆదుకోవాల్సిన ఉపాధి హామీ పథకం నిస్సహాయంగా నిలిచిన పరిస్థితుల్లో అనేక పల్లెల్లో కుటుంబాలకు కుటుంబాలే ఇళ్ళు ఖాళీ చేసి పట్నం బాట పడుతున్న పరిస్థితి. ఇటీవల విద్యార్థుల పరీక్షలు అయిపోవడంతో వారు కూడా ఉపాధి కోసం బాటపడుతున్నారు. ఏ మారుమూల పల్లెగానీ, తండా గాని చూసినా సగానికిపైగా ఇళ్ళకు తాళాలే దర్శనమిస్తున్నాయి.

రాష్ట్రంలో గత రెండు మూడేళ్ళుగా నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపింది. భూగర్భ జలాలు అడుగంటడంతో వ్యవసాయ పనులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. వర్షాభావ పరిస్థితుల్లో ఉపాధిహామీ పనులు చేపట్టకపోవడం ద్వారా పల్లెల్లో ఎలాంటి ఆసరా లభించడం లేదు. వందలాది గ్రామాల్లో ఏ ఒక్క పని ఉపాధి హామీ కింద చేపట్టిన దాఖలాలు లేవు. కొన్ని గ్రామాలల్లో అరకొరా పనులు చేపట్టిన దాఖలాలు లేవు. కొన్ని గ్రామాల్లో అరకొర పనులు చేపట్టి ఉపాధి హామీ పథకం జోరుగా కొనసాగుతుందని అధికారులు చెబుతున్నారు. కానీ వాస్తవిక పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది.



గ్రామీణ పేదరిక నిర్మూణమే లక్ష్యంగా 2006 ఫిబ్రవరి 2న ప్రారంభించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నేడు అందుకు భిన్నంగా ముందుకు సాగుతున్నది. ప్రస్తుతం దేశంలో 651 జిల్లాలోని, 6835 మండల కేంద్రాల్లో 2,49,695 గ్రామాలల్లో ఈ ఉపాధి హామీ పథకం కొనసాగుతుంది. దేశంలో 27.38 కోట్ల మంది నిరుపేద కూలీలను గుర్తించారు. అయితే గుర్తించిన ప్రతి కూలికి జాబ్ కార్డు జారీ చేయాలి.

కానీ 12.92 కోట్ల మంది కూలీలకు మాత్రమే కార్డులు జారీ చేశారు. జాబ్‌కార్డ్ కలిగి ఉన్న 12.92 కోట్ల మందిలో కేవలం 5.64 కోట్ల మంది కూలీలకే వంద రోజుల పని చూపించారు. అంటే అధికారుల మాటలకు చేతలకు ఎలాంటి పొంతన లేకపోవడం ద్వారా కూలీలు భారీగా నష్టపోతున్నారు. కూలీగా గుర్తించిన ప్రతి వ్యక్తికి ఉపాధి చూపించాలనే నిబంధన ఉన్నా అధికారులు మాత్రం దాన్ని విస్మరిస్తున్నారు. ఇక మన రాష్ట్రంలో అర్హత కల్గిన కూలీలకు ఉపాధి హమీ అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నది.

ఒక నాడు వ్యవసాయ రంగం కేవలం రైతు కూలీల మీదే ఆధారపడి కొనసాగేది. కానీ నేడు ప్రపంచీకరణ ప్రభావం వల్ల అత్యాధునిక పరికరాలు మార్కెట్‌లోకి వచ్చాయి. ఫలితంగా కూలీల అవసరం లేకుండా పోయింది. వ్యవసాయ రంగంపైనే ఆధారపడిన అనేక కుటుంబాలు నేడు వ్యవసాయ పనులు లేక పల్లెను ఉపాధి పనుల కోసం వలస వెళ్తున్నారు. ఇప్పటికే ఇతర దేశాలల్లో ఉపాధి కోసం వెళ్ళిన సుమారు 30 వేల మంది కూలీలు. నానా అవస్థలు పడుతున్నారు. అటు సరైన వీసా ఇబ్బందులతో, అధికారులతో నానా తంటాలు పడుతూ అక్కడ ఉపాధి లేక గ్రామాల్లో వారి కుటుంబ సభ్యుల బాధలు చూడలేక ఎంతోమంది వలస కూలీలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న వార్తలను వారి కుటుంబ సభ్యులను మానసికంగా దెబ్బతీస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇతర దేశాలకు వెళ్ళి కాయకష్టం చేసి కాస్తోకూస్తో సంపాదిస్తామనుకున్న కూలీలకు పరిస్థితులు అనుకూలించడం లేదు. దీనిద్వారా వారు కుటుంబ సభ్యులకు జీవనోపాధి ద్వారా సంపాదిస్తామనే మనోధైర్యాన్ని ఇవ్వలేకపోతున్నారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఒక చట్టంగా చేసినప్పటికి ఆ చట్టప్రకారం కూలీలను ఆదులేకపోతున్నది. చేయడానికి గ్రామాల్లో ఎన్నో పనులు ఉన్నా వాటిని చేయకపోవం ద్వారా కూలీలకు ఉపాధి లేకుండా ఉంది.

వివిధ పనులన్నింటినీ కేవలం కూలీల ద్వారానే చేయించినట్లయితే గ్రామాల్లో గుర్తించబడిన అర్హత కల్గిన కూలీలకు వందరోజుల ఉపాధే కాదు వారికి ఏడాది పాటు ఉపాధి దొరికే అవకాశం ఉంది.


కేవలం అధికారులకే పూర్తి బాధ్యతలు అప్పగించడం ద్వారా ఉపాధి హామీ పథకం లక్ష్యాలు నెరవేరడం లేదు. దీనిపై ప్రభుత్వ పెద్దలు బాధ్యతలు తీసుకుని దాని అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించినట్లయితే ఉపాధి హామీ లక్ష్యం నెరవేరి నిరుపేదలకు ఉపాధి దొరికే అవకాశం ఉంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపాధి హామీ పథకాన్ని పర్యవేక్షించాలి. ప్రస్తుత ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసమే పాటుపడుతున్నది.

నవ తెలంగాణ నిర్మాణంలో నిరుపేద కూలీలను, వలస కూలీలను భాగస్వామ్యులను చేయాలి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు లక్షలాది ఎకరాలకు నీరందించేందుకు, భూగర్భ జలాలను అడుగంటకుండా నీరు నిల్వ ఉంచేందుకు, ఆ నీటిలో పల్లెలు కళకళలాడేందుకు ప్రారంభించబడిన మిషన్ కాకతీయ పనులు, శరవేగంగా జరుగుతున్నాయి. దీని ద్వారా కూలీలు బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములను చేసినవారే కాక వారికి ప్రభుత్వం ఉపాధి చూపించిన వారవుతారు. వలస కూలీలకు అడ్డుకట్ట వేసి వారికి ఉపాధి చూపించి వారి కుటుంబాల్లో వెలుగు నింపాల్సిన అవసరం ఉంది.. ◆



Sthanika_June15BW.indd 30 27/06/15 4:43 PM

# యోగ అనగా . . .



**యోగా జీవన వేదాంతం యోగ అనేది స్వయం శిక్షణ ఒక జీవన సరళి, జీవనభావన, వ్యాధులులేని శ్రేష్ఠ అచేతన శిష్టమైన ఆధ్యాత్మిక జ్ఞానం యోగ యొక్క ఈ ఆధ్యాత్మిక జ్ఞానం ద్వారా ఎవరైనా సమగ్రంగా మార్పు చెందటమో, అభివృద్ధి చెందటమో సంభవిస్తుంది. యోగా అనేది కేవలం ఒక ప్రత్యామ్నాయ వైద్యపద్ధతికాదు, వ్యాధులు నిర్మూలనమైనట్లు రుజువైన ప్రయోగశాల ఫలితాల మీద ప్రామాణికత ఆధారపడి ఉన్నది. అందువలన ఇది శరీర రోగాల కొరకే కాక మస్తిష్క వ్యాధులకు కూడా సంపూర్ణ వైద్య వ్యవస్థ.**

యోగా అనేది అల్లోపతి మాదిరిగా లక్షణాల ప్రకారం చేసే వైద్య చికిత్స కాదు. ఖచ్చితంగా చెప్పాలంటే ఇది రోగ మూల కారణాలను నిర్మూలించటం ద్వారా లోపలి నుంచి ఆరోగ్యంగా అనుభూతి చెందేటట్లు చేస్తుంది. యోగాను కేవలం అభ్యాస పద్ధతిగానో నిర్దిష్ట సమాజపు ఆచార పద్ధతిగానో చూడటం సంకుచిత, అవివేక దృక్పథం. యోగను స్వార్థం, పక్షపాతం, అజ్ఞానం, అహంకారాలను ప్రక్కనపెట్టి పూర్తి శాస్త్రంగా తప్పక చూడాలి. 8 చక్రాలు (శక్తి కేంద్రాలు) యోగా ద్వారా మేలుకుంటాయి ప్రాణాయామ నిరంతర అభ్యాసం వలన అనేక జన్మల్లో సమీకృతమయిన పాపాలు, చెడు ప్రభావాలు నాశనం కాబడుతాయి.



## ప్రాణాయామ రహస్యం

ప్రాణశక్తిని అదుపులో ఉంచటం అనే క్రియని ప్రాణాయామం అని అంటారు. శ్వాసను క్రమబద్ధీకరించే ప్రక్రియను ప్రాణాయామం అని చెప్పవచ్చు. ఎల్లప్పుడూ ప్రతి మనిషితో విడదీయరాని సంబంధం ఉన్న జీవన్మరణాలు కాకతాళీయంగా, ఒక్క ప్రాణశక్తితోనే ముడి పెట్టుకొని ఉంటుంది సంస్కృతంలో జీవన అనేపదం విజీవ (ప్రాణాధారణ) నుంచి మరియు మృత్యువు అనేది (ప్రాణత్యాగే) విమ్రన్ నుంచి వచ్చినవే. మన వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు ప్రాణశక్తి యొక్క ముగింపులేని అనంత ప్రతిభను కొనియాడుతూనే ఉన్నాయి. అదర్వణవేదం ఏం చెపుతుంది అంటే 'ప్రాణోపాన మృత్యోర్మ పాత స్వహా:' దానర్థం నాలోని ప్రాణశక్తి విసర్జక ప్రవాహం ప్రక్రియలు మాత్రమే మరణం బారినుండి కాపాడగలవు.

విధులు ధనార్జన, పరిశుద్ధత, ఉన్నత ఉద్దేశ్యాలలో పిల్లలను పొందటం. మోక్షాన్ని సాధించటం అనే నాలుగు మానవ ప్రయాసలకు చెందిన నాలుగు లక్ష్యాలను సాధించటానికి సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉండటం ఎంతో అవసరం. శరీరం రోగమయంగా ఉన్నప్పుడు సంతోషం శాంతి పరమానందాలకు దూరమై ఏమాత్రం ఆశ ఉండదు, కొందరికి పేరు, కీర్తి, సంపద, వైభవం, సన్నిహితులు. ఇష్టమైన వారు లాంటివి అన్ని ఉండవచ్చు. కాని రక్తప్రసరణ అవయవాలు బలంగా మృదువుగా, కండరాలకు బలం, శక్తి లేకపోతే అది శవం అనబడుతుంది. ఆ వ్యక్తి శరీరంలో ఆయుర్వేదం మానవజాతి ఆరోగ్యకర శరీరం ఆరోగ్యవంత మస్తిష్కాలను ఆర్జించేటట్లు చేయడానికి ఆయుర్వేదం ఉద్భవించింది. ఇది ఘనమైన సేవను కొనసాగిస్తూనే ఉంటుంది.

ఋషులు, జ్ఞానులు, అంతర్గత మాలిన్యాలను శరీర అవ్యవస్థ వలన అంతరాత్మను శుద్ధం చేయటం ద్వారా సంపూర్ణ పరమానం దాన్ని సమాధి ద్వారా యోగ ప్రక్రియలను కనుగొన్నారు ప్రాణాయామం యోగ ప్రక్రియల్లో ఉన్నత స్థానాన్ని ఆక్రమిస్తుంది ప్రాణాయామం బాహ్య, అంతర్గత యోగాల మధ్య వారధివలె పనిచేస్తుంది ఏవరికైనా శరీరాన్ని ఆరోగ్యంగా, రోగ రహితంగా చేయాలంటే లేదా శరీరాన్ని శుభ్రం చేసి ఆత్మను శుద్ధి చేయాలంటే ఇది కేవలం ప్రాణాయామం చేయటం ద్వారానే సాధ్యం ఇది ఉద్వేగాలను వృత్తులు నియంత్రించటం ద్వారానే అన్వేషకుడు (సాధకుడు) ముక్తిని పొందిన ఉనికిని ఆర్జించడానికి తనలో నాటుకు పోయెటట్లు చేసుకొంటేనే సాధ్యం.

– ***రామేశ్వర్,*** *డి.టి.ఎం., రంగారెడ్డి*



Sthanika_June15BW.indd 31 27/06/15 4:43 PM

# జలవిద్యుత్ కేంద్రాలు తెలంగాణకు వరం

**తెలంగాణకు గోదావరి ఒక వరప్రసాదిని. జీవనదియైన గోదావరిలో సంవత్సరం పొడుగునా 2,163 టిఎంసీల నీరు ప్రవాహిస్తున్నా, దీని నుంచి కేవలం 595 టీఎంసీల నీటిని మాత్రమే మనం ఉపయోగించుకోగలుగుతున్నాం. మిగతా 1,568 టీఎంసీల నీరు వృథాగా సముద్రం పాలవుతున్నది.**

వివిధ ప్రాజెక్టులు, బ్యారేజీల ద్వారా వినియోగించుకుంటున్న నీరు పోను, మిగులు జలాలుగా సముద్రం పాలవుతున్న నీటినుంచి జల విద్యుత్తును ఉత్పత్తి చేసుకుంటే... తెలంగాణ ఎదుర్కొంటున్న విద్యుత్తు కొరతకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. దీనికోసం ప్రతిపాదిత ప్రాజెక్టులున్న చోట్ల, లేదా ఎత్తిపోతల ద్వారా హైడ్రోపవర్ స్టేషన్లను నిర్మించుకుని విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవచ్చు. ఇది బొగ్గు ఉత్పత్తి థర్మల్ పవర్ కన్నా చాలా తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేసుకోవచ్చు.

ఈ నేపథ్యంతో గోదావరి నదిపై ఎక్కడెక్కడ ఏ స్థాయిలో హైడ్రోపవర్ స్టేషన్లను ఏర్పాటు చేసుకోవచ్చు. అవి ఏ మేరకు లాభదాయకమో చూసినట్లైతే. టీఎంసీ నీటిని ఒక మీటర్ ఎత్తున నిల్వ చేయగలిగితే, దాని ద్వారా 0.068 ఎంయూ (మెగా యూనిట్లు) ఉత్పత్తి చేయవచ్చు. గోదావరి నది ప్రవహిస్తున్న ఎత్తైన ప్రాంతాల్లో ఈ హైడ్రోపవర్ స్టేషన్లను నిర్మించవచ్చు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వస్తున్న వరదతో మరింత విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. కానీ ఇప్పటికీ దానిలో 60 శాతం మాత్రమే వినియోగించుకోగలుగుతున్నాం.

ఇప్పటి దాకా తెలంగాణలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ద్వారా, నాగార్జునసాగర్ పవర్ హౌజ్ ద్వారా ఇంకా ఇతర చిన్న ఉత్పత్తి కేంద్రాల ద్వారా మాత్రమే విద్యుదుత్పత్తి చేస్తున్నారు. మనం వినియోగించుకుంటున్న 650 టీఎంసీల నీటిని కూడా ఎత్తైన ప్రదేశాల నుంచే తీసుకోవటం జరుగుతుంది. కావున అక్కడ కూడా పవర్‌ను ఉత్పత్తి చేయవచ్చు. ఈ విధమైన విధానం అవలంబించినట్లైతే, పర్యావరణానికి కూడా ఏ మాత్రం నష్టం కలగదు. థర్మల్ పవర్ ప్రాజెక్టులతో ఉత్పన్నమయ్యే కాలుష్య సమస్య కూడా ఉండదు. అలాగే సహజ శిలాజ ఇంధనాల వాడకం ద్వారా ఉత్పన్నమయ్యే కాలుష్యం కూడా ఉండదు.





ప్రవాహ నీటిని ఎత్తు ప్రాంతాలకు లిఫ్ట్ చేసి దాని ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే విధానాన్ని వాటర్డ్ పవర్డ్ పంప్స్ అని పిలుస్తారు. ఇవి ఈ క్రింది విధంగా పనిచేస్తాయి.

జల విద్యుత్ ఉత్పాదనతో అనేక విధాలుగా ఉపయోగాలున్నాయి. జలవిద్యుత్ ఉత్పాదనతో శిలాజ ఇంధనాల వాడకం తగ్గి సహజ ఇంధనాలు భవిష్యత్ తరాల కోసం మిగులుతాయి. జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు సహజ వరద నీటిపై ఆధారపడి నిర్మితమై పనిచేస్తాయి కాబట్టి ఇతర వనరుల వినియోగం ఉండదు. ఇతర ఇంధనాల ద్వారా కన్నా నీటితో విద్యుత్ ఉత్పత్తి చాలా తక్కువ ఖర్చుతో చేయవచ్చు. నీటి నిల్వతో విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టుల ద్వారా ఇతర అవసరాలకు ముఖ్యంగా వ్యవసాయం, తాగునీటి అవసరాలను తీర్చుకోవడం జరుగుతుంది. జలవిద్యుత్ ప్రాజెక్టుల సహజంగా మారుమూల ప్రాంతాల్లో నిర్మితమవుతాయి కాబట్టి, ఆ తర్వాత ఆ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయి. ఎత్తయిన ప్రదేశంలో నీటిని నిల్వ ఉంచడం అనేది చాలా చౌవుక అయి సహజ బ్యాటరీగా దాన్ని పరిగణించవచ్చు.

శ్రీశైలం లెఫ్ట్‌బ్యాంక్ పవర్‌హౌజ్ 150 మెగావాట్ల శక్తి కలిగి ఆరు పంపుహౌజులు కలిగి ఉన్నది. తక్కువ విద్యుత్ డిమాండ్ ఉన్న సమయంలో నీటి నిల్వతో విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. తద్వారా విడుదలైన నీరు నాగార్జున సాగర్ చేరి అక్కడ కూడా విద్యుత్ ఉత్పత్తికి, వ్యవసాయ అవసరాలకు వినియోగించబడుతున్నది.

గోదావరి నది జీవనదిగా తెలంగాణ విద్యుత్ అవసరాలను తీర్చేందుకు అనుగుణంగా ఉన్నది. దీనిపై ఆయా భౌగోళిక పరిస్థితులను ఆధారం చేసుకుని కాళేశ్వరం-అప్పర్, కాళేశ్వరం-లోయర్, ఇచ్చంపల్లి-అప్పర్, కంతనపల్లి-లోయర్, ఎధిర-అప్పర్, పర్ణశాల్ లోయర్ ప్రాజెక్టులను నిర్మించుకోగలిగితే దాదాపు 4000 మెగా యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవచ్చు.

అలాగే రోజువారీగా నదీ ప్రవాహంలో ఉండే ఎగుడు దిగుడులను అధిగమించి విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. ఈ దిశగా తెలంగాణ ప్రభుత్వం దృష్టిసారించి విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. తద్వారా విద్యుత్ కొరతను తీర్చడమే కాకుండా... పర్యావరణ పరిరక్షణకు దోహదం చేసినట్లు అవుతుంది. ◆



Sthanika_June15BW.indd 32 27/06/15 4:43 PM





# నేపాల్ భూకంపం – పర్యావరణ పరిరక్షణ అవసరం

**ఇటీవల నేపాల్‌లో (26.4.2015) న సంభవించిన భూకంపం 8.7 రిక్టర్‌స్కేల్‌లో కనీవినీ ఎరుగని నష్టాన్ని సృష్టించింది. భూమిపైన, పర్వత అంచులమీద ఒత్తిడి ప్రభావం వలన భూకంపం సంభవించింది. నిర్మాణ రంగంలో వచ్చిన మార్పులను పాటించకపోవడం వలన, పలు అంతస్థుల భవనాలు నిర్మించడంతోను, ప్రజలందరు ఇళ్ళల్లో వున్న సమయంలో భూకంపం రావడంతో మానవ నష్టం మరింత ఎక్కువగా సంభవించింది.**

నేపాల్‌లో జరిగిన భూకంపం ఇండియాపై కూడా ప్రభావం చూపించింది. ఉత్తరప్రదేశ్, బీహారు పశ్చిమబెంగాల్ ప్రాంతంలో సరిహద్దులలో దాదాపు 70 మంది పైగా మరణించారు. ఇండియా నేపాలుకు సహాయ సహకారాలను అందించడంలో చొరవ తీసుకొని భారతదేశ డిసాస్టర్ టీములను పంపి చాలా మందిని రక్షించగలిగింది. సైనిక దళాలు, ఎయిర్‌ఫోర్సు, ఆర్మీ సిబ్బంది కూడా రెస్క్యూ ఆపరేషన్స్‌లో భాగం పంచుకొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారతదేశపు పూర్తి సహాయ సహకారాలను అందచేశారు. దానితోపాటు ఆసియా ప్రాంతపు దేశాలు నేపాల్‌కు నేరుగా సహకారాన్ని అందించాయి. అంతర్జాతీయ సంస్థలైన రెడ్‌క్రాస్, యునెస్కోలు ముందుకొచ్చి గాయపడినవారికి ఆసుపత్రి సదుపాయాలను కల్పించాయి. ఐరోపా దేశాలు వారు పంపిన మందులు, ఆహారపు సామాగ్రి నేపాలీయులకు ప్రపంచ ఆరోగ్య సంస్థలు బాగా ఉపయోగపడ్డాయి.

ఏప్రిల్ 26 నుండి నాలుగు రోజులు వరుసగా భూమి కంపించడంతో మరింత భయానీకస్థితికి గురి అయ్యారు. భూప్రదేశంతో నిండి సముద్రం లేకపోవడం వలన కూడా ఇంకా ఎక్కువ నష్టం జరిగిందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

నేపాల్ భూకంపంలో అధికారిక లెక్కల ప్రకారం ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 7,500 దొరకకుండా, కనిపించకుండా పోయినవారి సంఖ్య అధికంగా ఉన్నట్లు స్వచ్ఛంద సంస్థలు పేర్కొంటున్నాయి. సుదూర ప్రాంతంలోని గ్రామాలు, మారుమూల ప్రజలు నివసించే గ్రామాలలో చాలామంది గల్లంతయినట్లు అనధికార లెక్కలు పేర్కొంటున్నాయి.

ఈ నేపథ్యంలో మొదటి రెండు రోజులు రెస్క్యూ రిలీఫ్ ఆపరేషన్స్ ఆలస్యం అయినట్లు డిసాస్టర్ మేనేజ్‌మెంటు గ్రూపు ప్రతినిధులు తెలిపారు. భూకంపం జరిగిన 120 గంటల తరువాత కూడా మనుషుల శవాలను తీస్తున్నప్పుడు కొంతమంది ప్రాణాలతో బతికి వుండటం ఆశ్చర్యాన్ని కల్గించింది.

భారతదేశం అందించిన పూర్తి సహాయ సహకారాలను ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రకృతి విపత్తులు ఎదుర్కొనే ప్రణాళికలు ప్రభుత్వం రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

*– సి.ఎం.పి.*







# మన గ్రామం – మన పాఠశాల

**గ్రామాలలో పాఠశాల ఒక విజ్ఞాన దేవాలయం. ఆ పాఠశాలలు ఎందరికో జ్ఞానం పంచి గ్రామానికి పేరు తెచ్చాయి. అమ్మ తర్వాత మనకు తెలిసిన వ్యక్తి గురువు. ఆ గురువును గౌరవించడం మన సంప్రదాయం. ఆ సంప్రదాయాన్ని ఏకాలంలోనైనా మరువరాదు. మన పూర్వకాలాల్లో మౌఖిక తర్ఫీదు వంశపారంపర్యంగా వచ్చేది. అందువలన సంస్కృతం ప్రజలకు అందుబాటులోకి రాలేదు. దానిలో ఏ గ్రూపుకు ఆ గ్రూపుకు తమ సొంత భాషలు పెరిగాయి.**

పూర్వకాలం నుండి ప్రాకృతం, పారసీ దేవగిరి, హిందీ, సంస్కృతంలో సమాచారం పెరిగింది. ఆ భాష పదప్రయోగం గుప్తుల కాలం నుండి అమలులోకి వచ్చింది. చాణక్యుడు కాలం నుండి కూడా గురువుకు



ప్రాధాన్యత పెరిగింది. ప్రఖ్యాతి చెందిన గురువులలో మహాభారతంలో ద్రోణాచార్యుడు, సంజయుడు, రామాయణంలో వ్యాసమహర్షిలను పేర్కొనవచ్చును.

ఆధునిక కాలంలో గురువులుగా పేరుగాంచిన ఆచార్య రవీంద్రనాథ్ ఠాగూర్, చిత్తరంజన్‌దాస్, వివేకానంద, రామకృష్ణ, మదన్‌మోహన్ మాలవ్య, శారదాదేవి, తదితరులు పేర్కొనవచ్చును.

మన తెలుగు భాషకు వస్తే మాడపాటి హనుమంతరావు, దాశరధి, సి. నారాయణరెడ్డి, ఆచార్య రామిరెడ్డి, కొడవటిగంటి కుటుంబరావులు పేర్కొనవచ్చును.

అంటే విద్యార్థులకు పాఠాలు చెప్పి వారిని ప్రయోజకులను చేసిన మహామహులు ఎందరో ఉన్నారు. అందరికి వందనాలు. పాఠశాలలతో పాటు ఎందరో గ్రంథాలయ ఉద్యమాన్ని కూడా నడిపిన మహానీయులు ఉన్నారు. ఏ భాషలో అధ్యయనం చేసినా ఆ భాషలో పటుత్వం ఉంటే తద్వార వారు చెప్పిన అంశాలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అందులో 'నా జన్మభూమి రతనాల వీణ' అని చాటిన కాళోజీ, దాశరథీ, ఆరుద్ర తదితరులు ఎందరో ఉన్నారు. కొడవటిగంటి కుటుంబరావు కొత్త కొత్త అంశాలను ఎన్నుకొని విముక్తికి కావలసిన సాహిత్య అభివృద్ధికి కృషి చేశారు. నిఖిలేశ్వర్, సత్యమూర్తి, రామయ్యపంతులు వీరందరు వారి వారి వ్యవహారాంశాలలో ప్రముఖులు. ఉపాధ్యాయులుగా ఉంటూ ఆ పాఠశాలల గౌరవాన్ని పెంచారు. బోధన వృత్తిని ఉన్నతోన్నతమైనదిగా తీర్చిదిద్దారంటే అతిశయోక్తికాదు.

మన గ్రామ పాఠశాలల నుండి కవులు, గాయకులు, సాహిత్యమూర్తులు ఎందరో ప్రజలలో ఐచ్ఛికంగా, అవగాహనను కల్పించి ఉత్తేజాన్ని కల్పించి అభివృద్ధి పట్ల ఉత్సుకతను కల్పించిన వారెందరో వారందరికి దండాలు.



Sthanika_June15color.indd 24 27/06/15 5:00 PM



# టి.సి పార్డులో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**టిసిపార్డులో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిసిపార్డు కమీషనర్ శ్రీమతి అనిత రామచంద్రన్ ఐఎఎస్ పాల్గొని, మాట్లాడుతూ, యోగ అనేది మనిషి మనుగడకు ముఖ్యమైనదని, మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యాన్ని కలిగించి మనిషి ఆహ్లాదంగా పనిచేయటానికి ఉపయోగపడుతుందని అన్నారు.**

'యోగ' ప్రాముఖ్యతను గుర్తించి తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థలో శిక్షణ / అభ్యాసంలో యోగాను ఒక సబ్జెక్టుగా గుర్తించడం జరిగి, ప్రతి శిక్షణలో ఒక విషయంగా శిక్షకులకు నేర్పించడం జరుగుతుందని శ్రీమతి అనిత రామచంద్రన్ ఐఎఎస్ అన్నారు.

ఈ యోగ కార్యక్రమానికి టిసిపార్డు జాయింట్ డైరెక్టర్ శ్రీ కె. యాదయ్య అధ్యక్షత వహిస్తూ, యోగ వలన పని సామర్థ్యం మరింత పెరుగుతుందని మరియు ఉద్యోగులు మంచి మైండ్‌సెట్‌తో పనిచేయగలుగుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిసిపార్డు సిబ్బంది, ఉద్యోగులు, శిక్షణ పొందుతున్న పంచాయతీ కార్యదర్శులు, బిఎన్‌విలు పాల్గొన్నారు.

సెంటర్ హెడ్స్ సిడిపిఎ లింబగిరి స్వామి, సిఎన్ఐఎంహెడ్ వైవిరెడ్డి, పాలనాధికారి జి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

*– సి.ఎం.పి.*

గ్రామంలో బడి చల్లగా ఉంటేనే ఊరు అభివృద్ధి పరిణామాలను వెదజల్లుతుంటుంది. పైకిఎదిగి పేరు ప్రఖ్యాతులు సంపాయించిన వారందరు ఏదో ఒక ఊరు, పాఠశాలకు చెందిన వారే. మనకు బడే దేవాలయం. ఆ దేవాలయంలో పాదులు అధ్యయనం చేసి ఆ ఊరుకు పేరు తేవడం జరిగింది.

మన ఊరు మన తెలంగాణాలో ఎన్నో సంస్థానాలలో సాహిత్యంతో పాటు వేద పాఠశాలలు ప్రజలలో విజ్ఞానం పట్ల అభిరుచిని పెంచాయి. ఉన్నతస్థాయిలో అవార్డులు, బహమతులు అందుకొన్న భారతరత్నాలు, పద్మశ్రీలు, పద్మభూషణ్‌లు పొందిన వారందరు గ్రామబడులలో చదివినవారే.

ప్రధాని పి.వి. నరసింహారావు గారన్నట్లు దేశానికి ప్రధాని అయిన అమ్మకు కొడుకునే అనన్నారు. భారత రాష్ట్రపతి పదవినలంకరించిన నీలం సంజీవరెడ్డి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పనిచేసి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా లోక్‌సభ స్పీకరుగా, రాష్ట్రపతి పదవిని చేపట్టారు. ఆ పదవికి ఎంతో హూందాతనాన్ని తెచ్చారు. అంటే మన గురువులను ఎన్నడూ మరువరాదు.

మన పాఠశాల–మన ఉపాధ్యాయుడును ప్రతి ఏడాది గణపతి నవరాత్రుల కాలంలో పుస్తకాలకు పూజలు చేస్తాయి. చదువుని ప్రసాదించమని బ్రహ్మ విష్ణు ఈశ్వరులు మన సృష్టికి కర్తలు. రక్షకులు అందుకే వారిని పూజించుతాం. అదేవిధంగా మన బడి, మన పంతులు, మన గ్రామాన్ని ఎన్నడు మరువరాదు. అమ్మా, నాన్నా, గురువులను గుర్తుచేసుకొనటం మన సంప్రదాయం. ఆ సంప్రదాయం ఏళ్ళ తరబడి కొనసాగుతుంది.

మన పుస్తకం – మన చదువును "మహాభారత, రామాయణం, భాగవతాలు, ఉపనిషత్తులు, వేదాలు మన విజ్ఞానగనులు." వాటిని మనం ఎల్లప్పుడు జ్ఞాపకం చేసుకోవాలి. గురు–శిష్య సంబంధాలు అన్నీ కూడా కాలాలు మారిన గతులు మారిన ఇంకా కొనసాగడం మన చదువుకున్న ప్రాధాన్యత అలాంటిది. విజ్ఞానం విస్తరించిన కొద్ది మన గ్రామం సంపద పెరుగుతుంది. గ్రామ సంపదను పెరిగితే ఊరందరికి లాభం.

మన ఊరు బాగుపడితే మన జిల్లా బాగుపడుద్ది. అదేవిధంగా రాష్ట్రం దేశం తమ సంపదను పెంచుకోవడం జరుగుతుంది. 'సర్వేజన సుఖినోభవంతు'. మన గ్రామ పాఠశాలను ఉపాధ్యాయులు, బోధన సౌకర్యాలతోపాటు చదువుకొనేందుకు అనువుగా ప్రతి పాఠశాలలో త్రాగునీరు వసతి కల్పించాలి. పాఠశాలలో ఆడపిల్లలకు మరుగుదొడ్డి నిర్మాణం చేయాలి. పుస్తకాలు సరఫరా, పౌష్టికాహారాన్ని కల్పించేందుకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం ద్వారా పాఠశాల హాజరీని పెంచేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. తెలంగాణ జిల్లాల్లో కూడా అక్షరాస్యత పెరగాలంటే పాఠశాలలను అభివృద్ధి చేయాలి. అందుకు ప్రధానంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశిద్దాం.

*– సి.ఎం.పి.*



Sthanika_June15color.indd 25 27/06/15 5:00 PM





# గ్రామ పంచాయతీ అభివృద్ధిలో మెళుకువగా పనిచేసి పథకాల అమలుకు కృషి చేయండి!

**తెలంగాణ ప్రభుత్వం అమలు చేయు పథకాలను ఆకళింపు చేసుకొని గ్రామపంచాయతీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయవలెనని గ్రామ కార్యదర్శులకు పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీ రేమండ్ పీటర్ ఐఎఎస్ సూచించారు.**

**ఆయన జూన్ 19న టిసిపార్డులో శిక్షణ పొందుతున్న పంచాయతీ కార్యదర్శులను (3వ బ్యాచ్‌ను) ఉద్దేశించి ప్రసంగించారు.**

తొలి తెలంగాణా ప్రభుత్వం గ్రామాల సమస్యలను పరిష్కరించేందుకు వేల కోట్లు ఖర్చు చేస్తూ, త్రాగునీరు, పారిశుద్ధ్య, మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతుందని, ఆసరా పథకాన్ని పకడ్బందిగా అమలు చేయటంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు నిబద్ధతతో పని చేయాలని రేమాండ్ పీఠర్ ఐఎఎస్ అన్నారు.

పంచాయతీ కార్యదర్శులుగా నూతనంగా ఎన్నికైవారు ఎక్కువమంది బి.ఇడి పి.జి, బి.టెక్ చేసిన వారున్నారు. కాబట్టి గ్రామ పరిస్థితులు అవగాహన చేసుకొని ప్రజల సమస్యలు ముఖ్యంగా త్రాగునీరు, పారి శుద్ధ్యం, పెన్షన్‌లు, ఆసరా పథకం వలన ప్రజలు లబ్ధిపొందినట్లు చూడాలని శ్రీ రేమాండ్ పీటర్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

నూతన పథకాలు అమలు చేయటంలో ఇబ్బందులున్న వాటిపై గ్రామసభ ఆమోదం పొంది అమలు చేసేలాగా చూడాలన్నారు. సర్పంచులు/ కార్యదర్శులు కలిసి గ్రామ ఆదాయాన్ని పెంచాలని, తద్వారా వచ్చిన డబ్బు గ్రామాభివృద్ధికే ఉపయోగించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టిసిపార్డు కమీషనర్ శ్రీమతి అనిత రామచంద్రన్ ఐఎఎస్, జాయింట్ డైరెక్టర్ కె.యాదయ్య, పంచాయతీరాజ్‌శాఖ డిప్యూటీ కమీషన్ పి. రామారావు, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల నుండి వచ్చిన 120 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

*– సి.ఎం.పి.*



Sthanika_June15color.indd 26 27/06/15 5:00 PM



# రెండో బ్యాచ్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఫౌండేషన్ కోర్సు టిసిపార్డులో ప్రారంభం

**ప్రజల సమస్యలను తెలుసుకొని గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి పని చేయాల్సిన అవసరం ఉందని టిసిపార్డు జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య అన్నారు.**

ఆయన మే 28న రాజేంద్రనగర్‌లో తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థలో గ్రామపంచాయతీ కార్యదర్శుల రెండవ బ్యాచ్ శిక్షణను ప్రారంభించి ప్రసంగించారు. ఈ రెండో బ్యాచ్‌లో మూడు జిల్లాల నుండి 148 మంది పైగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మొదటిసారిగా శిక్షణనిచ్చి వారి సమర్థతతను, ఆహార భద్రతా చట్టాలు అమలు, పెన్షన్‌లను గ్రామీణులకు అందచేయడంలో పారదర్శకతను పాటించి, సామాన్య ప్రజలకు సమర్థవంతంగా న్యాయం చేకూర్చేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, రోజూ కార్యక్రమాలలో వత్తుడులను తట్టుకొనేందుకు 'యోగ' కార్యక్రమాన్ని కూడా ఈ శిక్షణా కార్యక్రమంలో చేర్చడం జరిగిందని, దీని ద్వారా ఉద్యోగులు మరింత చురుకుగా పని చేయడానికి అవకాశం ఉంటుందని ఆయనన్నారు.

ప్రజలతో కలిసి పనిచేస్తు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిఆర్ డిప్యూటి కమీషనర్ పి. రామారావు అన్నారు. సమర్థవంతంగా పనిచేసి పంచాయతీరాజ్ శాఖకు గౌరవ ప్రతిష్టలు పెంచాలని అన్నారు.

మొదటి ఉపన్యాసంలో మాజీ డిప్యూటీ కమీషనర్ శంకర్‌రెడ్డి భారతదేశంలో పంచాయతీ వ్యవస్థ క్రమాన్ని గూర్చి వివరించారు. ఈ శిక్షణా కోర్సు డైరెక్టర్స్‌గా శ్రీ లింబగిరి స్వామి శ్రీ శంకరయ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమం 28.5. 2015 నుండి 10.6.2015 కు జరిగింది.

– సిఎం&పి



# సెల్ఫీ

**తమ ముఖాలలోని అన్ని రకాల భావాలను క్షణాల వ్యవధిలో మరొకరితో పంచుకునేందుకు 'సెల్ఫీ'ని సులభ మార్గంగా నేటి ఆధునిక ట్రెండ్ ఎంచుకుంటోంది. దీంతో సోషల్ నెట్‌వర్కింగ్ వెబ్‌సైట్లలో 'ముఖచిత్రం' వన్నెలు పోతోంది.**

'సెల్ఫీ' అంటే తమను తామే ఫొటో తీసుకోవడం. చేతిలో ఇమిడే కెమెరా ఫోన్లతో మనల్ని మనమే తీసుకోవడం ఇప్పుడొక సరదా. సోషల్ నెట్‌వరి ్కంగ్ సేవలు విస్తరించిన తర్వాత 'సెల్ఫీ'లకు మరింత ప్రాధాన్యం పెరిగింది.

'ఫేస్‌బుక్', 'ఇన్‌స్టాగ్రామ్', ట్విట్టర్ వంటి నెట్‌వర్క్‌లలో ఇలాంటి వందలాది 'సెల్ఫీ' ఫొటోలు దర్శనమిస్తున్నాయి. ఒకప్పుడు సెల్ఫీ ఫొటోలు తీసుకోవాలంటే అద్దాన్ని ఆశ్రయించేవారు. అంటే అద్దంలో కనిపించే తమ ప్రతిబింబాన్ని కెమెరాలో బంధించడం అన్నమాట. కానీ ఇప్పుడంతా మారి పోయింది. అనేక రకాలుగా స్మార్ట్ ఫోన్లు అందుబాటులోకి రావడంతో నేరుగానే ఫొటోలు తీసుకోవడానికి అవకాశం ఉంది. ఇప్పుడొస్తున్న మొబైల్‌లలో వెనకవైపే కాకుండా ముందువైపు కూడా కెమెరా ఉండడంతో సెల్ఫీ ఫొటో తీసుకోవడం చాలా సులభమైంది. ఇట్లా, నయా ట్రెండ్‌తో సామాజిక సంబంధాల వెబ్‌సైట్లలో వింత వింత ఎక్స్‌ప్రెషన్స్‌తో సెల్ఫీ ఫొటోలు ఆకర్షిస్తున్నాయి.

అయితే, ప్రపంచంలో తొలి సెల్ఫీ ఫొటో 1839లో వచ్చింది. అమెరికాకు చెందిన తొలితరం ఫొటోగ్రాఫర్ రాబర్ట్ కార్నిలియస్ తనను తాను ఫొటో తీసుకుని ఆశ్చర్యపరిచాడు. కెమెరాను నియమిత స్థలంలో పెట్టి లెన్స్ ఓపెన్ చేసి ఫ్లాష్ వచ్చేలోపే కెమెరా ముందు నిలబడి తన ఫొటోను తను తీసుకుని సంచలనం సృష్టించాడు.

అయితే తొలినాళ్లలో ఈ విధానం కంటే నిలువుటద్దం ముందు నిలబడి తమను తాము కెమెరాలో బంధించుకునే సెల్ఫీలే వచ్చాయి. అలా అద్దం ముందు నిలబడి తీసుకున్న తొలి సెల్ఫీ 1900 సంవత్సరంలో వచ్చింది. అది కూడా ఒక మహిళది. అయితే పదేళ్లక్రితం ముఖ్యంగా 2002 నుంచి సెల్ఫీ ఫొటోలు తీసుకోవడం అధికమైంది. ఇంటర్నెట్ సౌకర్యం పెరిగిన తరువాత, రకరకాల ఫోన్లు వినియోగదారులకు చక్కటి సేవలు అందించడం మొదలైంది. తర్వాతే 'సెల్ఫీ'ల హల్‌చల్ పెరిగింది. ఏమైనా, తమ ముఖ భావాలను క్షణాల్లో ఇతరులతో పంచుకునేందుకు 'సెల్ఫీ' చాలా సులభమైన మార్గంగా అవతరించడంతో సామాజిక సంబంధాల వెబ్‌సైట్లలో 'ముఖానికి' ప్రాధాన్యం పెరిగినట్లే అయింది.

*– సి.ఎం.పి.*



Sthanika_June15color.indd 27 27/06/15 5:00 PM



# పేదరిక నిర్మూలన జరిగే వరకు ప్రజలు వేచి చూడాలి

## కలెక్టర్ల సదస్సులో సీఎం కేసీఆర్

**సమాజంలో పేదరిక నిర్మూలన పూర్తి స్థాయిలో జరిగే వరకు ప్రజల్లో ఆందోళన ఉంటుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. ప్రజలకు చేతినిండా పని, కడుపునిండా తిండి ఉంటే సమాజంలో ప్రమాదకర ధోరణులు ఉండవని సీఎం అన్నారు. కలెక్టర్ల సదస్సులో దళితులకు భూ పంపిణీ, కమతాల ఏకీకరణ, మార్కెటింగ్ తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించి, పలు నిర్ణయాలు చేశారు.**

* గతంలో భూపంపిణీ పేదల ఉపాధికోసం కాకుండా రాజకీయ లబ్ధికోసం జరిగింది. అశాస్త్రీయంగా భూ పంపిణీ చేశారు. కొద్దిపాటి భూమి ఎక్కువ మందికి పంచడంవల్ల ఎవరికీ ఉపయోగపడలేదు. ఇలా ఇప్పటి వరకు 20 లక్షల ఎకరాలు పంచారు. అది ఉపయోగంలో లేదు. ఆ భూమిని ఉపయోగంలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉంది.
* గ్రామాలవారీగా దళితులకు ఎంత భూమి ఉంది? ఎంత భూమి అవసరం? అనేది పరిశీలించాలి. ప్రతి వ్యవసాయ దళిత కుటుంబానికి 3 ఎకరాలకు ఎంత తక్కువ పడితే అంత కొనివ్వాలి. బోరు, కరెంటు మోటార్ ఏర్పాటు చేయాలి. ఏడాది పెట్టుబడి కూడా సమకూర్చాలి.
* పేద వ్యవసాయ గిరిజన కుటుంబాలకు కూడా మూడెకరాల భూమి ఇచ్చే ఆలోచన ఉంది. ఇందుకోసం భూమి కొనుగోలు చేయాలి.
* తెలంగాణవ్యాప్తంగా కమతాల ఏకీకరణకోసం త్వరలో చట్టం తెస్తాం.
* కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఈ పని ఎవరు చేస్తున్నారో మూలాలు కనిపెట్టి, చర్య తీసుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లో ఎరువులు, విత్తనాలకు కొరత లేకుండా చూడాలి. క్రిమి సంహారక మందుల విషయంలో కల్తీని అరికట్టాలి.

***ముఖ్యమంత్రి సూచనతో మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు గోదాములు, రైతు బజార్లపై అధికారులకు సూచనలు చేశారు. అవి...***

* రూ. 1000 కోట్లతో రాష్ట్రంలో కొత్తగా గోదాములు కట్టాలని నిర్ణయించాం. ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో మండలానికి ఒకటి, మిగతా ఆరు జిల్లాలో మొత్తం 45 చోట్ల గోడౌన్లు నిర్మిస్తాం. ఇందుకు అవసరమైన స్థలాన్ని గుర్తించి మార్కెటింగా శాఖకు అప్పగించాలి. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో రైతుబజార్ నిర్మించాలనేది ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం. ఈ విషయంలో కలెక్టర్లు చొరవ చూపాలి. మొదటి దశలో 39 రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో రైతుబజార్లు ఏర్పాటుకావాలి. 22 చోట్ల కొత్తగా నిర్మించాలి. 17 చోట్ల ఉన్నవాటిని ఆధునీకరించాలి. గ్రామాలనుంచి కూరగాయలు తెచ్చుకోవడానికి అనుగుణంగా బస్సు సర్వీసులు నడిచేలా చూడాలి. పెద్ద నగరాల్లో ఎక్కువ సంఖ్యలో రైతుబజార్లు ఏర్పాటు చేయాలి.



Sthanika_June15color.indd 28 27/06/15 5:00 PM






**తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా ప్రయోగాత్మకంగా గ్రామీణ/ పట్టణ నిరుద్యోగ యువతి, యువకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, బ్యాంక్ ఆఫీసర్స్, రైల్వే ఉద్యోగాలు, ఆర్మీ నేవీ, ఏయిర్‌ఫోర్స్, స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ పోలీసు ఉద్యోగాలు, అలాగే ప్రముఖ కార్పొరేట్ కంపెనీల ఉద్యోగాల 'వారధి"సోసైటీని ఏర్పాటు చేసి చేయుతను అందిస్తున్న శ్రీమతి నీతూ కుమారి ప్రసాద్, ఐఎఎస్ జిల్లా కలెక్టర్ 'వారధి' కి రూపకల్పన చేశారు.**

15 ఏప్రిల్ 2015 నిరుద్యోగులకు ఒకరోజు అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కరీంనగర్ ఎం.పి. శ్రీ వినోద్ కుమార్, 'వారధి' కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆయన నిరుద్యోగులకు ప్రభుత్వపరంగా సహాయం అందేలా, 'వారధి' కార్యక్రమాన్ని, 2 లేదా 3 నెలలు పని తీరును పరిశీలించి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రితో మాట్లాడతామని తెలిపారు.

పదవ తరగతి, ఇంటర్‌స్థాయి నుండే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకొని ఒకే ప్రిపరేషన్‌తో పలు రకాల ఉద్యోగాలను పొందే అవకాశాల గురించి తెలుసుకొంటూ, నోటిఫికేషన్ కోసం ఎదురుచూడకుండా ప్రిపరేషన్ కావాలని పేర్కొన్నారు. దాహం వేసినప్పుపడు బావి తవ్వాలనుకోవటం ఎంత నిర్ధరకమో, నోటిఫికేషన్ పడిన వెంటనే ప్రిపరేషన్ మొదటి పిడిటీ పోటీలో వెనక పడాతాం అని తెలిపారు.

చిన్న చిన్న వైఫల్యాలతో వెనుకంజ వేయకండి. దీక్షగా చదవండి ప్రణాళికతో చదవండి. మూసధోరణిలో కాకుండా అన్వేషణ, శాస్త్ర-సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకొంటూ, వారధి ద్వారా పోటీ పరీక్ష ఎజెన్సీలో తాత్కలిక ఉద్యోగాల నియమాకాల్లోనూ అనుసంధానకర్తలో వ్యవహరిస్తుంది అని చెప్పారు.

# నిరుద్యోగ యువతకి ఉద్యోగ 'వారధి'

బంగారు తెలంగాణ సాధనలో ప్రకృతి వనరులను గరిష్ఠస్థాయిలో వినియోగించే ప్రయత్నాలతో పాటు, మానవ వనరుల అభివృద్ధిలో భాగంగా యువతను తెలంగాణ జాతి గర్విచే రీతిలో అందుబాటులో గల కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో, ఉపాధి అవకాశాలను, ప్రతి సంవత్సరం సుమారు 50-60 వేల ఉద్యోగ ప్రకటనలను ప్రతి నిరుద్యోగి చూడటం, అట్లే ఒకే ప్రిపరేషన్‌తో పలు ఉద్యోగాలు పొందేలా 'వారధి' సోసైటీ ద్వారా కృషి చేస్తున్నారు. రక్షణరంగం, నేవీ, ఎయిర్‌ఫోర్స్ నేడు తెలంగాణ జిల్లాల నుండి రైల్వేలు, బ్యాంకింగ్, రంగాలలో వేలల్లో ఉద్యోగాలు ఉండే ఇక్కడ నుండి ఎంపిక అభ్యర్థులు ఉంటున్నారు. ఇక్కడి యువత కొన్ని కీలక విషయాలలో ఇంకనూ వెనకబాటుతనాన్నే కొనసాగించటం బాధాకరం.

ప్రధానంగా 1. ఉద్యోగాల నోటిఫికేషన్ల సమాచారం అందరికి లేకపోవటం,2. సమాచారమున్న వారు ఉద్యోగ సాధనకు అవసరమైన కృషిలో (జనరల్ స్టడీస్/ ఆవేర్‌నెస్, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటి/ అర్థమెటిక్ జనరల్ ఇంగ్లీష్ ముందస్తు అవగాహన ప్రిపరేషన్‌లో) వెనకపడటం, 3. అన్ని తెలిసినా 'లక్ష్యం' సాధనలో ప్రణాళిక బద్ధంగా, గట్టి పట్టుదలతో శ్రమించలేక పోవటం వల్ల వెనుకంజలో ఉన్నారు. 4. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రాధాన్యత (లక్ష్యంగా) ఇవ్వటం లేదు.

కరీంనగర్ జిల్లాలోని సుమారు 1 లక్ష 60 వేల యువతకు లాభాపేక్ష లేకుండా సరైన ఉద్యోగ అవకాశాలు, శిక్షణా కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తూ వారధి సోసైటీలో పేర్కొన్న ఉద్దేశ్యాలు, లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించేందుకు రిజిస్ట్రేషనన్ ఫామ్స్ స్వీకరిస్తున్నారు. కోచింగ్ అనుభవాలను వినియోగించుకొంటున్నారు.

ఈ 'వారధి' కోసం జిల్లాలోని అధికారులందరూ పిడి, డిఆర్‌డిఏ అరుణశ్రీ, జిల్లా ఉపాధి కల్పన అధికారి రవీందర్, మేయర్ రవీందర్‌సింగ్, ప్రజ ప్రతినిధులు, జిల్లా ఎస్‌పి , జిల్లా అధికారుల సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మానవ వనరుల, ప్రకృతి వనరుల, ఆర్థిక వనరులను సద్వినియోగం అయ్యేలా బంగారు తెలంగాణ సాధించేందుకు మన అందరి బాధ్యతగా 'వారధి' నిర్మాణానికి భాగస్వాములం అయి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని, సామాజిక-సమానత్వాన్ని, సమగ్రాభివృద్ధి సాధించాలని ఆశిద్దాం.

**'వారధి సోసైటీ' మొదటి అంతస్తు, కలెక్టరేట్ కాంప్లెక్స్**
**కరీంనగర్- 505001, ఫోన్ నెం. 0878-2241000 (టిఎస్)**

***- కోట సురేందర్,*** *జిల్లా శిక్షణా మేనేజర్*
*జిల్లా ప్రజాపరిషత్, కరీంనగర్*



Sthanika_June15color.indd 29 27/06/15 5:00 PM



# తెలంగాణ రాష్ట్ర బి.ఎన్.విల శిక్షణ కార్యక్రమం

**నిబద్ధత, నిజాయితీతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరే విధంగా కృషి చేయాలని టి.సిపార్డు జాయింట్ డైరెక్టర్ శ్రీ కె.యాదయ్య అన్నారు.**

మూడు రోజుల భారత నిర్మాణ వాలంటరీల(బిఎన్వి)ల శిక్షణా కార్యక్రమాన్ని శ్రీ కె. యాదయ్య ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లాబ్ టు ల్యాండ్ పథకం క్రింద క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న గ్రామీణ యువతకు మూడురోజుల పాటు ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో ఏ విధంగా అమలు జరుగుతున్నాయి, ముఖ్యంగా పేదరిక నిర్మూలన, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన ఆసుపత్రి వైద్య సదుపాయాలు ఎలాగున్నవి, పారిశుద్ధ్య కార్యక్రమాలు గ్రామాలలో ఏ విధంగా నడుస్తున్నాయి అనే తదితర విషయాలను గూర్చి బిఎన్విలకు తెలియజేస్తూ అమలు చేయటంలో వారి పాత్రను గూర్చి వివరించడం జరిగింది.

గ్రామీణులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ వారు గ్రామ సర్పంచ్‌తో కలిసి ఏ విధంగా పనిచేయడం, వారిని సమన్వయపరచి లక్షిత లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ఫలితాలను చేరులాగున చూడడంలో మెళుకువుగా పనిచేస్తూ బిఎన్వి అనుసంధాన కర్తగా వ్యవహరించవలసి ఉంటుందని వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, మెదక్,నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, కరీంనగర్, నిజామాబాద్ ల నుండి సుమారు 150 యువతీ యువకులు పాల్గొన్నారు. వీరు శిక్షణ పొంది ఏ జీతభత్యాలు లేకుండా స్వచ్ఛందంగా తమ చొరవతో గ్రామాభివృద్ధి, సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.

వీరికి ప్రభుత్వ పథకాలు అమలు చేయటంలో నిష్ణాతులైన వారితో ఉపన్యాసాలు, ఫిల్మ్‌లు, పార్టు చిత్రాల ద్వారా ఉత్తేజితులు చేయడం జరిగింది. సహజవనరులు యాజమాన్య కేంద్రం వారు వీరికి హాస్టలు వసతి, భోజన సదుపాయాలు కల్పించారు. కేంద్ర ప్రభుత్వ 'ల్యాబ్ టు ల్యాండ్' కార్యక్రమం క్రింద శిక్షణను నిర్వహించడం జరుగుతుందని సిఎన్ఆర్ఎం హెడ్ డి.నరేంద్రనాథ్ చెప్పారు.

ఈ కార్యక్రమాన్ని సిఎన్ఆర్ఎం సలహాదారు జి. జయపాల్‌రెడ్డి, కోర్సు డైరెక్టర్ టిఎంకె గాంధీలు పర్యవేక్షించారు.

*– సి.ఎం.పి.*

Printed & Published by: Anita Ramachandran, Commissioner, on behalf of TSIPARD, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. Telangana, Published at TSIPARD, Rajendranagar, Hyderabad-500 030 **Editor : Anita Ramachandran**



Sthanika_June15color.indd 30 27/06/15 5:00 PM